REGD: NO. H. 18

విడిప్రతి 0-20 న. పై.

6-3-64 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 10

## క్రొత్త గవర్నర్లు

శ్రీ పట్టం థానుపిళ్లె ఆంధ్ర గవర్నరుగా; వారి స్థానంలో పంజాబు గవర్నరుగా, మాజీ కేంద్రమంత్రి శ్రీ హఫీజ్ సాహెబ్; మైసూరు గవర్నరుగా శ్రీ నగేష్; మైసూరు మహారాజా మద్రాసు గవర్నరుగా; మధ్యప్రదేశ్‌కు మాజీ కేంద్రమంత్రి శ్రీ కే. సి. రెడ్డి నియమింపబడ నున్నారట. పశ్చిమబెంగాలు, మహారాష్ట్రలకుగూడా క్రొత్తగవర్నర్లను నియమించవలసిన అవసరం కలుగవచ్చు. అప్పుడు శ్రీ గోపాలరెడ్డిగారికి అవకాశం వుండవచ్చునని రాజకీయజ్ఞుల వూహ.

### కొందరికి ఆశ్చర్యాన్ని, కొందరికి అసంతృప్తిని కల్గించిన

# ★ మంత్రివర్గ విస్తరణ ★

## శ్రీ సంజీవరెడ్డి జోక్యంకల్గించుకోకుంటే విస్తరణ జరిగివుండేదా?

బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం స్వరూపం కొందరికి ఆశ్చర్యం, మరికొందరికి నిరాశా, అసంతృప్తిని కలిగించింది.

ఆశ్చర్య మెందుకు అంటే, బ్రహ్మానంద రెడ్డిగారు కనీసం తిమ్మారెడ్డిగారిని, వల్లూరు జనవరాజుగారిని, కేవలం తమ మనుష్యులుగా, మంత్రివర్గంలో తప్పకుండా స్థానమిస్తారని, ఆయనకు సన్నిహితులైనవారు విశ్వసించారు.

ఇక నిరాశచెందిన వారిలో శ్రీ వి. హయగ్రీవాచారి, ఉకలావు లక్ష్మణదాసు, తోట రామస్వామి, వడ్డి ముత్యాలరావు, బొమల వీరభద్రరావు, భాట్టం శ్రీరామమూర్తి ప్రభృతులు వున్నారు. నాదముని రెడ్డిగారి పేరుకూడా వినపడింది. చివరికి ఏ మార్పులు లేకుండానే మంత్రివర్గం యేర్పడింది.

దీనికి చాలామంది చాలా కారణాలు చెప్పారు. కారణాలేమైనా సంజీవరెడ్డిగారి సిఫార్సులు మినహా, వేరే మార్పులు చేర్పులు మంత్రివర్గంలో లేకపోవడంతో ఈ మంత్రివర్గం 'మూన్నాళ్ళ ముచ్చట' అన్నభావం ప్రబలుతున్నది.

శాసనసభకు బ్రహ్మానందరెడ్డిగారి ఎన్నిక చెల్లనేరదని, ఎన్నికల్లో ఆయన ప్రత్యర్థి జాగర్లమూడి చంద్రమౌళి పక్షాన ట్రిబ్యునల్‌లో కేసు విచారణ జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ విచారణ ఫలితం ఏమవుతుందోనని ఒకవర్గంఎదురు చూస్తున్నది. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకుదాకా అసలు విషయమేమిటో

> **హైదరాబాదులేఖ**
> మావిలేఖరి

తెలియదు. దీనివల్లనే బ్రహ్మానంద రెడ్డిగారు తాత్కాలికంగా ముఖ్యమంత్రి పదవి నలంకరించడానికి ఆయనకు ప్రత్యర్థులుగా చెలామణి అవుతున్న పి. సి. సుబ్బారెడ్డి, పి. వి. రాజు ప్రభృతులు సమ్మతించారని చెబుతున్నారు. సంజీవ రెడ్డిగారు పార్టీనాయకుడుగా వుండడానికి సమ్మతించినందునకూడా వారు బ్రహ్మానంద రెడ్డిగారి ముఖ్యమంత్రి పదవికి అంగీకరించడానికి తోడ్పడింది.

బ్రహ్మానందరెడ్డిగారు తమ మంత్రివర్గ సభ్యుల జాబితాను నిర్ణయించుకొనేటందుకు ఢిల్లీ వెళ్లేముందు, లాల్ బహదూర్ శాస్త్రిగారు సంజీవ రెడ్డిగారితో ఫోనులో మాట్లాడుతూ నూతన మంత్రివర్గంలో అసంతృప్తి వర్గానికి చెందిన వారికికూడా స్థానమివ్వాలని సలహాయిచ్చారట. అందుకే బ్రహ్మానంద రెడ్డిగారు ఫిబ్రవరి 27న జనవరాజుగారితో రెండుసార్లు సంభాషించారు. ఈ సంభాషణల సందర్భంలో, తనకు మంత్రివర్గంలో చేరడానికి అభ్యంతరం లేదుకాని తనబదులు మరొకరిని ఇప్పుడు మంత్రిగా వున్నవారిని తొలగించకూడదనీ, తమ వర్గానికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని వి. బి. రాజుగారు స్పష్టీకరించారట. అదేమైనప్పటికీ, బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీ వెళ్ళేసరికి, కామరాజుగారు మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు చేయకూడదని చెప్పారట. ఇందుకు కారణం, సంజీవరెడ్డిగారు బ్రహ్మానందరెడ్డిగారికి తెలియకుండా కామరాజుగారితో సంభాషించారనీ, ఇప్పటి మంత్రివర్గంలో మార్పులుచేస్తే, ఫలితాలు శోచనీయంగా వుంటాయని చెప్పారని తెలుస్తున్నది. కాంగ్రెసుపార్టీ నాయకుని అభిప్రాయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు ముఖ్యమంత్రికి తెలియచేశారట.

కాంగ్రెసు శాసనసభా పార్టీలో తనను మళ్లీ నాయకుడుగా వుండమని పార్టీ కోర్కొనిందిన అనంతరం సమావేశమిస్తూ, నూతన ముఖ్యమంత్రికి పూర్తిగా తన సహకారముంటుందనీ, తన మంత్రివర్గ సహచరులను ఎన్నుకోవడంలో ఆయనకు సంపూర్ణస్వేచ్ఛ వుంటుందని సంజీవరెడ్డిగారు చెప్పారు. కాని ఆ స్వాతంత్ర్యం ఆచరణలో బ్రహ్మానంద రెడ్డిగారికి లేకుండా పోయిందనడానికి, మంత్రివర్గంలో మార్పులు లేకపోవడమే సూచన.

శాసనసభ బడ్జెటు సమావేశం ముగిసినతర్వాత మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని బ్రహ్మానంద రెడ్డిగారు చెప్పారు. కాని విస్తరణ జరుగుతుందని ఎవరూ విశ్వసించడంలేదు. పోర్టుఫోలియోల పంపిణీలో మాత్రం కొంత మార్పు వుండవచ్చును. సహకారశాఖను మరొకమంత్రికి ఇచ్చి, బ్రహ్మానంద రెడ్డిగారు ఆర్థికశాఖతో సహా మిగత శాఖలనుకూడా నిర్వహించవచ్చును.

ఏ పరిస్థితుల్లో అయినా ఆరుమాసాల అనంతరం సంజీవరెడ్డిగారు మళ్లీ ముఖ్యమంత్రిపదవి అలంకరిస్తారని రాజకీయ వర్గాల భావన. ఇందుకు కామరాజుగారుకూడా సుముఖులని ఇక్కడ భావించబడుతున్నది.

• • •

బడ్జెటుపై శాసనసభలో చర్చ సందర్భంలో ఒక విషయం స్పష్టపడింది. నంద రయ్యగారు, విశ్వనాథంగారు ఇతరపక్ష నాయకులు, సభ్యులు సహజంగా ప్రస్తుతం అదనపు శిస్తుకు వ్యతిరేకంగా జరుగుతున్న సత్యాగ్రహాన్ని సమర్థించారు. వీటానికి వారిప్రసంగాలలో ప్రధానమైనది ఉపపక్తి మాత్రమే. కొత్తమంత్రివర్గం, ముఖ్యమంత్రి గౌరవార్థం జరుగుతున్న సన్మానాల్లో, విందుల్లోకూడా వారు పాల్గొనడం లేదు.

కాంగ్రెసు సభ్యులు సత్యాగ్రహోద్యమాన్ని గట్టిగా విమర్శిస్తున్నారు. ఇది ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ప్రమాదకరమని చెబుతూ, పార్లమెంటరీ డెమోక్రసీ సంప్రదాయానికి అలాంటి ఆందోళన వ్యతిరేకమైనదనీ అభ్యంతరం తెలుపుతున్నారు.

కాని వీరి ప్రసంగాలను పూర్తిగా విన్న వారికి ఒకవిషయం స్పష్టపడుతున్నది. వారుకూడా రైతుపై పెరుగుతున్న పన్నుభారాన్ని కాదనలేక పోతున్నారు. వ్యతిరేకించలేరు కనుక నీటి వసతు, విత్తనాలు, ఎరువులులాంటి సౌకర్యాలను అధికంగా కల్పించాలని కోరుతున్నారు

అంతే ఇప్పుడు ఇవి లభించడంలేదని వేరే చెప్పనక్కరలేదు. సత్యాగ్రహాన్ని ముద్దుపెట్టిన లక్ష్మణదాసుగారే, ప్రస్తుత అధిక ధరలవల్ల, రైతులకు ప్రయోజన మేమీ కలుగలేదనీ, అసలు రైతులజీవనపరిస్థితులనుపరిశీలించేటందుకుఒకకమిషనును వేయాలన్నారు. శ్రీ డా॥ టి. వి. యస్. చలపతిరావుగారు, అసలు రైతువారీ పద్ధతిని మార్చాలనీ, అందుకు బ్రహ్మానందరెడ్డిగారు పూనుకోవాలనీ, అభ్యర్థించారు.

---

## సుప్రీంకోర్టు తీర్పు-

### సంజీవరెడ్డి, పి. వి. జి. రాజుగారల అభిప్రాయాలు: నరసరాజుగారిత్యాగం

( మా హైదరాబాదు విలేఖరి )

శాసనసభలో ఫిబ్రవరి 26 న సంజీవ రెడ్డిగారు తమ రాజీనామాగురించి చేసిన సుదీర్ఘప్రకటన, అంతకుపూర్వం కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీలో విద్యామంత్రి పి. వి. జి. రాజుగారుచేసిన ప్రసంగం పరిశీలించిన తరువాత, అసలు సుప్రీంకోర్టుతీర్పు ఏమిటాఅన్న సంశయం కలుగుతుంది.

పి. వి. జి. రాజుగారి సంగతిఏమైనా, సంజీవరెడ్డిగారు కాకలుతీరిన రాజకీయ వేత్త. రాష్ట్రముఖ్యమంత్రిగానేకాక, కాంగ్రెస్‌అధ్యక్షుడుగా విధులు నిర్వహించిన అనుభవశాలి. ఆయన ఏ కారణంచేతనైనా తమపదవికి రాజీనామాఇవ్వవలసిరావడం దురదృష్టకరం. అసలు ఈ ఐదు సంవత్సరాలు- అంటే 1967 వరకు ఆయన పరిపాలన నిరాటంకంగా సాగుతుందనే అందరూ విశ్వసించారు.

సంజీవరెడ్డిగారికి, సుప్రీంకోర్టు తీర్పు రావడానికి మూడుమాసాల క్రితమే ఇలాంటితీర్పువస్తుందనితెలుసు. తమ పదవీత్యాగానికిసంసిద్ధంగా ఈ మూడుమాసాల నుంచి వున్నారాయన. కాని ప్రజలకు తెలియదు.

ఈనాయకులు వుభయులుచేసిన ప్రసంగాలు ఒక ముఖ్యమైనసమస్యపై చర్చను లేవనెత్తాయి. సంజీవరెడ్డిగారు తమ ప్రకటనలో ప్రజాశ్రేయస్సుకోసం, రాజ్యాంగములోని డైరెక్టివ్‌ప్రిన్సిపుల్సు ప్రకారం జాతీయకరణంలాంటి అభ్యుదయకరమైన పథకాలను అమలుచేస్తుంటే, న్యాయస్థానాలు ఆటంకాలుకలిగించారని, వారి దుర్నీతికి తాను గురియైపోయామన్నారు. సుప్రీంకోర్టుతీర్పును ఆయనేమీ విమర్శించలేదు. కాని అభ్యుదయకరమైన కార్యక్రమాలను, విధానాలను ఆచరణలోపెట్టేటప్పుడు న్యాయస్థానాలు ఆటంకాలు కలిగించరాదనే అభిప్రాయం అందులో గర్భితమై వున్నది.

శాసనసభలో తెన్నేటి విశ్వనాథంగారొకవిషయాన్ని ఈ సందర్భంలో చెప్పారు. ఎంత ఉదాత్తమైనచర్య అయినప్పటికీ చట్టబద్ధంగా చేయాలన్నారు. లేకపోతే న్యాయంజరుగుతుందన్న విశ్వాసం ప్రజల్లో పౌరుల్లో వుండదు. రోడ్‌రవాణాను జాతీయంచేసేఅధికారం ప్రభుత్వానికి, ప్రభుత్వమునియమించిన రోడ్‌రవాణాకార్పొరేషనుకుయిస్తూ, మోటారు బండ్లచట్టాన్ని కొత్తగా పార్లమెంటు సవరించింది. ఈ చట్టంలో జాతీయకరణకు అవలంబించవలసిన కార్యవిధానాన్నిగూడా నిర్దేశించారు. ఒకశాసనం చేసినతరువాత దాన్ని తు.చ. తప్పకుండా అమలుచేయడం, పాటించడం ముఖ్యంగా ప్రభుత్వంవిధి.

జయప్రకాశ్ పి. ఎ. సి. సి. లో కాంగ్రెసులక్ష్యం ప్రజాస్వామికసోషలిజం అని నిర్ణయించారు. కాని ఇందులో ఏదో అస్పష్టత వుందనుకొని భువనేశ్వర్ మహాసభలో పార్లమెంటరీపద్ధతిని సోషలిజం అని యింకా స్పష్టీకరించారు. పార్లమెంటరీప్రజాస్వామ్యమంటే 'రూల్ ఆఫ్ లా' చట్టబద్ధమైన పరిపాలన. చట్టానికి వ్యతిరేకంగా, భిన్నంగా లేక భంగకరంగా ఏ చర్య తీసుకోకూడదుఅని. అవసరమైతే చట్టాన్ని మార్చుకోవాలి. మార్చుకునేఅధికారం, అవకాశం పార్లమెంటుకు, శాసనసభలకువున్నాయి. కొన్నికొన్ని సందర్భాలలో అలాంటిఅధికారం రాజ్యాంగంప్రకారము లేదనుకున్నప్పుడు, ఆ అధికారాన్ని కల్పించుకునేనిమిత్తం రాజ్యాంగాన్ని సవరి

—కొరకు 12-వ పేజీలో

**జమీన్‌రైతు**

**ఉగాది సంచిక**

*

ప్రసిద్ధ రచయితల
వ్యాసాలు
కథలు
పద్యాలు, గేయాలు
సినిమా, మైకా
ప్రత్యేకతలతో
వెలువడుతుంది.

ప్రతివెల రూ. 1-00

ప్రతులకు వ్రాయండి

ప్రకటనలు పంపండి.

**జైన్ జ్యూయలరీ**

**చిన్నబజారు - నెల్లూరు**

ప్రస్తుతం మా కంపెనీ పెట్టుబడుదారు మారినారేగాని, కంపెనీగాని - మేనేజిమెంటు గాని - అంగడిగాని మారలేదు. యథాప్రకారం వ్యాపారం సాగుతున్నది మా ఖాతాదారులు గమనించి, మమ్ము మునుపటి వలెనే ప్రోత్సహించ ప్రార్థన.

ఫోన్ :: 133.

జైన్‌జ్యూయలరీ ప్రొప్రయిటర్లు.

# జమీన్ రైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువ కాలమునకు పంపబడదు.



## జ్యోతిష్యము మరియు హస్త సాముద్రికము

మీ భవిష్యత్తు తెలుసుకొనవలెనంటె A. పుల్లారెడ్డిగారితో సంప్రదించండి. యింక పదిరోజులుమాత్రమే అనగా 15-3-64 వరకు వుంటారు.

మకాం:- రూము నెం. 4.
**అజంతా హోటల్,**
ట్రంకురోడ్డు, నెల్లూరు.

## ఇల్లు అమ్మబడును

నెల్లూరు పాతపోష్టాఫీసురోడ్డు, 278 నెంబరు యిల్లు అమ్మబడును లేక అద్దె కివ్వబడును. పూర్తి వివరములు కావలయు నేని, యీ క్రిందివారిని అడిగి తెలుసుకొనవచ్చును.

కె. సూర్యభగవానులు
వకీలు (కాలేజివద్ద),
278, పాతపోష్టాఫీసురోడ్డు, నెల్లూరు.

## శూలహరిణి



పరిణామ శూలలకు (లేక) కడుపు నొప్పులకు.

వ్యాధిలక్షణము:- గర్భ గోళములో నూ; వెన్నెముక యందును భరింపరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులి త్రేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోడా పుచ్చు సేవించివున్ననూ బాగుపడును. ఆపరేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 10/-. రు. 5/- అడ్వాన్సు పంపాలి.

**పి. సుబ్రహ్మణ్యం.**
**అనుభవ వైద్యశాల,**
ఫోను : 71. నెల్లూరు-2.

## కాళహస్తి డి॥ ము॥ కోర్టులో

E.P. 122 of 63 O. S. 41 of 62

కయ్యూరు రామక్రిష్ణయ్య —డిక్రీహోల్డర్ (వాది).

షేక్ అబ్దుల్ ఖాదర్ సాహెబ్ వగయిరా —తెర్తిమెంటుచెట్టు (ప్రతివాదులు)

పై నెంబరులో వాదికి చేరవలసిన డిక్రీ మొత్తము, కోర్టుఖర్చులునిమిత్తము 2-వ ప్రతివాది అగు గురకల శీనయ్యశెట్టికి భాగ్యపడిన షెడ్యూలు దావాలా సొత్తులు 23-3-64 తేదిన పగలు 10 గంటలునుండి 5 గంటలవరకు పై కోర్టులో యేలము జరుపబడును.

—: షెడ్యూలు :—

చిత్తూరు డి॥ కాళహస్తి సబ్ డి॥ కాళహస్తి తా॥ కొత్తపాళెం గ్రామంలో 2-వ ప్రతివాదికి భాగ్యపడి అతని స్వాధీన అనుభవములోయుండు స్థావర సొత్తుల వివరము చెక్కుబంది [తూ] కత్తి పంతయ్య, తిరుమణ్యం నారాయణరెడ్డి భూములు [ద] కానరం శేషమ్మ, కానరం గురవయ్య భూములు [ప] బి. నారాయణరెడ్డి, కత్తి మీరయ్య, కత్తి చెంగయ్య నేలలు [ఉ] కాల్వెటి వెంకటరెడ్డి భూములు యీ మధ్య వుండు సర్వే నెం 142-11 కు యె 2-00 లు (రెండు యకరములు). వాది మతింపు రూ 1000 లు. కోర్టువారి మతింపు రూ 2000 లు.

—S. M. K. పరకు రామగురవులు,
వాది వకీలు.


**Statement about ownership and other particulars about Newspaper**

**THE ZAMIN RYOT**
(Telugu Weekly)
NELLORE. (A. P.)

(Form IV)
(See Rule 8)

*1. Place of Publication:*

170, Thipparajuvari St., Nellore. (A. P.)

*2. Periodicity of Publication:*

Weekly (Every Friday)

*3. Printer's Name, Nationality & Address:*

N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St., Nellore.

*4. Publisher's Name, Nationality & Address:*

N. Sree Ramamurthy, Indian, 170 Thipparajuvari St., Nellore

*5. Editor's Name, Nationality & Address:*

N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St. Nellore.

*6. Names and addresses of individuals who own the Newspaper.*

Zamin Ryot (Trust) Committee consisting of six members

1. Sri Marupuru Pitchi Reddy, President. Ranga Bhavan, Nellore.

2. Sri Thoopili Partha-Sarathy, Secretary. Kanakamma Sadan, Nellore

MEMBERS:-

3. Sri N. Sree Ramamurthy, Thipparajuvari Street, Nellore.

4 Sri Gujjalapudi Venkata Subba Naidu, Punnepalli, P. O. Naidupet S. O.

5 Sri P. V. Ramana Reddy, Advocate, Tobacco Gardens, Nellore

6. Sri Yeddula Venkata Reddy, Kundam, P. O. Naidupet S. O.

I, N. Sree Ramamurthy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

—N. Sree Ramamurthy, Publisher.

Nellore, 6—3—64


# జమీన్ రైతు

శ్రీ శోభకృత్ ఫాల్గుణ బహుళ అష్టమి
శుక్రవారం 6-3-1964


## కేంద్ర బడ్జెటు

ఈ సంవత్సరం రాష్ట్ర, కేంద్ర బడ్జెటు తమ విశ్వరూపాన్ని దాలించినట్లున్నది. ఇది బహుశా ప్రజలమీద ప్రేమలోగాక అత్యవసర పరిస్థితివంటి పుపద్రవా లేవీ ఈ సంవత్సరం లేకపోవడం వలన కావచ్చు. అదీగాక పన్నుల విధింపు అవకాశాలుగాని, ప్రజల ఓర్పుగాని ఇక ఏమాత్రం మిగిలివుండక పోవడం మరొక కారణం కావచ్చు. కారణం ఎదైనా క్రొత్తభారం నెత్తిన పడనందుకుమాత్రం సామాన్యుడు సంతో షాంతరంగుడవుతున్నాడు.

పాపం! మొరార్జిదేశాయ్ అందరికంటే తీవ్రమైన సోషలిస్టుననిపించుకోవాలని; కనీసం, పెట్టుబడిదారీవర్గ ప్రతినిధిననే అపవాదును పోగొట్టుకోవాలని; చైనా ముష్కరుల్ని మన యుద్ధ సంసిద్ధతతో బెదరుపెట్టాలని భావించి, తన బడ్జెటు ద్వారా ప్రజలను భయకంపితులనుజేసి; కడకు దేశంకొరకు, కాంగ్రెస్ కొరకు యింత జేసిన తాను పదవీ దూరుడైనాడు. సోషలిస్టుగా భావింపబడే ప్రస్తుత ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి ఆ విధంగా నేల విడిచి సాముచేయదలచుకోలేదు. అవాస్తవికవాదిగా, ప్రజా పీడితుడుగా అపకీర్తి పొందదలచుకోలేదు. ఇటు పారి పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు గగ్గోలు పెట్టకుండా; అటు అతిసోషలిస్టు కాంగ్రెస్‌వాదులు అసహనపరులు కాకుండా; మధ్యలో సామాన్యప్రజలు తమమీద అదనపుభారం పడిందని విలపించకుండా శ్రీ కృష్ణమాచారి తన బడ్జెటు ప్రతిపాదనలను రూపొందించి విమర్శలకన్నా ప్రశంసలనే ఎక్కువగా పొందగలుగుతున్నాడు.

ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వఆదాయం 2095 కోట్లు; వ్యయం 2041 కోట్లు; ఈ వ్యయంలో 718 కోట్లు రక్షణకు కేటాయించబడి, కడకు రివిన్యూఖాతా మిగులు 54 కోట్లుగా చూపబడింది. ఇదిగాక ప్రణాళికాఖర్చుకు 1516 కోట్లు వుద్దేశింపబడింది. దీనికిగా మనదేశంలోను, విదేశాలలోను 997 కోట్లు; పొదుపుద్యమం ద్వారా 125 కోట్లరూపాయలు లభింపగలవని అంచనా. అన్నిపోను నికరంగా 176 కోట్లు లోటువస్తుందని; అందులో బడ్జెటులో జరిగిన పన్నులసవరింపుద్వారా 90 కోట్లు పూడుతుందని అంచనా. ప్రస్తుతపు బడ్జెటులో ఆదాయంగాని - వ్యయంగాని అంచనాల కనుగుణంగా వుండుటలేదు. తేడా పదులకోట్లలో వుంటున్నది. గత సంవత్సరం అనుకున్నదానికంటే నూరు కోట్లు ఆదాయం యెక్కువవచ్చినప్పటికీ ఈసంవత్సరం తరుగు తరుగుగ్రిందనే లెక్కలోనికిరాదు.

అందరికీ కంటకంగా వుండిన నిర్బంధ పొదుపు రద్దుచేయబడింది. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదార్లకు బాధాకరంగా వుండిన అదనపు ఆదాయపుపన్ను తీసివేయబడింది. సిటికిలదులు 15 వేలకు పైబడిన ఆదాయంకలవారికి ఇంకొరకమైన పొదుపుపద్ధతి, సర్‌టాక్సు ప్రవేశపెట్టబడినవి. కార్పొరేషనుటాక్సు రిబేటు వగైరా సదుపాయాలు కల్గింపబడినవి. వీటివల్ల పరిశ్రమలకు ప్రోత్సాహము, పెట్టుబడిదార్లకు వుత్సాహము కల్గగల దని భావింపబడుతున్నది. ఎస్టేటుడ్యూటీ పరిమితి 16 లక్షల విలువగల ఎస్టేట్లకు గూడా వర్తింపజేయబడి, రేటు 40 శాతం గాపెంచబడింది. అట్లనే 36 వేల రూపాయల పైబడిన వ్యయపు మొత్తాలకు వర్తింపజేటట్లు ఇదివరకు రద్దయిన వ్యయపుపన్ను తిరుగా ప్రవేశపెట్టబడింది. బహుమతిసుంకం (గిఫ్టుట్యాక్సు) మినహాయింపుపరిమితి తగ్గించబడి, సుంకంరేటు పెంచబడింది. ఇక సామాన్యప్రజలపేరుతో కొన్ని వస్తువులపై పరోక్షపుపన్నులు తొలగింపబడి, తగ్గించబడి, మరికొన్నిటిపై యెక్కువ చేయబడినవి. ఈ వస్తువులు సామాన్య ప్రజల నిత్యనైమిత్తికావసరమైనవికావు. ఏమైనా ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి మేము ముందువివరించినట్లు మూడు వర్గాలను- పెట్టుబడిదారులు, సోషలిస్టు కాంగ్రెస్‌వాదులు, సామాన్యప్రజలు - దృష్టిలోపెట్టుకుని ఈబడ్జెటునుతయారు చేసారు; ముగ్గురికీ అంతో ఇంతో అనుగ్రహాన్ని పంచిపెట్టారు.

బడ్జెటుపై సర్వసాధారణంగా వినిపించిన వ్యాఖ్య-ఇది మొరార్జీ వ్యతిరేకబడ్జెటునేది. ఈ ప్రణాళికా కాలంలో ఆర్థికమంత్రుల మార్పుతోపాటు, విధానాలమార్పుగూడా జరుగుతుండవలసిందేనా అనే సందేహం కలుగుతున్నది-పోయిన వ్యయపుపన్ను పునరుద్ధరింపబడటం చూచిన తర్వాత. ప్రణాళికాయుగంలో ఆర్థిక విధానాలకు మంత్రులు వ్యక్తిగతంగా బాధ్యులుచేయబడకుండా, సమష్టి బాధ్యత వుంటే, ఇలాంటి మార్పులకు అవకాశముండదు. ఏమైనా ఈ బడ్జెటు ప్రభావం వివిధ వర్గాలపై ఏ విధంగా వుండబోయేది వేచి చూడవలసివున్నది. సామాన్యునికి సంబంధించినంతవరకు అదనపుభారం నెత్తినపడలేదనే సంతోషంతప్ప, దుర్భరంగావున్న తన జీవితం తేలికైనదనే సంబరం లేదు.

—

# ఈ వారం విశేషాలు

ఆంధ్రనుండి రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థులుగా కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, 'ఆంధ్రజ్యోతి' సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, మిస్ మేరీనాయుడు, శ్రీమతి సీతా యుదువీర్‌గారలు సెలక్టు చేయబడినారు.

శ్రీ నార్లకు యిది రెండవ అవకాశం. అర్హతల విషయంలో ఆక్షేపణ లేదుగాని, ఈ సభ్యత్వంవల్ల 'జ్యోతి' వెలుతురు తగ్గుతుందేమోనంటారు.

, , ,

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక మార్చి 22 తేది జరుగుతుందట. మంత్రి వర్గంవలెనే ఇదీ మార్పులేకుండా వుంటుందేమో!

, , ,

మద్రాసు ప్రభుత్వం వచ్చేఏటినుండి బాలబాలికలందరికీ వుచిత సెకండరీ విద్యావకాశాన్ని కల్గిస్తున్నది. ఆంధ్రలో ఈ సౌకర్యానికి ఇంకా ఒకటి రెండేళ్ల పడుతుందట.

, , ,

కాశ్మీరులో కమ్యూనిస్టు పక్షగామి క్రింద పరిగణింపబడే శ్రీ సాదిక్ ప్రధాని అయ్యారు. మాజీప్రధాని శ్రీ షంషుద్దీన్ ఈ మంత్రాగంలో చేరుటకు నిరాకరించారు. శ్రీ అబ్దుల్లా విడుదల, భారతదేశంలో కాశ్మీర్ సంపూర్ణ సంలీనం సాదిక్ ప్రధానిత్వ సత్వరఫలితాలుగా వుండబోయేట్లున్నది.

, , ,

కేరళలో శ్రీ ఠాకో స్థానంలో 65 ఏండ్ల లాయరు శ్రీ టి. వి. తొమ్మణ్ నియమింపబడినారు.

, , ,

నాలుగుసీట్ల మెజారిటీతోమాత్రం నిల్చివున్న కేరళకాంగ్రెస్ మంత్రివర్గానికి, 7 మంది శాసనసభ్యులు ఎదురుతిరుగుతున్నారు. కడకు ఇది ఎట్లా పరిణమిస్తుందో తెలియదు. దినగండంతో పని చేయాల్సిన ప్రభుత్వం ప్రజలకు ఏమిచేయగలుగుతుంది?

, , ,

ఫిబ్రవరి 29 తేది పుట్టిన శ్రీ మొరార్జీ దేశాయికి జన్మదినం జరుపుకునే అవకాశం నాలుగేళ్లకొకసారి వస్తుంది-ఫిబ్రవరి నెలలో 29 తేది వచ్చేది నాలుగేళ్లకొకసారి మాత్రమేకాబట్టి. మొరార్జీ మొన్న 69వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు.

, , ,

13 జిల్లాలు మాత్రంగల మద్రాసు రాష్ట్రానికంటే 20 జిల్లాలుగల ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ నిర్వహణవ్యయం తక్కువ గావడం గమనార్హమైన విశేషం. 1961-62 లో ఆంధ్రలో ఆ అంశంమీద 15 కోట్ల 41 లక్షలు ఖర్చయితే, మద్రాసులో 16 కోట్ల 77 లక్షలు ఖర్చయింది. అదే 1962-63 లో ఆంధ్రలో 17 కోట్ల 9 లక్షలయితే, మద్రాసులో 17 కోట్ల 84 లక్షలు. ఈ అంకెలను ఆంధ్రప్రభుత్వం ఎందుకు ప్రకటించిందో తెలియదు. ఇది మన పొదుపుకు సూచనో లేక మన ఉద్యోగుల తక్కువ సౌకర్యాలకు సూచనో?

, , ,

గవర్నర్ జనరల్‌గా తన కొస్తున్న పెన్షన్‌పై మద్రాసు కార్పొరేషన్ వృత్తి పన్ను విధించడం చట్టవిరుద్ధమని శ్రీ రాజాజీ చేసిన వాదాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మద్రాసు హైకోర్టుమాత్రం రాజాజీ దావాను త్రోసివేసి వుండినది. రాజాజీకి సంవత్సరానికి 15 వేల రూపాయల పెన్షన్ వస్తుంది. రాజాజీపుణ్యాన మద్రాసు నగరంలో మరొక 3 వేలమందికిగూడా వృత్తి పన్ను తప్పిపోతుందట.

, , ,

ఢిల్లీ విమానాశ్రయాధికార్ల కండ్లలో దుమ్ముకొట్టి తన విమానంలో తప్పించుకొని పోయిన వాల్కాట్ పారిస్‌లో వేరే నేరాలకు పట్టుబడినాడట. అతనిని అప్పగించుకునే ఆలోచనను (ప్రయత్నంగాదు) ఇండియా ప్రభుత్వం చేస్తున్నదట.

, , ,

గోదావరిపై నిర్మింపబడుతున్న వంతెన స్తంభాలపై దూలాలు ఎక్కిస్తుండగా, అంతకుముందు స్తంభాలపై ఎక్కింపబడిన దూలాలు పడిపోయి హైవేస్ డివిజనల్ ఇంజనీరు శ్రీ దామోదరంనాయుడు, నవయుగ కాంట్రాక్టు సంస్థకు చెందిన శ్రీ పి. ఎస్. రాజు, మరొక ఐదుమంది కార్మికులు నిలువునా ప్రాణాలు కోల్పోయారు. ఇంజనీరు శ్రీ నాయుడు అమెరికాకుపోయి ప్రత్యేకశిక్షణ పొంది వచ్చినవారు. దీనివల్ల నష్టం 5 లక్షలట; బ్రిడ్జి నిర్మాణం అనుకున్నదానికంటే ఒక సంవత్సరం ఆలస్యమవుతుందట. ఈఘోర విపత్తుకు కారణమేమిటో నిష్పాక్షికంగా విచారణ జరగడం అవసరం.

, , ,

పిల్లల చిత్రాల సంఘ అధ్యక్షుడుగా డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈక్రొత్త పదవి వచ్చిందనే సంతోషమూ బహిలేదు, లేదనే చింతా అవసరంలేదు.

, , ,

—తరువ 12-వ పేజీలో

# ఇదీ లోకవృత్తం

లోకసంచారి

★ అమెరికన్ల ప్రోత్సాహం కోరవడిన అయూబ్ ఖాన్ రాయబారం!

★ పెద్దది కాబోతున్న ద. వియత్నాం అల్లరి

★ పశ్చిమ ఆసియాలో మరణ మహా ప్రమాదమని మేధావుల హెచ్చరిక

★ 33 రాజ్యాల ఐక్య ఆఫ్రికాసంస్థ

అమెరికా-చైనాలమధ్య రాయబారం దిద్దడానికి పాకిస్తాన్ సిద్ధమైనది. అనగా, అటువంటి విధానాన్ని మరొకరీతిగా పాక్ ప్రభువులు అవలంబించదలచినారు! కాని, అమెరికన్ల ప్రోత్సాహం కొరవడినది.

అయూబ్ ఖాన్ మధ్యవర్తిత్వం సంగతి అనేక పత్రికలలోపడి, అమెరికన్ విదేశాంగమంత్రి దృష్టి నాకర్షించింది. కాని "పాకిస్తాన్ ప్రభుత్వం ఇట్టి విషయాన్ని అధికారపూర్వకంగా మాకు తెల్పలేదు.

మిత్రులు కొందరు అమెరికా-చైనా ఘర్షణను తగ్గించేయత్నంలో వున్నారని" దౌ-ఎన్‌లాయ్ అన్నట్లు ఒక ప్రకటన వచ్చింది. ఆగ్నేయాసియాలో పరిస్థితి విషయమై కొన్ని ఒప్పందాలున్నవి. ఎర్రచైనా వాటిలో భాగస్వామి. ఆ ఒప్పందాలను అమలుపరచి, ఎర్రచైనా తన చిత్తశుద్ధిని ప్రకటించుకుంటే, ఆ మీదట రాజీమాటలు మాట్లాడవచ్చును' అని ఆయన (డీన్‌రస్క్) జవాబిచ్చినాడు.

• • •

ఇంకొక ఐహాళ్కృతి అయూబ్ ఖాన్ సాహేబు కు లభించింది. 'వాషింగ్‌టన్ ఈవినింగ్‌స్టార్' పత్రికలో ఇట్లా వ్యాఖ్యానించారు: "ఫారెన్ అఫేర్స్ పత్రిక జనవరి సంచికలో పాకిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఖాన్ తన దేశాన్ని అన్నివిధాల అమెరికాకు అతి సన్నిహితమైన నేస్తంగా పేర్కొంటారని అన్నారు. కాని ఒక సంవత్సరం-ఆ ప్రాంతాల్లో-మనదేశాలమధ్య చిక్కులు ఎక్కువైనవి. మునుపున్నంత దిట్టంగా మన స్నేహ పథకం ఇప్పుడులేదు. కొందరనడంలో ఆ పథకానికి కాళ్ళువచ్చినవని గనక దానిని ఇంకా నిల్వబెట్టజూడడంలో అర్థం లేదు. ఇందులో నిరాశాభావం, అతిశయోక్తి అధికంగా వున్నమాట వాస్తవమే. కాని, ఉభయదేశాలలోనూ భీతి, ఆందోళన కలిగించేటంతగా అమెరికా-పాకిస్తాన్ సంబంధాలు దిగజారినవనేది సత్యం. చైనా కమ్యూనిస్టులతో సరసమాడి మన ఇండియా వైఖరిలో మార్పుతేవాలని ఆ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ఒక విచిత్రమైన అభిప్రాయ ప్రభావంలో వున్నట్లు కూడా స్పష్టంగా తెలుస్తున్నది. ఇది ఆయనకు సరియైన పంథాగా తోచవచ్చును. కాని, ఇదొక రకమైన దొంగ ఒత్తిడి (Blackmail), ఏ మాత్రం శాస్త్రంకాని దొంగ ఒత్తిడి అని అమెరికన్లు భావిస్తే, వారిని క్షమించవలసియున్నది. ఇప్పటికి నాల్గువేల మిలియన్ల డాలర్ల సాయం అమెరికా వలన పాకిస్తాన్ పొందినది. ఇందులో మిలిటరీ, ఆర్థిక సహాయాలు కలిసివున్నవి. ఇటువంటి సాయం వీరికూడా అవలనుంచి పాక్‌వారికి దొరకదు. కాగా ఎర్రచైనాతో తాత్కాలికంగా పొత్తుకుదరనే కుదరదు. అయూబ్ తప్పుత్రోవ పట్టినాడు."

• • •



కావలి పంచాయతీసమితి (నెల్లూరుజిల్లా) ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ప్రారంభోత్సవ సమయమందు : కుడివైపు ప్రజారోగ్యశాఖామంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి; ఎడమవైపు జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు రాధాకృష్ణారెడ్డి; జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జి. శేషాద్రిరెడ్డి.

ద. వియత్నాం అల్లరి పెద్దదయ్యేటట్లున్నది. లావోస్ అల్లరి చాలవరకు తగ్గి, వామపక్షాలు వీలైనంత ఆక్రమించుకుందామనే దశ్యాలవరకు వచ్చి, పరిస్థితి ఆగింది. ఆ దశ్యాలు పనికిరావని అమెరికా విదేశాంగ మంత్రి హెచ్చరిక చేశాడు. కాని ద. వియత్నాం తిరిగి అమెరికన్లకు ఆందోళన గావిస్తున్నది.

ఫిబ్రవరి 28 న ద. వియత్నాం విదేశాంగ మంత్రి డా. వియత్నాం సీమను గట్టిగా హెచ్చరించారు. తన సీమలో గందరగోళం చేసే వియత్‌కాంగ్ గెరిల్లాదళాలకు ఉత్తరాది వారు సాయపడితే, ఉత్తరాదిమీద యుద్ధం తప్పదన్నారు.

అమెరికాలో దగ్గరపడిన ప్రెసిడెంట్ ఎన్నికలందు ఆసియా గొడవ పెద్దదవుతున్నట్లు అవుతుంది. అక్కడ ఓడిపోతే, గట్టిగా చెప్పలేరని, గెల్చిరావలెనని, మిలిటరీ దళా

—తరువాత 10-వ పేజీలో

## వారం... వారం...

దేశద్రిమ్మరి

లాల్ బహదూర్ శాస్త్రి (మన శాస్త్రి) పార్లమెంటులో కొంచెం మెత్తబడి మాట్లాడేసరికి, ఎర్రచైనాపట్ల మన వైఖరిలో మార్పు వచ్చిందాఅని ప్రశ్నల వర్షం కురిసింది. అట్టిదేమీలేదని శాస్త్రి వంటి గృహమంత్రి నందా వివరీకరించవలసి వచ్చింది. కాని, పరిశీలకులప్పుడే అనుకున్నారు- ఎర్రచైనా వైపునుండి ఏవో సంజ్ఞలు వస్తున్నవని.

ప్రథమ సంజ్ఞ బర్మా అధిపతి నే-విన్ ద్వారా వచ్చింది. వ్యక్తకార్యం నిమిత్తం నెహ్రూను చూడదలచిన నే-విన్ మహాశయునికి ఎర్రచైనా వనువు కలిసివచ్చింది. రెండవసంజ్ఞ సింహళ ప్రధానిద్వారా వస్తున్నది. మొదట సింహళ ప్రధాని ఈ విషయాన్ని దాపరికంలో వుంచేసుగాని, తదుపరి ఆమె తలపెట్టిన మాత్ర ప్రయత్నం వెల్లడియైనది.

ఈ పంక్తులు వ్రాసేసమయంలో ఎర్రచైనా ప్రధాని సింహళ ప్రధాని కలిసి ముచ్చటిస్తున్నారు. కొలంబో ప్రతిపాదనలను, తాను పూర్తిగా అంగీకరించకుండా, వాటిని చర్చించడానికి అంగీకరిస్తానని ఎర్రచైనా ఇంతవరకూ అంటూవచ్చింది. ఆ ప్రతిపాదనలను అంగీకరించిన మీదటనే చర్చకు సావకాశం వుంటుందని మనం పట్టుబట్టినాము.

ఈ రెంటికీ మధ్యమార్గమేమున్నది?

ఎర్రచైనా దళాలు లడ్డాఖ్‌లో ఆక్రమించిన స్థావరాలను ఖాళీచేసి వెళ్ళిపోతే, వ్యాపారానికి ఎర్రచైనాకు అనుకూలించే త్రింకోమలీ రేవును సింహళం అసీమ ప్రయోజనంకొరకు వదలవలసిందే.

• • •

బర్మానుండి సింహళ ప్రధానికి ఒక సందేశం అందినదని వినికిడి. ఇటీవల బర్మావెళ్ళి తిరిగివచ్చిన సింహళ విదేశాంగ శాఖాధికారిద్వారా ఆ సందేశం వచ్చిందట. దానిసారాంశం: 'అమ్మా! నీ శక్తియుక్తుల హరి సుభాషితానుసారం, 'తలిద యుక్తిత లేని యద గర్వితమతితా విహరించిరి, ఢిల్లీ, ఇప్పుడుజ్జలమతులైన వందితుల నన్నుధరించక లోకహితమై మెలగితిరా గతమయ్యె నితాంత గర్వముల' అని ఎర్రచైనా ప్రభువు లొక్కొక్కరు భావించే సమయమాసన్నమవుతుంది.

• • •

తంత్రజ్ఞ లింకొకమాట జ్ఞప్తియందుంచుకోవలెను. ఇతరులతో ఒక్కరిగా నడవదలచినపుడు, వారికి మనం ఒక్కరితనం నేర్పకతప్పదు. అది నేర్పి, వారెదురుతిరిగి 'నీవునెప్పిన విద్యయే నీ కడాక' అంటే మనం చేయగలిగిందేమీలేదు.

పాకిస్తాన్ ఎర్రచైనాపట్ల అంతేగదా చేసింది! ఎర్రచైనాతో యుద్ధంవద్దనే మైత్రి సందికి పాకిస్తాన్ ఒడంబడికుండానే, కాశ్మీరులో జనవాక్య నిర్ణయం అవసరం, న్యాయం - అని ఎర్రచైనాచేత పాకిస్తాన్ అనిపించింది! కాగా, సీటో, సెంటో వంటి పాశ్చాత్య మిలిటరీ ఒడంబడికల్లో (అనగా కమ్యూనిజమును నిరోధించే, తీకొనే యుద్ధప్రయత్నాల్లో) పాకిస్తాన్ ఎందుకు చేరివున్నది అంటే 'ఆత్మరక్షణ'కోసం అని ఎర్రచైనా ప్రధాని ప్రపంచానికి వెల్లడి చేశారు. కాని అమెరికా ఉద్దేశ్యం 'దురాక్రమణ' అని కూడా ఆయన స్పష్టీకరించారు.

ఇంకా వినండి: కాశ్మీర్, ఇండియా-చైనా కలహం - ఈ రెంటికీ సంబంధం లేదని ఎర్రచైనా ప్రధాని తెలియజేసెను.

అవకాశవాదులైన పాక్ ప్రభువులు మొండివారైన ఎర్రచైనావారిని ఏవిధంగా బురిడీకొట్టారో చూడండి. లామేమీ ఎదటి

—తరువాత 10-వ పేజీలో

# పాకిస్థాన్‌చే బురిడీ బడిన ఎర్రచైనా!

# ఎర్రచైనా వైపునుండి వస్తున్న సంజ్ఞలు

చైనా ప్రధాని ఇండియా ప్రధానితో కలిసి ఢిల్లీలో చర్చలు సాగించవచ్చునని సిరిమావో సూచించినట్లు వినికిడి. దీని అంతరార్థం సరిగా బోధపడడంలేదు.

• • •

సింహళం తన తాటస్థ్యాన్ని చెక్కుచెదరకుండా నిల్పుకోవలెనని తాపత్రయపడుతున్నది. అందువలన, హిందూ మహాసముద్రంలోకి వచ్చే అమెరికన్ సప్తమ దళ యుద్ధనౌకలకు తన రేవుల సమీపాన ఆశ్రయమివ్వదు; అదేవిధంగా, అఫ్రికాతో లను సద్వినియోగంజేసి, చౌ-ఎన్‌లాయ్, నెహ్రూగారలు కలిసేట్లు చేయవలసింది.'

పాకిస్తాన్‌లో చౌ-ఎన్‌లాయ్‌వుండగా, సింహళంనుండి ఆయన ఒక ఆసియా దేశానికి వెళ్తాడన్నాడనేవార్త వినిపించింది. అట్టి ఆసియాసీమ మనదేశమే కావచ్చునని ఊహాగానం చేయబడినది.

ఢిల్లీలో విదేశాంగశాఖ కార్యాలయంలో విచారిస్తే, ఎర్రచైనా ప్రధాని రాకనుగూర్చి తమకేమీ తెలియదన్నారు. తెలిస్తే, అందులో మర్మమేమున్నది?

ముందుగా ఎవ్వరికీ తెలియకుండానే ఇటువంటి సమావేశాలు జరగడంమంచిదే. కాని, కలియదలచుకున్న వారియందు చిత్తశుద్ధి అవసరం.

మంత్రంచేత ప్రజలను, తంత్రంచేత ప్రభుత్వాలను వశపరచుకోవాలని ఎర్రచైనా చూస్తున్నది. కమ్యూనిజమనే మోహనమంత్రంవలన ముగ్ధులై ఆఫ్రో ఆసియా ప్రజానీకం తనవైపుకు ఏనాటికైనా వస్తారని ఎర్రచైనా అంధవిశ్వాసం. ఈ లోగా మాయోపాయంచేత ఆఫ్రోఆసియా సీమలను తాత్కాలికంగా పాలించే ప్రభుత్వాలను లోంగదీసివుంచడం ఎర్రచైనా తంత్రం.

ఈసీమలనుగూర్చి ఎర్రచైనా తెలుసుకోవలసిన సంగతులెన్నో వున్నవి. ఆ తెల్పదిసంతపమవుతూవుండగా ఒకనాటికి, శత్రు





అశోకా శాండల్‌వుడ్ టాల్కం - ఫేస్-అల్పర్పస్ పౌడర్లు

శ్రీచందనముయొక్క విశిష్టతను గుర్తించి మనపూర్వులు అనాదిగా శుభకార్యములయందును, దైవకార్యములయందును, వచ్చినఅతిథులను చందనంతో సత్కరించుచుండిరి. నేటికిని దీనినేఅనుసరించు చున్నారు.

చందనములో పరిమళమేగాక, ఉష్ణతాపము నుతగ్గించుట, శరీరమునుచల్లగానుంచుట, మొటిమలు వగైరాలు, చర్మవ్యాధులను నివారించుట మొదలగు సుగుణములు గలవు. శ్రీచందనముతో సరిసమర్థతులను మేళవించి పై పౌడర్లు తయారైనవి. ప్రతిదినం ఉపయోగించిన చాలా మంచిని పొందగలరు.

విజయా కెమికల్స్ - మద్రాసు-7



గ్రాము : భారత్　　*　　టెలిఫోన్ : 44

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

* రెడ్డీస్ కాఫీపొడి

* భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

*** విక్రేతలు ***

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డికంపెని

ట్రంకురోడ్డు—కావలి

## రేడియో జబ్బులు బాగుచేస్తాను

మీరు రేడియోను యిక్కడికొని నా వద్దకు రావనక్కరలేదు. మీ అడ్రసు, మీ రేడియో రిపేరుచేయుంచు తేదీ తెలుపుతూ ఒక కార్డువ్రాయండి. ఆతేదీన నేనువచ్చి మీ రేడియో రిపేరుచేసి యిచ్చివస్తాను. తేదీని మరువకండి.

—పెరుగుపల్లి సీతారామయ్య, వైర్లెస్ యిందురుగా, ఆచారివీధి — నెల్లూరు.





కండల నొప్పులు పోగొట్టుకోండి ఇదిగో

# అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి వుండటంచేత ఒకే సీసా నెలల పాటు వస్తుంది. 70 ఏళ్ళ పేరు గడించిన అమృతాంజన్ నెప్పులకు, తలనొప్పికి, గుండె జలుబుకు, ఇతర బాధలు, జలుబులు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, విశ్వతీవితంలో కావ్యశయాలు నొప్పులను, జలుబులను ఇతర లాదంమ కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా వుంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు




అమృతాంజన్ క్రొత్తగా • అల్ట్రా సెప్టెలో వస్తుంది. సీసా 'అల్యూ'కాప్‌తో సీలు చేయబడి వుంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ
JWT/AM/1000


## అడవిసరకుల అమ్మకం ప్రకటన

వంట చెరకుకు పనికిరాగవడే కర్రలు, తాటిచెట్లు, చిల్లర అడవి సరకులు, తంగేడు రేలచెక్క మరియు రాతి గుట్టలు మొదలగునవి—నెల్లూరు నార్తు డివిజను జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారి బారిచే నియమితులైన అధికారి అధ్వర్యంక్రిందగాని నెల్లూరు నార్తు జిల్లాఫారెస్టు ఆఫీసరు కార్యాలయంవద్ద 1964 ఏప్రెల్ 27, 28 తేదీలలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలములో విక్రయించబడును. కొనదలచినవారు, పాటలో పాల్గొనదలచినవారు మిగతా వివరములను నెల్లూరు నార్తుజిల్లా ఫారెస్టు ఆఫీసరు ద్వారా స్వయంగాగాని పోస్టు మూలకంగాగాని తెలుసుకొనవచ్చును.

—మహమ్మద్ రహీజాదీజా, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, నెల్లూరు నార్తు.

## రాజమండ్రి డి. ము. కోర్టులో

O. P. No. 4 of 1964

రామానుజం రంగనాయకమ్మ వగైరా —పిటీషనర్లు.

Nil —రెస్పాండెంట్లు.

లేటు రామానుజం సీతారామారావు గారికి రావలసిన బాకీలు రాబట్టుకునే నిమిత్తం పై చెప్పిన పిటీషనర్లు తమకు సక్సెషన్ సర్టిఫికెట్టు యివ్వగలదని కోరుతూ దాఖలు చేసిన పై నెంబరు పిటీషను 12-3-64 తేదీకి వాయిదావడి యున్నది. కనుక సదరు విషయంలో ఆక్షేపణలు కలవారు సదరు వాయిదారోజున ఉదయం 11 గంటలకు కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.

—రెంటాల సత్యనారాయణ, పిటీషనర్ల అడ్వకేటు.

## కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 67 of 1963

Kavali O S. No. 155 of 62

శ్రీ వెంకటేశ్వర ఇక్స్‌పైల్స్ కంపెనీ కావలి, Represented by its managing partner శ్రీ కె. సి. వి. సుబ్బయ్యశెట్టి వగైరా —వాది.

1. సుందర రోశయ్య s/o చెంచయ్య
2. గూడూరు చెంచయ్య s/o వెంగయ్య —ప్రతివాదులు.

పై నెంబరున యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువారియెదుట 21-4-64 తేదీ యీలం జరుపబడును.

షెడ్యూలు:- 2. నెల్లూరుజిల్లా ఉదయగిరి తా॥ గండిపాలెం గ్రామంలో నె 5 రు పట్టాదాఖలా కోరు మెట్టతోట సర్వే నె 18/2 రు యు 0-85 ట్లు సర్కారు పాటు రూ 1200-00 లు.

8. డిటో గ్రామంలో నె 18 రు పట్టా కోరుమెట్టతోట సర్వే నెం. 64/3 యు 2-58 సెంట్లు. సర్కారుపాటు రూ. 2000/- లు.

—శ్రీ రామగిరి సుబ్బారావు, వాదుల అడ్వకేటు:

## నెల్లూరుజిల్లా ఆఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు

ఐ. పి. నెం. 5/1959 రు.

నెల్లూరు సుందరరామరెడ్డి తండ్రి సుబ్బరామిరెడ్డి — పొగూరుపాడు - నెల్లూరు తాలూకా ... —ఇన్‌సాల్వెంటు.

పై నెంబరు యిన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు యీ ఆఫీసులో దావాలు చేసియుండు క్రెడిటర్ల బాకీ రుజువుపత్రము లను యే క్రెడిటరయినా ఆక్షేపించేయెడల సదరు క్రెడిటర్లు యీ ఆఫీసులో 16-3-1964 తేదీన పగలు 2 గంటలకు హాజరై తెలుపుకోవలెను.

—వి. విశ్వనాథం, ఆఫిషియల్ రిసీవరు - నెల్లూరు.

# ఎవరి అంచనాలు సరైనవి?

# ప్రభుత్వానివా? సుందరయ్యగారివా?

## శాసనసభ చర్చ :: శ్రీ సి. వి. హెచ్. రావు

శాసనసభ ఎజెండాలో ముఖ్య విషయమైన బడ్జెట్ చర్చపైన రాష్ట్రమంత్రివర్గ మార్పు, ప్రతిపక్షాలు నడుపుతూన్న సత్యాగ్రహ ప్రభావం స్పష్టంగ కన్పించింది. ముఖ్యమంత్రి పదవికి రాజీనామానిచ్చిన శ్రీ సంజీవరెడ్డి తన నిర్ణయాన్ని గురించి చేయదలచిన ప్రసంగం విషయంలో జరిగిన తర్జన భర్జన దీనికి ఒక నిదర్శనం. ముఖ్యమంత్రి రాజీనామాయిచ్చినా అప్పటికి అది ఆమోదింపబడక పోవడంవల్ల శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నట్లే నిర్ణయింపబడింది.

బడ్జెట్ చర్చలో ప్రతిపక్షసభ్యులు అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా వారు నడుపుతూన్న సత్యాగ్రహాన్ని బలపరుస్తూ, భూమిశిస్తును రద్దుచేయవలెననే వాదనతో నిండివుండగా, ప్రభుత్వపక్షసభ్యులు దానిని వ్యతిరేకించారు. కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సుందరయ్య బడ్జెటుకు సంబంధించిన విషయాలను గురించి ప్రసంగించడం సంభాళనివ్వడంవల్ల ఎట్టి ప్రయోజనం కన్పించటంలేదని చెప్పుతూ అదనపు భూమిశిస్తు, బంజరుభూముల పంపిణీ, అధికధరలను గురించిమాత్రం ప్రసంగిస్తామని అన్నారు.

అదనపు భూమిశిస్తు సందర్భంలో శ్రీ సుందరయ్యగారి ప్రధాన విమర్శ దానివల్ల వచ్చే ఆదాయానికి సంబంధించిన ప్రభుత్వ అంచనాలు సరియైనవికావని, ప్రభుత్వం లెక్కవేసిన 4 కోట్ల 80 లక్షల రూపాయల రాబడి తప్పు అంచనాలని, నిజంగా యీ పన్నుక్రింద రైతులనుండి సుమారు 8 కోట్ల రూపాయలవరకు పోయిన సంవత్సరం వసూలైందని వాదించారు. ప్రభుత్వ అంచనాయే సరైతే భూమిశిస్తు వసూళ్ళ ఆమేరకు మాత్రం నిర్ణయించి మిగతావసూళ్ళ వాపస్ చేయవలసిందని ప్రభుత్వాన్ని సవాలు చేశారు.

ప్రభుత్వం అంచనాలకు, సుందరయ్యగారి అంచనాలకు మధ్య సుమారు మూడు కోట్ల రూపాయల భేదం కన్పిస్తూంది. ఈ అంచనాలలో ఏది సరైనది, నిజంగా అదనపుశిస్తు రూపంగా 8 కోట్లు వసూలయిందా అనే విషయం స్పష్టీకరించడం ప్రభుత్వ కర్తవ్యమై ఉన్నది.

మరొక విషయంకూడ ఈ సందర్భంలో గమనించవలసివుంది. సుందరయ్యగారు తమ ఉపన్యాసంలో మంత్రులతోబాటు ప్రభుత్వోద్యోగులను, ప్రభుత్వ సిబ్బందిని భూమిపన్ను వసూలు సరియైన లెక్కలు తయారుచేయలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వసిబ్బంది ఏ అంచనాలు వేసినా, వాటిని ప్రభుత్వం ఆమోదించిన తర్వాతనే ప్రకటిస్తారు కాని వారి స్వంత బాధ్యతపైన ప్రకటించరుకదా! మన శాసనసభ్యులు వారి ప్రసంగాలలో ప్రభుత్వ ఉద్యోగులను, సిబ్బందిని విమర్శించకూడదనే నియమాన్ని పాటించడం పార్లమెంటరీ విధానానికి అనుగుణంగా ఉంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు మాట్లాడుతూ న్యాయస్థానాలు, జడ్జీల ప్రతిష్ఠ భంగంచేసే వాదనలుకాని, అభిప్రాయాలు కాని ఉన్నతాధికారంలో ఉన్నవారు చేయకూడదన్నారు. ఈ అభిప్రాయాన్ని కాదనడం సాహసం అవుతుంది. ఐనా దాని వెంటనే ప్రతిపక్షాలు నడుపుతూన్న సత్యాగ్రహాన్ని బలపరుస్తూ శరించరాని పన్నులు విధింపబడినప్పుడు వాటిని ధిక్కరించడం కూడ ఆయన బలపరచారు. చట్టబద్ధంగా శాసనసభలో ఏ విషయాన్ని గురించి అయినా ఆందోళన జరపడం సరియైన మార్గమయినప్పుడు, అది కాదని చట్టధిక్కారోద్యమాన్ని నడపడం న్యాయబద్ధమేనా అనేవిషయం ఆలోచించాలి.

బడ్జెట్ చర్చలో మాట్లాడిన ఇతర సభ్యులలో శ్రీ గౌతు లచ్చన్న, యీమధ్య ఆర్థికంగా వెనుకబడియున్న వారికి విద్యారంగంలో ఇతర వెనుకబడిన కులాలవారికి యీయబడుతున్న సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును విమర్శించారు. ఈ ఉత్తరువువల్ల ఇదివరకు "వెనుకబడిన" కులాల వారికి అందుతున్న సౌకర్యాలు ఏవీ తగ్గించినదిలేదు. వాటిలాభం ఇంకా కొంతమందికి సమకూడేటందుకు మాత్రం అది తోడ్పడుతుంది. ఇది ప్రజాక్షేమంరీత్యా అభినందనీయమయిన ఉత్తరువు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి బడ్జెట్ తయారుచేసే పద్ధతిలో మార్పురావాలని సూచించారు. కేంద్రప్రభుత్వ విధానాల మీద, రాష్ట్రప్రభుత్వ కార్యక్రమాలమీద, విధానాలమీద పడుతూన్నదానివల్ల రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడుతున్నాయని ఆయన చెప్పారు. ఈ విమర్శ చాలవరకు నిజమేఅయినా రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల నిర్వహణకు కేంద్రప్రభుత్వ సహాయంపై ఆధారపడి వున్నంతవరకు ఆ పరిస్థితి మారడానికి అవకాశం లేదు. మన రాజ్యాంగం ఫెడరల్ విధానంగా రూపొందించబడినప్పటికీ దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులలో రాష్ట్రాం స్వాతంత్ర్య సిద్ధాంతం పూర్తిగా అమలులోకి రావడానికి అవకాశాలులేవని మనకు తెలుసు.

చాలమంది ప్రతిపక్షసభ్యులు, కొంతమంది కాంగ్రెసు సభ్యులుకూడ, క్రమేపి పెరిగిపోతూన్న వస్తువుల ధరలనుగురించి ఆందోళన తెలియబరిచారు. ఇది ప్రజలందరకూ సంబంధించిన సమస్యఅని దీనివల్ల స్పష్టమవుతుంది. కాని ప్రతిపక్షసభ్యులలో కొంతమంది ధరల పెరుగుదలను తీవ్రంగా విమర్శిస్తూ దానితోబాటు కొన్ని కొన్ని వర్గాల కరువుభత్యం జీతాలు ఎక్కువ చేయాలంటూ చెప్పినప్పుడు వారి వాదనలలో లోటును వారు గుర్తిందు కొంటున్నారా అనే అనుమానం కలుగుతుంది.

—తరువాయి 11-వ పేజీలో



శ్రీ జి. వి. నరసింహారావు

బి. ఏ., ఎల్ ఎల్. బి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎల్ ఎల్. బి. పరీక్షలో ప్రథమునిగ ఉత్తీర్ణులై, స్వర్గీయ వి. రాజారామయ్యర్ స్వర్ణపతకాన్ని స్నాతకోత్సవ సమయంలో గవర్నరునుండి పొందిన యువకుడు.

శ్రీ నరసింహారావు ఆత్మకూరు శ్రీ గ్రిద్దలూరు రంగయ్యనాయుడుగారి కుమారుడు.

# వాకాడు వార్షికోత్సవం


వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘ 26 వ వార్షికోత్సవం గత శుక్రవారం సాయంత్రం ప్రశాంతవాతావరణం మధ్య నిరాడంబరంగా జరిగింది. వార్షికోత్సవాలను శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు ప్రారంభించారు. వెంకటగిరి రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణయాచేంద్ర పతాకావిష్కరణ జరిపారు. ఈ విద్యాకేంద్ర యాత్రాస్థలికి ప్రథమంగా విచ్చేసిన యువరాజకుమారునికి వాకాడు విద్యాసంస్థలన్నిటిని వివరంగా చూపారు.

ఆ తర్వాత హోస్టలు సభాభవనంలో సభ ఏర్పాటైంది. శ్రీ జనార్దనరెడ్డి ఆహూతులకు స్వాగతం చెప్పారు. సభను ప్రారంభిస్తూ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి జ్యోతిని వెలిగించారు. విద్యార్థులు పలు తరగతులవారు శ్రీ బాలకృష్ణారెడ్డి గారికి సన్మానపత్రాలు సమర్పించారు. కొత్తపాళెం సంస్కృత పాఠశాలవారు సంస్కృతంలో ఒక సన్మానపత్రాన్ని సమర్పించారు. కొత్తపాళెం కాళిదాసహోస్టలు కమిటీవారు పంచరత్నాలు చదివారు. విద్యార్థులువేసిన పంచలాది పూలమాలలతో సభికుల చప్పట్లమధ్య శ్రీ బాలకృష్ణారెడ్డి కమిటీ యుంగా కనిపించారు. వాకాడు సంస్థల పుట్టుపూర్వోత్తరాలను వివరిస్తూ వ్రాసిన "నేను-నా సంస్థలు" అనే పుస్తకాన్ని శ్రీ బాలకృష్ణారెడ్డిగారు చదివారు.

అనంతరం విద్యార్థి, విద్యార్థినీ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పల్లె నృత్యాలు, పైరు నృత్యాలు, చిత్రవస్త్ర నృత్యాలు, వ్యాయామ విన్యాసాలు, కోలాటం, భజన, చిడతలగోతం, సర్కస్ ప్రదర్శనలు...ఒకటేమిటి. ఎన్నిటినో అపూర్వంగా ప్రదర్శించారు (కొన్ని తిరుస్కారంగానూ వుండినవి) కోలాహలంగా గడిచింది. ఇవన్నీ చూసింతర్వాత నాకొకటనిపించింది. విద్యార్థులకు ఈ విషయాల్లో తర్ఫీదునిచ్చే సంగీత నాటకకళలకు చెందిన ఉపాధ్యాయులు ఒకరిద్దరిని ప్రత్యేకంగా నియమించడం బాగుంటుందనిపించింది. ఈ విషయాన్నే శ్రీ వెంకటగిరి యువరాజా సూచించారు.

తర్వాత జరిగిన ఉపన్యాస కార్యక్రమంలో శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, వెంకటగిరిరాజాగారలు మాట్లాడారు. పరిషత్ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ ఎన్నో నూతన విషయాలు చెప్పారు. డి. ఇ. ఓ. శ్రీ స్వామిదాస్ ఉద్విగ్న హృదయంతో మాట్లాడారు. 'ఆ ధ క వి' శ్రీ మల్లెమాల సుందరరామరెడ్డి ఉపన్యాసం - కవిత్వం మిళితంచేసి మాట్లాడారు. గూడూరు డాక్టరు శ్రీ రామచంద్రరావుగారు విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. హెడ్ మాస్టరు బాబా వివేకంగారు వందన సమర్పణలోనూ ప్రత్యేకతను చూపారు. మళ్ళీ వెళ్ళాలనేటట్లు ముచ్చటగా జరిగింది వార్షికోత్సవం.

—మా. వి.




★ కావలి సత్యాగ్రహుల అరెస్టు-
జగ్గయ్యకు మిత్రమండలి సన్మానం
★ తురిమెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
★ ఆత్మకూరు కామేడుల నిరశన వ్రతం
★ సూళ్లూరుపేట సత్యాగ్రహము - లారీ మరణం - ఎండ్రిన్ చావు
★ కురుగొండలో ప్రణాళికామంత్రి

### కావలి కబుర్లు

అధిక శిస్తు వ్యతిరేక సత్యాగ్రహం ఇక్కడ గత 29 తేది ప్రారంభమైంది. కాళ్ళపాళెం ప్రముఖరైతు శ్రీ పుచ్చలపల్లి హరిశ్చంద్రారెడ్డిగారి నాయకత్వాన 25 మంది రైతులు కార్యాచరణ సమితి కార్యాలయంనుండి బయలుదేరి తాలూకాఫీసు చేరారు. ఈ ఉత్సవంలో వందలాది జనం పాల్గొన్నారు. శ్రీ హరిశ్చంద్రారెడ్డి, ఆ 25 మంది మాత్రం గేటుదాటి లోపలికి పోయి తాసిల్దారుకు ఒక మెమొరాండం సమర్పించారు. అక్కడనుండి నినాదాలతో డిప్యూటీ కలెక్టర్ ఆఫీసుకుపోయి, అక్కడ కొంతసేపుండి తర్వాత వెళ్ళిపోయారు. ఉత్సవము ప్రశాంతంగా వుండినందున, పోలీస్ ప్రమేయం పెట్టుకోలేదు.

ఆరోజు పట్టణం హోటళ్లు, అంగళ్ళు బంద్ అయినవి. మధ్యాహ్నంగా కొన్ని తెరచుకొన్నవి. రిక్షాలుగూడా ఆరోజు రోడ్ల మీదకు రాలేదు. ఆరోజు సత్యాగ్రహంలో కనపడిన విశేషం ఎర్రజెండాలు ఆ దరిదాపులలో లేకపోవడం!

2-3-64 తేది తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు నాయకత్వాన 32 మందిగల సత్యాగ్రహదళం శిస్తు వ్యతిరేక నినాదాలతో కమ్యూనిస్టు కేకలుగూడా ఆకపరచి, ఎర్రజెండాలతో తాలూకాఫీసు వైపుకు నడిచారు. జెండాలు గేటులో తీసివేయబడగా, వారు మాత్రం లోపలకు పోయారు. పోలీస్ వీరందర్ని అరెస్టుచేసింది. తర్వాత శ్రీ షేక్ కాలేషా నాయకత్వాన నడచిన 6 మంది దళాన్నిగూడా ఆరోజు మధ్యాహ్నం పోలీస్ అరెస్టు చేసింది. ఆరోజు సాయంకాలం 4 గంటలవరకు వీరెవ్వరూ విడుదల కాలేదు.

3 తేది మొదలు వరుసగా కె. వి. రమణారెడ్డి, శ్రీ వేపూరి పట్టాభిరామరెడ్డి, శ్రీ అల్లంపాటి రామచంద్రారెడ్డి-శ్రీ మేడం రామరెడ్డి, శ్రీ అజయకుమార్, శ్రీ మెతుకు వెంకయ్య-శ్రీమతి మునగాల పెంచలమ్మ, శ్రీ బొలిగర్ల గంగయ్య, శ్రీ బొందూరు వెంకటయ్య, శ్రీ పులిం వెంకటరమణారెడ్డి దళాలు రోజుకొకటిచొప్పున సత్యాగ్రహాలు చేస్తాయట.

, , ,

కావలి మిత్రమండలి వారి ఆధ్వర్యాన గత 23 తేది వాసవీ గ్రంథాలయ వార్షికోత్సవము; కవి నటుల సన్మానము ఉత్సాహవంతంగా జరిగాయి.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో విర్వా సైన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి సబార్డినేటుజడ్జి శ్రీ వై. ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు వార్షికనివేదికను సమర్పిస్తూ, గ్రంథాలయాభివృద్ధిని వివరించారు. ఒంగోలు మునిసిపల్ కమీషనరు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ మాట్లాడుతూ గ్రంథాలయాలలో ప్రజలను తప్పుత్రోవన పెట్టే బూతుపుస్తకాలు గాకుండా, ప్రబోధాత్మకమైన మంచి కావ్యాలుండాలని సెలవిచ్చారు. సభాధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తిగారు ప్రసంగిస్తూ గ్రంథాలయాల్లో అన్నిరకాల పుస్తకాలుండాలని, పాశ్చాత్య దేశాల్లో ఆ విధంగా వుంటుతాయని, గ్రంథాలయానికి ఎన్నోరకాలవాళ్ళు వస్తారని, వాళ్ళందరి అభిరుచులకు తగ్గట్టు పుస్తకాలుండాలని చెప్పారు. వచ్చేసంవత్సరం ఈ గ్రంథాలయం స్వంతభవనంలో వార్షికోత్సవం జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ దక్షా సత్యనారాయణగుప్త పువస్య సిస్తూ కొన్నేళ్ళక్రితం తాము ప్రారంభించి, నిల్చిపోయిన గ్రంథాలయంవలెగాక, ఇది శాశ్వతంగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ గ్రంథాలయాన్ని మిత్రమండలివారు చాల క్రమబద్ధంగా నడుపుతున్నారని శ్రీ కేసరి సుందరరామశర్మ ప్రశంసించారు. కార్యదర్శి శ్రీ వి. వి. సుబ్బారావు వందన సమర్పణం గావించారు.

, , ,

ఆనాటి సాయంకాలం మిత్రమండలి వారు కళాశాల ఆవరణయందు రంగస్థలంలో కవి శ్రీ వేమల సత్యనారాయణగారిని, నటుడు కొంగర జగ్గయ్యగారిని ఘనంగా సన్మానించారు. నెల్లూరు వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. సన్మాన గ్రహీతలను మంగళవాద్యంతో, పూలబాటపైనడి పించుకొనివచ్చి వేదికపై ఆసీనులను గావించారు. వాళ్ళ వద్దం ... నా వారి

—కొరవ 11-వ పేజీలో



కావలి మిత్రమండలివారి సన్మానవేదికమీద ఎడమనుండి కుడికి: శ్రీ వేమల సత్యనారాయణశాస్త్రి, సభాధ్యక్షుడు శ్రీ ఆర్. సుబ్బారెడ్డి, సినీనటుడు శ్రీ కొంగర జగ్గయ్య.

# కూనిరాగాలు

*** 'లోకలిస్టు'

## * 'థ్రిల్'జేసిన వాకాడు సేవాసంస్థలు
## * ముస్తాబైన వి. ఆర్. కాలేజి ఈస్టుహాలు

కొన్ని సంస్థలవల్ల కొందరకు పేరు వస్తుంది. కొందరువ్యక్తులవల్ల కొన్నిసంస్థలు పేరుగడిస్తాయి. కొందరు వ్యక్తులు పోతే కొన్ని సంస్థలకు నామరూపాలుండవు, కొన్ని సంస్థలు మాయమైతే కొందరి పేర్లకు పుట్టగతులుండవు ఇదిలోకసహజం. ఈ పరస్పర వైరుధ్యాలను మహానిపుణంగా సమన్వయించి సంస్థకు శాశ్వతత్వాన్ని సాధించిన దీప్తిమయ ఘట్టాలు లేకపోలేదు. ఆకోవకు చెందినవే సేవాసంస్థలు.వాకాడు నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు ఆకోవకు చెందిన రూపశిల్పి.

వాకాడు హాస్టలు 26 వ వార్షికోత్సవ సభలో పాల్గొనేభాగ్యం నాకు మొన్న లభించింది. ఒక "థ్రిల్" కలిగింది. మారుమూల కుగ్రామంలో, సముద్రం వొడ్డున, ఇసుక దిబ్బల్లో ఇరవైఐదేళ్లక్రితం చిన్న సంస్థగా ప్రారంభమై నేడు నాలుగైదు జిల్లాలనుండివచ్చే హరిజన తదితర విద్యార్థులకు అన్నపూర్ణగా, చదువుల కేంద్రంగా శాఖోపశాఖలుగా విస్తరిల్లినది. ఈ వైభవ స్నిత చరిత్రవెనుక ఏదో గంభీరమైన, అకుంఠితమైనదీక్ష దాగివుంది.

శ్రీ బాలకృష్ణారెడ్డిగారు "సేవా-నా సంస్థలు"లో వుదహరించినట్లు అపనిందలువేసినవారూ, రాళ్లను రువ్వినవారూ అనేకులుగానే వుండవచ్చు. అమృతభాండా లున్నచోటనే అపనిందలు; రత్నాలున్న చోటనే రాళ్లరువ్వడం. వీటన్నిటినీ అధిగమించి చిరస్థాయిగా నిలిచినవి వాకాడు సంస్థలు.

ఈ విద్యాసేవాకేంద్రాన్ని శాశ్వతం చేసేందుకై రు. 25 లక్షలతో ఒక శాశ్వత నిధి సేకరణోద్యమాన్ని చేపట్టనున్నారు శ్రీ బాలకృష్ణారెడ్డిగారు. ఇప్పటి వరకు 10 వేలు వసూలైంది. 10 వేలెక్కడ, 25 లక్షలెక్కడ అని ఆశ్చర్యపడవచ్చు. కాని ఆయన అకుంఠితదీక్షను తలుచుకుంటే ఆశ్చర్యపడాల్సిన అవసరమేలేదు. ఆయన సాధించితీరుతారు. వాకాడు విద్యా సేవా నిలయం వేయి రేకులతో విలసిల్లుతుంది.

ఇతరులకు చూపించి గర్వపడడానికి మనకు రెండు విద్యాసంస్థలున్నవి. ఒకటి, ఈ వాకాడుసంస్థ. రెండు మహమ్మదాపురం హైస్కూలు. ఇతర జిల్లాలవారికి, ఇతర రాష్ట్రాలవారికి, ఇతర దేశాలవారికి చూపించి మురిసిపోవచ్చు. ఈ రెండు విద్యాసంస్థలను ఈ దృష్టితో నిర్వహించాలి, అభివృద్ధిచేయాలి, ఆదర్శవంతం చేయాలి. జిల్లాఅధికారులు అనధికారులు ఇందుకు ఇతోధికంగా తోడ్పడాలి.

, , ,

మొన్నమధ్య ఒకమిత్రుణ్ణి కలుసుకోడానికి వి. ఆర్. కాలేజీకి వెళ్ళాను. ద్వారం దగ్గరే మడియు కెప్పుకొకడు కన్పించి 'లోకలిస్టుగారూ! విజయోత్సవ, దిగ్విజయోత్సవ, రాండి, మీరు ప్రథమ విజయం సాధించారు. ఇప్పుడుచూడండి, మాకాలేజీ

—కొరవ 9-వ పేజీలో

## పంచాయతీ పనులకు టెండరు నోటీసు

1964-వ సంవత్సరం మార్చి నెల 9 తేది సోమవారము సాయంత్రము 3 గంటల వరకు యీ క్రింద ఉదహరించిన పనులకు సీలువేసిన టెండరులు యీ క్రింద సంతకము చేసినవారిచే నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా, శింగపేట పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. వివరములు కావలసినవారు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమునందు పొందవచ్చును.

| పనిపేరు | ఎస్టిమేటుమొత్తం | డిపాజిటుమొత్తం |
|---|---|---|
| (1) సాలెపాళెంవీధిలో శ్రీ పొన్నలూరు చంద్రారెడ్డిగారి యింటివద్ద నుండి రాజవీధి సైడుకాలువలో కలుపుటకు 6 అంగుళముల సైడుకాలువను నిర్మించుట. | రూ. 680/- లు. | రూ. 35/- లు. |
| (2) శింగపేట రాజవీధినుండి శ్రీ ఆంజనేయ స్వామివారి దేవాలయమునకు యెదురుగా యుండు రోడ్డుపక్కన 1 అడుగు సైడుకాలువను నిర్మించి పంటకాలువలో కలుపుటకు. | రూ. 1420/- లు. | రూ. 70/- లు. |

-మిరియాల రమణారెడ్డి,
వైస్ ప్రెసిడెంటు - శింగపేట.

## ఒంగోలు

* ప్రధాన న్యాయమూర్తికి సన్మానం
* మార్కండేయశర్మకు నిధి
* డివై. యస్. పి. మృతి
* కోర్టు శిక్షలు

మా విలేఖరి

గత 29 తేది ఒంగోలును విచ్చేసిన ఆంధ్ర హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ పంగాని చంద్రారెడ్డిగారిని స్థానిక న్యాయవాద సంఘం సన్మానించింది. శ్రీ చంద్రారెడ్డి సతీసమేతంగా బార్ ఆవరణంలోకి రాగానే అధ్యక్షుడు శ్రీ ఎ. సత్యనారాయణ తదితర న్యాయవాదులు వారికి స్వాగతమిచ్చారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారి గుణగణాలను ప్రస్తుతిస్తూ, ఏకోరికాలేని, సంక్షిప్తమైన 'ఆడ్రెస్'ను వారికి చదివి సమర్పించారు. శ్రీ చంద్రారెడ్డి తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ, ప్రజాస్వామ్యంయొక్క భవిష్యత్తు న్యాయమూర్తులు, న్యాయవాదులమీదనే ఆధారపడి వున్నదని, వారు న్యాయంగా తమ బాధ్యతలు నెరవేర్చగలిగినప్పుడు ప్రజాస్వామ్యం జయప్రదం కాగలదని చెప్పిరి. న్యాయవాద సంఘం యిచ్చిన క్లుప్తమైన స్వాగత పత్రం తనకు ఆనందాన్ని కల్గించిందని; కోర్టులో న్యాయవాదుల వాదన, న్యాయమూర్తుల తీర్పులు ఆవిధంగానే క్లుప్తంగా వుండాలని సెలవిచ్చారు.

శ్రీ చంద్రారెడ్డిగారి గౌరవార్థం అల్పాహారవిందుగూడా జరిగింది. జిల్లాకలెక్టరు శ్రీ వి. శ్రీనివాసచారి, జిల్లాజడ్జి శ్రీ పి. డి. వి. రెడ్డి, అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ బద్రుద్దీన్ సిద్దికి; సబ్‌జడ్జి శ్రీ ఎం. వి. హకీం, అడిషనల్ సబ్‌జడ్జి శ్రీ సక్సేనా, ప్రిన్సిపల్ జిల్లా మునిసిఫ్ శ్రీ సి. ఎల్. నరసింహారావు, అడిషనల్ జిల్లా మునిసిఫ్ శ్రీ పి. బుచ్చిరాజు, సబ్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. వీరయ్యచౌదరి, ఒంగోలు డిప్యూటీ కలెక్టరు శ్రీ టి. రాజగోపాలాచారి ప్రభృతులు హాజరైనారు.

ఆనాటి కార్యక్రమాన్ని శ్రీ దాసరి వెంకటేశ్వర్లు ఘనంగా ఏర్పాటుచేశారు.

• • •

ఉద్యోగ విరమణజేసిన ఒంగోలు కళాశాల తెలుగు పండితుడు శ్రీ కారకుల మార్కండేయశర్మగారికి, కళాశాల అధ్యాపకవర్గం రూ 1,116 లు భక్తి గౌరవాలతో సమర్పించింది. శ్రీ శర్మగారు గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయవృత్తిలో వుండి, తాలూకా అంతటా వేలాది శిష్య

—కొరవ 9-వ పేజీలో

పంటల తెగుళ్లకు, చీడలకు
తక్కువఖర్చుతో అమోఘంగా పనిచేయు
నాగలి మార్కు
మందులను వాడండి.
బి హెచ్ సి 5% 10% 50%, డి. డి. టి 5%, 10% 50%
మరియు యెండ్రిన్ వగైరాలు.
తయారుచేయువారు:-
ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్సు (ప్ర) లిమిటెడ్
సోల్ ఏజంట్లు : ఆంధ్ర బోన్‌మిల్ కంపెని
స్టోన్‌హౌస్‌పేట (రేబాలవారివీధి) నెల్లూరు.
టెలిఫోన్ : : 67.

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## కాంగ్రెస్ అధ్యక్షుని రాక

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడారు ఏప్రిల్ 2 వతేది నెల్లూరు వస్తారని తెలుస్తున్నది. వారితోగూడా శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి గారలుగూడా వస్తారట.

## దూషించలేదట!

వింజమూరులో ఉదయగిరి బి.డి.ఓ.ను ప్రణాళికా మంత్రి దుర్భాష లాడిన సంఘటన శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. మంత్రిగారు అదిరంగా మాట్లాడలేదని, ఆనాటి సభాధ్యక్షుడుగా అధికారహోదాలో శ్రీ కోవి రామయ్యచౌదరి అందించారు. కాని బి. డి. ఓ. ను అమర్యాదకరంగా మాట్లాడింది బహిరంగ సభలోనని ఎవ్వరూ చెప్పలేదు; సభానంతరం వేదికవద్దనే నవేది శ్రీ చౌదరిగారు గమనించినట్లులేదు. దీనికి మంత్రిగారు ఏమి సమాధానం చెప్తారో తెలియదు. తిట్టడం యథార్థం కానప్పుడు తిట్టారని చెప్పుకోవడం ప్రతిష్ఠా? గౌరవమా?

సమితులకిచ్చే నిధులు దుర్వినియోగం చేయబడకుండా చూడాలని శ్రీ రామయ్య చౌదరి ప్రభుత్వాన్ని కోరారు. ఇది చాలా మంచి సూచన. కాని, ఉదయగిరి నిధుల దిగ్రాకాకకు పోవుటకు తనకిష్ట లేదని కినిసి, మంత్రిగారికి మొరపెట్టుకున్న రామయ్యచౌదరిగారు ఈ సూచన నెట్లా చేస్తారో వింతగా వున్నది. రాజకీయవాదులకు రెండు నాల్కలుంటాయంటారు. నిజమేగదా!

## ఉదయగిరి మీటింగు: ప్రభుత్వం స్టే

వింజమూరు సంఘటనపై, మంత్రిగారి ప్రవర్తనను అభిశంసించుటకు ఉదయగిరి సమితి సర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా గత 29 తేది ఏర్పాటుచేయబడడం, సంచాయతీరాజ్ శాఖ ఆ సమావేశం జరుగగూడదని తంతిద్వారా ఆదేశించడం, సమావేశం నిల్చిపోవడం జరిగింది. ఏమంటే స్థానిక నాయకుల ప్రమేయంపై ప్రభుత్వం ఈ చర్యతీసుకొని వుండవచ్చు. సమితి ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టదలచిన తీర్మానం ఎంత అసాధారణంగా వున్నదో, ప్రభుత్వచర్యగూడా అంత అసాధారణంగానే వున్నది.

సమితులపట్ల, వాటి నిర్వాహకులపట్ల రాజకీయవిరక్షణ కొనసాగితే ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా మారుటకు ఎంతోకాలంపట్టదు. పార్టీలెట్లాపోయినా, వ్యక్తులేమైనా దేశానికి ఆ దుస్థితి కలుగకుండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము.

## సత్యాగ్రహం : అరెస్టులు

ఇంతవరకు నెల్లూరు కలెక్టరాఫీసు ముందు జరుగుతుండిన కమ్యూనిస్టుల సత్యాగ్రహం 4 తేది నుండి తాలూకాఫీసు వద్దకు మారింది.

అట్లనే, సత్యాగ్రహానికి సంబంధించి నెల్లూరు ఉద్రిక్తత, ప్రస్తుతానికి కోవూరుకు బదలీ అయినట్లున్నది. అక్కడ 2 తేది నుండి సాగుతున్నది. 2 తేది శ్రీ రంతుల్లా (తురిమెర్ల), 3 తేది శ్రీ పులి రామకృష్ణయ్య (పొర్లపల్లి), 4 తేది శ్రీ ఇంతా రమణయ్య (కోవూరు), 5 తేది శ్రీ అక్కా వెంకటరెడ్డి (దామరమడుగు) నాయకత్వాన సత్యాగ్రహం జరిగింది. 4 తేది సత్యాగ్రహం చేసిన 20 మందిలో; శ్రీ ఇంతా రమణయ్య, శ్రీ ఒప్పేటి వెంకటసుబ్బారెడ్డి గారలతో సహా 12 మంది దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు గావింపబడి, రిమాండుకు పంపబడినట్లు తెలుస్తున్నది. ఈరోజు (6 తేది) కొంత ఉద్రిక్తత వుండవచ్చుననుకున్నారు గాని, ప్రశాంతంగానే జరిగిపోయిందట.

• • •

గూడూరు,పొదిలి, ఉదయగిరి మొదలౌ తిల్లోలో అన్నిచోట్ల సత్యాగ్రహం జరుగుతున్నది.

• • •

కావలిలో అరెస్టుగావింపబడిన వారిలో శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ గడ్డం కోటారెడ్డి తప్ప తక్కిన అందరూ విడుదల చేయబడినట్లు తెలుస్తున్నది.

## రాజ్యసభకు బలరామరెడ్డి ప్రయత్నం

రాజ్యసభ సభ్యత్వానికి శ్రీ దువ్వూరు బలరామరెడ్డిగారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఒకవార్త. కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం జరిగిపోయింది కాబట్టి, వీరుపోటీ చేయదలచుకుంటే స్వతంత్ర అభ్యర్థిగానే చేయవలసివుంటుంది. స్వతంత్రంగా పోటీ చేయడమంటే పలుకుబడిగలవారి అండ అవసరమవుతుంది. స్వతంత్రంగా పోటీ చేయుటకు వీరు పూనుకుంటారా? వీరికి అలాంటి అండయేదైనా లభిస్తుందా?

శ్రీ బలరామరెడ్డి కాంగ్రెస్ వాదులనే కాకుండా, స్వతంత్రపార్టీ-కమ్యూనిస్టుపార్టీ వారితోగూడా మంతనాలు సాగించారని తెలుస్తున్నది. కాంగ్రెస్ అభ్యర్థులు నలుగురుపోను; మిగిలివున్న రెండు స్థానాలలో ఒకటి కమ్యూనిస్టులు సంపాదించుకుంటారు; ఇక ఎవరు ప్రయత్నించినా మిగిలిన ఆ ఒక్కస్థానానికే! గతపర్యాయం ఆస్థానం శ్రీరఘునాథరెడ్డిగారికి వచ్చింది. అయితే శ్రీరఘునాథరెడ్డి ఉభయమ్మ్రులు కాబట్టి కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకుల సంపూర్ణ సహాయ సహకారాలుండినవి. ఇప్పుడు శ్రీ బలరామరెడ్డికి అంతటి సహాయం లభించే అవకాశముంటుందా? శ్రీ రఘునాథరెడ్డి శ్రీ బలరామరెడ్డి పక్షంగా ప్రయత్నిస్తున్నారంటారు. కాంగ్రెస్ మంత్రులెవరైనా ఆశీర్వదిస్తే తప్ప స్వతంత్రంగా నెగ్గడం సాధ్యమయ్యేదిగాదు.

## మిస్ మేరీనాయుడు

రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా మిస్ ఎం. ఎల్. మేరీనాయుడు సెలక్టుకాబడినారు. ఇలాంటి గౌరవంపొందిన ప్రథమ క్రైస్తవ మహిళ ఈమేనట.

మేరీనాయుడుగారి స్వస్థానం నెల్లూరు. శ్రీ కస్తూరిదేవి విద్యాలయం, సెంట్ జోసెఫ్స్ గరల్స్ హైస్కూల్లో హెడ్ మిస్ట్రెస్‌గా పనిచేసారు. నెల్లూరు మునిసిపల్ కౌన్సిలరుగా వ్యవహరించారు. వెంగళరావుతోగూడా కొంతకాలముండి, ప్రస్తుతము హైదరాబాదులో కాథలిక్ మ్యాల్సు మానేజరుగా వుంటున్నారు, మంచి భారవ, చురుకుదనం, సేవాశక్తి, వ్యక్తిత్వం, సౌజన్యతగల వ్యక్తి మిస్ మేరీనాయుడు. కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయింపబడడమంటే, రాజ్యసభకు ఎన్నికైపోయినట్లే భావించదగివుంటుంది. అందువల్ల ముందుగానే ఆమెకు మా అభినందనలు తెలియజేస్తున్నాము.

ఈనాడు రాజ్యసభకుపోయే మేరీనాయుడు ఇంకొకనాడు మంత్రిఅయినా ఆశ్చర్యముండదు. అంతటి శక్తిగలవ్యక్తి ఆమె. వయస్సుగూడా యాబయ్యేకాబట్టి సుదీర్ఘమైనభవిష్యత్తువుంటుంది.

నెల్లూరుజిల్లావాసియైన శ్రీ రఘునాథరెడ్డి (సంగం) ప్రస్తుతం రాజ్యసభసభ్యులుగావున్నారు. ఈమెఎన్నికైతే రెండవది అవుతుంది. శ్రీ దువ్వూరు బలరామరెడ్డిగారి ప్రయత్నాలుసఫలమైతే నెల్లూరుకుమూడవ రాజ్యసభసభ్యత్వం లభించేయోగంగూడా పట్టవచ్చు.

## మీనమ్మ హాస్టలు రజతోత్సవం

శ్రీమతి తిక్కవరపు మీనమ్మ హరిజన బాలికలహాస్టలు రజతోత్సవం ఏప్రిల్ 2 తేది జరుగనున్నది. శ్రీ నీలం సంజీవరెడ్డి, మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రభృత నాయకులు వస్తారట. ఈ ఉత్సవఆహ్వానాలుపంపుటకు వీలుగా హాస్టలు పూర్వ విద్యార్థినులు తమతమ అడ్రసులను వెంటనే తెలియజేయవలసిందిగా, కార్యదర్శిని శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మగారు కోరుతున్నారు.

## కృష్ణారెడ్డిగారి సూచన

మద్రాసు–హైదరాబాదుల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టాలని డాక్టరు ఎం. వి. కృష్ణారెడ్డిగారు శాసనమండలిలో కోరారు. ఇది చాల అవసరమైన విషయం. నెల్లూరువారికి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణమంటే యాతనగా వున్నది. డాక్టరు కృష్ణారెడ్డిగారివలె శాసనసభ్యులందరూ ఆందోళనచేస్తే, నెల్లూరు–చిత్తూరు మండల ప్రయాణీకులకు ప్రత్యేక సౌకర్యం లభించితీరుతుంది.

డాక్టరుగారికి నెల్లూరులో ఒకకాలు, హైదరాబాదులో ఒకకాలు పెట్టవలసివస్తూ, వ్యవధివుండడంలేదుగాని, లేకుంటే ఇలాంటి నిత్య ప్రజావసర విషయాలలో ఎక్కువకృషిజేసే ఆసక్తి గలవారు.

## కోర్టు తీర్పు

ఆత్మకూరు తాలూకా అన్నారిపాలెం పొన్నలూరు కేశవయ్యకు కొట్టారని గోడి పూడి కృష్ణయ్య, సీతారామయ్య, శ్రీరాములు, సుబ్బరామయ్య, రమణయ్య, కృష్ణయ్యలపై మోపబడిన నేరాన్ని విచారించి; 2,4 ముద్దాయిలకు ఆరేసిమాసాలు; 1, 3, 5, 6 ముద్దాయిలకు మూడేసినెలలు శిక్షలు విధిస్తూ, అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ కె. అప్పల నరసయ్య 4 తేది తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషనుకు శ్రీ కొండా రామచంద్రారెడ్డి; ముద్దాయిల పక్షంగా శ్రీ సి. శ్రీనివాసులు, శ్రీ ఎస్. రంగనాథం గారలు వాదించారు.

## స్వర్ణకారులు

జిల్లాపరిషత్తు స్వర్ణకారుల పునరావాస సహాయ ఉపసంఘానికి 1 తేది సెంట్రల్ బ్యాంకు భవనంలో, శ్రీ ఆనం వెంకటరెడ్డి – శ్రీ పేరూరు లక్ష్మణగుప్తగారల సాన్నిధ్యంలో, జరిగిన జిల్లా శిల్ప పారిశ్రామిక సంఘంవారు శ్రీ కె. మునుస్వామి ఆచారిని తమ ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారట.

నెల్లూరుపట్టణ స్వర్ణకారుల సంఘ అధ్వర్యాన, శ్రీ దువ్వూరు రామమూర్తిగారి అధ్యక్షతన 3 తేది ఒక సభ జరిగింది. శ్రీ దువ్వూరు కేశయ్య, శ్రీ ఎ. వీరాచారి గారలు స్వర్ణకారుల ఐకమత్యాన్ని ప్రబోధిస్తూ ఉపన్యసించారు. జిల్లాపరిషత్తు ఉపసంఘానికి శ్రీ దువ్వూరు రామమూర్తిని తీసుకోవలసిందిగా తీర్మానించబడిందట.

ప్రభుత్వసహాయం లభించేవరకు స్వర్ణకారులలో విభేదాలు పొడసూపుతున్నట్లున్నవి. వ్యక్తులతో, విభేదాలతో నిమిత్తం లేకుండా; దుస్థితిలోవుండి, సహాయానికి ఎవరుఅర్హులో వారికి సహాయంఅందించడం అవసరంలేని వారికి అది జరగకుండా జాగ్రత్తవహించడం తన్నిర్వాహకుల ధర్మం.

## వార్డుల విభజన

నెల్లూరు మునిసిపల్ వార్డుల విభజన వ్యవహారం చాలకాలంగా మునుగులో వుంటూ, మొన్న ఒక్కసారి కౌన్సిల్‌సమావేశంలో ప్రత్యక్షమైనది. గత 29 తేది ఛేర్మెన్ శ్రీ పేరూరు లక్ష్మణగుప్తగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ విషయం చర్చకువచ్చింది. శ్రీ కొళందవేలు ఈ చర్చను వాయిదా వేయాలన్నారు. శ్రీ అనంతరామయ్య వార్డుల విభజనకు ముగ్గురు కౌన్సిలర్లతో ఒక కమిటీని నియమించాలని తీర్మానం ప్రవేశపెట్టారు. వైస్ ఛేర్మెన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి ఆ కమిటీలో సభ్యులసంఖ్య ఛేర్మెన్‌తో కలసి మూడుగాగాని, ఐదుగాగాని వుండాలని సూచించారు. ఇది శ్రీ అనంతరామయ్య ప్రవేశపెట్టిన తీర్మానంకాబట్టి; శ్రీ ఎజ. కాంతారావు దానిని విడిగావ్యతిరేకించారు. వేలూరు సుబ్బరాయుడు ఈ వార్డుల విభజన వ్యవహారం ఇంతకాలం అపరిష్కృతంగా వుండడంలో తన అనుమానాలను వ్యక్తంజేసారు. కడకు ఛేర్మెన్ – వైస్ ఛేర్మెన్‌లు ఇరువురూ కలసి, కౌన్సిలర్ల అభిప్రాయాలు తెలిసికొని, కౌన్సిల్‌కు ఒక నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.

వార్డుల విభజన దొంగలు దొంగతే పూటుపడుకున్నట్లు ఎవరికి అనుకూలంగా వుండేట్లు వారు చేసుకోవడం గాకుండా; కౌన్సిల్ రాజకీయాలతో సంబంధంలేని నిష్పాక్షికమైన ఒక కమిటీ వీటిని పునర్విభజించడం, వారి సూచనలను కౌన్సిల్ ఆమోదించడం వుచితంగా వుంటుంది. దీనికి అందరూ ఎందుకంగీకరించగూడదు?

ఈసారి వార్డులు 24 నుండి 28కి; సభ్యత్వాలు 32 నుండి 36కు పెరుగుతవి.

## చేనేత సప్తాహం

నెల్లూరు జిల్లా చేనేత సహకారసంఘాల అధ్వర్యాన; తిరుపీదుల రామకృష్ణయ్య–వలమోలు గోపాలకృష్ణయ్య, తుమ్మలచర్ల గోపాలకృష్ణయ్య గారల పర్యవేక్షణలో, చేనేత సప్తాహోత్సవాలు 1 తేది నుండి బ్యాంకి ఆవరణంలో సందడిగా జరుగుతున్నవి. మొదటిరోజు సెంట్రల్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి పతాకావిష్కరణం జరుపగా, కలెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం గావించారు. శ్రీ ఒప్పేటి విశ్వనాథరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ పేరూరు లక్ష్మణగుప్త చేనేతవస్త్రప్రదర్శనశాలలను తెరచారు. సాయంకాలం జరిగిన సభలో ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి ప్రభృతులు వుపన్యసించారు.

కొనేవారికి నేతగుడ్డలు, ప్రత్యేకమైన తగ్గింపు. ఈ చేనేత ప్రదర్శనశాల చుట్టూ ఒక్కసారి తిరిగిరండి.

## స్వర్గీయ హనుమంతరావు

స్వర్గీయ మన్నేపల్లి హనుమంతరావు గారి మరణానికి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ క్రింది సానుభూతి సందేశం పంపారు–

"పాతమిత్రుడు శ్రీ మన్నేపల్లి హనుమంతరావు మనకిక లేడని పత్రికలలోచూచి చింతించాను.హనుమంతరావు మంచి స్నేహితుడు,చిత్తశుద్ధిగల కాంగ్రెస్ సేవకుడు. కాంగ్రెస్‌సంఘాలంటే ఎవ్వరికీపట్టని రోజులలో కార్యదర్శిగా, అధ్యక్షుడుగా కాంగ్రెస్‌కార్యాలయాన్ని కనిపెట్టుకొనివుండి, సంస్థకార్యకలాపాలు నిర్వర్తించారు. వారు మన వుత్తమ సేవకులలో ఒకరు. వారి కుటుంబానికి నాగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను."

• • •

నెల్లూరు మునిసిపల్‌కౌన్సిల్ 29 తేది సమావేశంలో శ్రీ హనుమంతరావు మరణానికిచింతిస్తూ, వారికుటుంబానికి సానుభూతితెల్పుతూ తీర్మానించింది.

• • •

శ్రీ కనపర్తి వెంకటరమణయ్య చారిటీస్ ధర్మకర్తలు శ్రీ ఒప్పేటి విశ్వనాథరావు అధ్యక్షతన సమావేశమై సానుభూతి తీర్మానాన్ని చేశారు.

## డాక్టరు సలాం మరణం

●

నెల్లూరు మునిసిపల్ కౌన్సిలరు శ్రీ ఎం. ఏ. సలాంగారు 4 తేది రాత్రి 10 గంటలకు మరణించారు. వారు కొంతకాలంగా జబ్బుగావుండినారు. వారి వయస్సు 64 సంవత్సరాలు. భార్య, నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు కలరు.

డాక్టరు సలాం దాదాపు 35 సంవత్సరాలనుండి ప్రజాసేవారంగంలో అగ్రగామిగా వున్న వ్యక్తి. 1930 నుండి నెల్లూరు మునిసిపల్ కౌన్సిలరుగా అవిచ్ఛిన్నంగా వుంటున్నారు. 1937లో ముస్లిం ప్రత్యేక స్థానానికి మద్రాసు శాసనసభ్యులుగా ఎన్నికైనారు. పదేళ్ల జిల్లాబోర్డు సభ్యులుగా వుండినారు. మద్రాసు సెనేట్ సభ్యుడుగా, రోడ్డు ట్రాఫిక్ బోర్డు సభ్యుడుగా, ముస్లిం అంజుమాన్ అధ్యక్షుడుగా, జిల్లా ఎడ్యుకేషనల్ కౌన్సిల్ వుపాధ్యక్షుడుగాగూడా వ్యవహరించారు. నిరాడంబరులు.

శ్రీ సలాం ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక. వారి కుటుంబానికి మా సానుభూతి.

## వాల్మీకి-కాళిదాస జయన్తి

వేదసంస్కృతకళాశాల ఉభయభాషా సేవకసమితి అధ్వర్యాన వాల్మీకి – కాళిదాసజయంతులు జరిగాయి. ఈ సంయుక్త సభకు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు అధ్యక్షతవహించారు. శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి వాల్మీకిరామాయణాన్నిగూర్చి, శ్రీ పోలూరు హనుమజ్జానకీ రామశర్మ కాళిదాసు కావ్యాలనుగూర్చి విపులంగా వుపన్యసించారు. బహుమతుల ప్రదానంతో, ప్రిన్సిపాల్ శ్రీ ఉదాలి సుబ్బరామశాస్త్రిగారి ధన్యవాదములతో సభ పరిసమాప్తమైనది.

సంస్కృతకళాశాలను పునరుజ్జీవింపచేయాలని శ్రీ రామరెడ్డిగారు సూచించారు. సంస్కృతభాషాభిమానులు ఈ సత్కార్యానికి పూనుకుంటే, పేదరికంలోవున్న ఈ గొప్పసంస్థ, జవసత్వాలనుపుంజుకొని, ఎనలేని భాషాసేవచేయగలుగుతుంది.

## నెల్లూరు హైదరాబాద్ బస్

నెల్లూరునుండి హైదరాబాదుకు, హైదరాబాదునుండి నెల్లూరుకు నేరుగా ఒంగోలు – నరసారావుపేట – నాగార్జునసాగర్‌లమీదుగా ఈ 10 తేదినుండి రోడ్డు రవాణా సంస్థ రాత్రిఎక్స్‌ప్రెస్ బస్‌సర్వీస్ ప్రారంభిస్తున్నది. రాత్రి 9 గంటలకు హైదరాబాదులో బయలుదేరి, మరురోజు ఉదయం 9–30 గంటలకు నెల్లూరు చేరుతుంది. అట్లనే నెల్లూరులో సా. 4–30 కు బయలుదేరేబస్సు, మరువుదయం 5–15 గంటలకు హైదరాబాదు చేరుతుంది.

రాత్రుళ్లు నిలువునా కూర్చోనే ఓపికుంటే, నెల్లూరు హైదరాబాదు ప్రయాణీకులకు రైలుకంటే ఇదే సౌకర్యం.

—తరువాత 7 వ పేజీలో


## ఇల్లు అమ్మకం

నెల్లూరుటవును దావీదు పేటలో 21/347 నెంబరుగల మిద్దెయిల్లు విక్రయించబడును. అన్ని వసతులు గలవు.

–: వివరాలకు :–

యం. రామారావు.

(అదే యింట్లో).

# గూడూరు విశేషాలు

మా విలేఖరి

## శ్రీ వేదాంతం శర్మకు "పర్సు" బహూకరణ

శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మగారి సహాయార్థం కూచిపూడి శ్రీ వెంకట్రామ నాట్యమండలివారు 1 తేది రాత్రి "ఉషా పరిణయం" నృత్యనాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఇందులో శ్రీ సత్యనారాయణశర్మగారి 'ఉష' పాత్ర ప్రేక్షకులను ముగ్ధులనుజేసింది. "కలగన్నవట్టు ప్రియే దారుణితే ప్రియే" అనే అష్టపదిని అర గంటసేపు అభినయిస్తుంటే ప్రేక్షకులు చిత్రప్రతిమలైనారంటే నమ్మండి. "...శశకోటి మన్మధాకారా" అన్న శబ్దనృత్యాభినయము, "మధురానగరిలో..." అను నృత్యగీతిక, సత్యభామ విరహము... శర్మగారి ఆ నటనా నన్ని వేశాలు మధురంగా, మనోజ్ఞంగా, అపూర్వంగా, అనన్యంగావుండి, ప్రేక్షకులను రసాబ్ధిలో ముంచెత్తినవి.

నాటకం మధ్యలో "సుందరమహల్" అధిపతి శ్రీ మల్లెమాల సుందరరామరెడ్డి కూచిపూడి నృత్యకళా విశిష్టతను గూర్చి, శ్రీ శర్మగారి అసమాన ప్రతిభావిశేషములను గూర్చి వేనోళ్ల కొనియాడారు. పిమ్మట, మునిసిపల్ ఛేర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు రూ 3716 లు గల పర్సును శ్రీ సత్యనారాయణశర్మగారికి బహూకరిస్తూ, ఈ కృషికి సహకరించిన దాతలకు, తనహాలును ప్రదర్శనానికి ఉచితంగా యిచ్చిన 'సుందరమహల్' శ్రీ మల్లెమాల సుందరరామరెడ్డికి ధన్యవాదములు చెప్పారు. శ్రీ అనపల్లి సుబ్బరామరెడ్డిగారు గూడా ప్రసంగించారు.

శ్రీ శర్మ కృతజ్ఞత వెల్లడిస్తూ, తనకు బహూకరింపబడినపర్సు తన కళాభివృద్ధికి ఎంతో దోహదమీయగలదని వెలిబుచ్చారు.

## సూళ్లూరుపేటలో వ్యాగన్ అగ్నిప్రమాదం

గత 27 తేది చెన్నపట్న మద్రాసుకు పోతున్న పార్సిల్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక గూడ్సువ్యాగన్ అగ్నిప్రమాదానికి గురికాగా, అది సూళ్ళూరుపేట స్టేషన్ లో వదలివేయబడిందని; గూడూరు అగ్నిమాపకదళంవారు శ్రీ ఎన్. పి. ఖాన్‌గారి ఆధ్వర్యాన వరుగెత్తి ఆర్పినారని తెలుస్తున్నది. ఆ వ్యాగన్‌లోవుండిన 103 డ్రావ కంపీసాలు, చేపలు, పూలు, రంగులు తదితర వస్తువులన్నీ కాలిపోయాయని తెలుస్తున్నది. నష్టమైన సామానువిలువ రూ. 15,000 లు వుంటుందని అధికార అంచనా. నష్టం 40 వేలకు తక్కువ కాదని వదంతులు. వ్యాగన్ కాలిపోవడంవల్ల రైల్వేశాఖకుగూడా 10 వేలు నష్టమట.

## సంస్కృతి సమ్మేళనం

శ్రీ డి. రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో, దశమ వార్షికోత్సవాలను, నాటక నాటిక బహుమాన ప్రదానముల పోటీలను బాగా మొదటివారంలో జరుప వలసినట్లు తీర్మానించబడింది. దరఖాస్తులు ఏప్రెల్ 10 తేదీలోగా చేరాలట.

## పి. ఆర్. క్లబ్

శ్రీ పెళ్లకూరి రామరెడ్డి క్లబ్ (సంవత్సరాని కొకరోజైనా పూర్తి పేరుతో పిలుస్తాం!) వార్షికోత్సవం శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ బి. కృష్ణారెడ్డి నివేదిక సమర్పించారు. క్రొత్త సంవత్సరానికి శ్రీ కోటారెడ్డిగారే అధ్యక్షులుగ; శ్రీ బి. బి. కృష్ణారెడ్డి కార్యదర్శిగ; శ్రీపూడి వీరరాఘవయ్య కోశాధికారిగ; శ్రీయుతులు నెలబల్లి సుబ్బారెడ్డి, ఎస్. బి. రత్నం, టి. కె. రెడ్డి, పసుపులేటి వెంకటసుబ్బయ్య, ఎల్. బల రామయ్య, నన్నపరెడ్డి కోదండరామరెడ్డి, కె. గోపాల కృష్ణారెడ్డిగారలు సభ్యులుగా నిర్వాహక వర్గం ఎన్నుకోబడింది.

టెన్నిస్ డబుల్సు, టెన్నిస్ సింగిల్సు, కాంట్రాక్టుబ్రిడ్జి పోటీలలో గెలుపొందిన-వరుసగా- పి.బాబూరావు, మదనగోపాల్ (మెక్లీన్సుక్లబ్-నెల్లూరు); టి. శంకర రెడ్డి (పి. ఆర్. క్లబ్-గూడూరు); వి. యస్. కస్వార్, బొల్ల భాస్కరరెడ్డి (కాస్మాపాలిటన్‌క్లబ్) గారలకు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి బహుమతులు ప్రదానం గావించారు.

# శివారెడ్డి పద్యాలు

### కోవూర్లో సత్యాగ్రహం

క్రొత్తక్రొత్తవ్యాధి కోవూరుకచ్చేరి
గేటుకాడ రోడ్డా పీకమేసి
ఆపములేస్తవుంది కపటవన్యాసమ్ము
బూటకమ్ము లైన నాటకమ్ము.

### మాష్టర్ల జీతాలు

పెరిగినాయిస్కేళ్లు పెంచింది జీతాలు
ఆంధ్రగవర్నమెంటు ౘైబో ఆరో
అంతమటుకుటాలు అక్కాశయేనాడు
పనికిరాదు వుంటె పైకిరాదు.

అప్పాపెట్టబట్ట అంగబాయనకింక
కుదవపెట్టబట్ట కుండబొచ్చ
గాజుపూస, మంత్రి రాజుజేసినమేలు
తరతరాలుమేము మరచిపోము.

నెలనెల వదిరూపాయలు
నిలువజేసియుండుతాము నెక్స్ట్‌యరికి
బలవంతులమైపోతాం
తలదంతాం లాటియర్ల తరుగేముండీ.

అలవిగాన్నిపేమ అయ్యోరులంజేసె
మొట్టమొదటనుండి మొండితక్తి
కనికరిస్తె 'రాజు' కావాలనమకుంటె
కంటినిండజూస్తె కనకవర్షం.

ఇంతమటుకుటాలు యికబల్ల జీతాలు
కూడుగుడ్డకింక కొరతలేదు
పెత్తనంలో మాకు పెద్దనిప్పించండి
అంత్యదశలో యివ్వదవసరంల.

### కోవూరు సమితి

శ్రీనివాసరెడ్డి జేజేటిబిందిచ్చె
సత్కరించె సమితి స్థాపనెల్ల
కళ్ళుగప్పి వెండికప్పుగొ క్కెకాడు
పారితోషికంగ వారణయ్య.

ENQUIRIES SOLICITED
CHANDA PAINTS OF
M/s. South Indian Export Co., Ltd.,
Machinery Paints and Chemicals Ltd.;
ARMSTRONG SMITH CO., LTD.,
Engineering Materials
S. V. TRADERS,
17/195, Trunk Road (Up Stairs) Near Pogathota Post Office,
NELLORE.

# బియ్యం బస్తాలు; కరెన్సీ దగ్ధం!

గుడివాడనుండి కళ్ళికోటకు రవాణా అవుతుండిన 22 వ్యాగన్ల (వ్యాగన్‌కు 800 బస్తాలు) బియ్యపు బియ్యంలో; ఇంజనుకు ఆనుకొని వుండిన మూడు వ్యాగన్లలోని 200 బస్తాలు కాలిపోయినట్లు; ఆ వ్యాగన్లతో ప్రయాణం చేస్తుండిన వారికి సంబంధించిన మూడురూపాయల కరెన్సీ నోట్లు 300 గూడా దగ్ధమైపోయినట్లు, మూడు రూపాయల నోట్లకుమాత్రం నంబర్లున్నట్లు; 700 రూపాయల విలువగల కరెన్సీమాత్రం పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తున్నది. ఈప్రమాదం ఈరోజు మధ్యాహ్నం నెల్లూరు స్టేషన్‌లో కనుగొనబడి, ఆ 3 వ్యాగన్లు వేరుచేయబడి శ్రీ మనోహరం నాయకత్వాన అగ్నిమాపకదళం, సహాయంతో ఆర్పివేయబడినట్లు తెలుస్తున్నది. ఓపెన్ వ్యాగన్లు కావట్టి ఇంజనునుండి నిప్పురవ్వపడి, ముందు టార్పాలిన్‌లుకాలి, తర్వాత బస్తాలు అంటుకున్నవని తెలుస్తున్నది. ఈ బియ్యం గుడివాడకు చెందిన రామశేషారెడ్డి రైసుమిల్లువారివట. నష్టం 11, 12 వేలు వుంటుందని అంచనా.

# నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

## మహిళాసభ

శ్రీ సుదర్శనమ్మ మహిళాసభ 34 వ వార్షికోత్సవం 7-3-64 తేది సా. 6 గంటలకు జరుగుతుందని; నాటిక నృత్యసంగీత తదితర కార్యక్రమాలున్నవని, పర్యవేక్షమని కార్యదర్శిని శ్రీమతి రేబాల దమయంతీదేవి ఆహ్వానిస్తున్నారు. ప్రవేశం. ఫ్రీలకే.

## నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు సుమారు

| | |
|---|---|
| 8½ క్వింటాల్సు (1 పుట్టి) | 470–00 |
| కొత్తవి ,, | 340–00 |
| జి. బి. (క్రొత్తవి) | 360–00 |
| కేసర్లు | 295 00 |
| ఈశ్వర్లు | 280–00 |
| పాత మొలగొలుకులు బియ్యం | |
| 72 కి. గ్రా. (69 సేర్లు) | 64–00 |
| క్రొత్తవి | 48–00 |

## నీటిమట్టం

| | |
|---|---|
| సంగం ఆనకట్ట | మట్టం |
| నెల్లూరు ఆనకట్టక్రింద | 4. 0 అ. |
| నెల్లూరు చెరువు | 15. 6 అ. |
| కలిగిరి రిజర్వాయర్ | 20. 0 అ. |
| సర్వేపల్లి | 8.67 అ. |

## తణుకు డి॥ ము॥ కోర్టులో

S. C. 41 of 62 E P. 183 of 62

పెనుగొండ గంగమ్మ—వాది (డి. హో.)

పులిమంతుల వెంకన్న వగయిరా —ప్రతివాదులు (జె. డి.)

పై నెంబరు వారంటు గ్రంథంలో వాది డి. హో. ఇ. పి షెడ్యూలు దాఖలా ఆస్తులను 23–3–64 తేది 11 గంటలు లగాయతు పైకోర్టువారియెదుట వేలం వేయబడును.

షెడ్యూలు:- పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకా నిడదవోలు సబ్ డి. యిలాకా పెండ్యాల గ్రామం తాలూకు ప్రతివాదుల తాలూకు వేలంకాబడు నివేశనస్థలం పెంకిటి యింటికి హద్దులు:- [తూ] కల్లా వెంకన్న, పులిమంతుల నారాయుడు యింటి దొడ్డిగోడ [ప] మంకర వెంకన్న [ఉ] గొల్లపల్లి శీతారామశాస్త్రిగారిభూమి [ద] రాజవీధి. యీ హద్దుల మధ్యనున్నమైన నివేశన స్థలం యిందులోని పెంకుటియిల్లు తల్పులు,ద్వారబంధములు పైకప్పుతోసహా.

యస్. శ్రీనివాసాచారి, అడ్వకేటు.

చంద్రభవన్

నెల్లూరు



30 సంవత్సరములుగా నెల్లూరులో అందరి మన్నన పొందుతూ యున్న నిలకడగల కాఫీ భోజనహోటల్

## బందరు డి॥ ము॥ కోర్టులో

O.S 309 of 52. E.P. 302 of 61.

కంతేటి రామయ్య ... — వాది.

(1) గుడివాడ నారాయణరావు (2) యీ. పాండురంగారావుఅనే వెంకటవేణుపాండు రంగారావు వగైరాలు —ప్రతివాదులు.

యీ దిగువ షెడ్యూలు దాఖలా 1, 2 ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి పై కోర్టువారివల్ల 23–3–64 తేదిన వేలము వేయబడును.

కృష్ణా డి॥ బందరు సబురిజిస్ట్రారువారి గిలాకా, బందరు రామానాయుడు పేటలో 15-వ వార్డులో యున్నటువంటిన్ని, 2-వ ప్రతివాదికి సంపూర్ణహక్కులు కలిగి యున్నటువంటిన్ని, యీ తనఖా దాఖలుకింద వేలము కాబడినటువంటిన్ని దాబాయిల్లు, స్థలముకు హద్దులు:- 1-వప్రతికి హద్దులు: [తూ] గంగానమ్మ గుడిముందురోడ్డు [ద] A మార్కు వాటాలోని 1-వప్రతి [ప] ఇందులో 2-వప్రతి [ఉ] B మార్కు వాటా యొక్క 1-వప్రతి. యీ హద్దుల మధ్య చతురం అడుగులు 360 స్థలము.

2-వ ప్రతికి హద్దులు:- [తూ] C మార్కులో 1-వప్రతి [ద] A మార్కు 2-వ ప్రతిన్ని, అందలి 3-వప్రతి కొంతయున్ను [ప] జగ్గాబత్తుల సుబ్రహ్మణ్యంగారు [ఉ] B మార్కు వాటాలు విలువ ప్రతి యీ హద్దులమధ్య చతురం అ. 1512, అ. 11 స్థలము.

3-వప్రతికి హద్దులు.- [తూ] A మార్కు 2-వప్రతి [ద] నందువారి [ప] జగ్గాబత్తుల సుబ్రహ్మణ్యం [ఉ] అందలి 2-వప్రతి హద్దులమధ్య చతురం అ. 189 లు స్థలం. వెరశి: C వాటామొత్తం 2061 అడుగులు. అందలి కట్టడములతో సహా.

—కోర్టువారిపాట రూ. 8000/- లు

N. B:- తనఖా షెడ్యూలుతో A B వాటాలు బందరు సబుకోర్టులో O.S. 40/65 దాఖలా వేలంకాబడిమొదటి తాకట్టుదారుకి తీరిపోయివున్నది.

ఇ. పి. దాఖలా కనబడే 2-వ యింటి యీ నెంబరు తనఖా డిక్రీ అయివున్నది.

ఇ. పి. దాఖలా 3-వ యుల్లటి తనఖా దస్తావేజు లోబడనవసరంలేదు.

—యస్. యం. ప్రసాద్—అడ్వకేటు.

## కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. 403 of 62 I. A. 409 of 63

చతుర్వేదుల వెంకటకృష్ణనరసింహమూర్తి మైII గాII చతుర్వేదుల సత్యగోపాలకృష్ణ మూర్తి —పిటీషనరు

6 షేక్ కాజాసాహెబు అనువారికి — రెస్పాండెంటు

యీ నెంబర్లు చనిపోయిన 1-వ వారికి వార్సుగా అంగీకరించమని పిటీషనరు పిటీషను పెట్టియున్నందున సిటుగల ఆక్షేపణలు తెల్పుకొనుటకున్నూ, దావాలో సిటుగల ఆక్షేపణలు తెలపుకొనుటకున్ను కోర్టువారు 28–3–64 తేది వాయిదా వేసినారు. కనుక వాయిదారోజున పగలు 10 లకు పైకోర్టులో హాజరయి తెలుపుకోవలసినది.

యం. బాలసుబ్రహ్మణ్యం,
వాది అడ్వకేటు.

'బారాబతి రాఫిల్'

7-వ డ్రా

1–3–64 తేదిన సంక్షిప్త ఫలితములు

మొదటి ప్రైజు రూ. 1,10,000 లు
T. No. MT 1134 ఉత్తరప్రదేశ్

3 రెండవ ప్రైజులు 1-కి
రూ. 27,500 చొప్పున
LC 6766 నాడియా (W. B.)
PK. 1112 అస్సాం
2HP 3911 వేలూరు (N. A)

3 మూడవ ప్రైజులు 1-కి
రూ. 13,750 చొప్పున
KQ 1078 బెంగళూరు
WQ 8693 ఒరిస్సా
2DG 4505 కలకత్తా

మరు అవకాశము NEXT EVENT

"బారాబతి రాఫిల్"

8-వ డ్రా తేది 12–7–64.

టిక్కెట్టు రు. 1–00

డిస్ట్రిబ్యూటరు:-

N V. ఆచారి,

బోడిగాహోలు ఎదురు, నెల్లూరు.

# నోటీసు

కంపెనీ ఆక్టు 1956 సెక్షను 493 అనుసరించి

శ్రీ వెంకటేశ్వరా యూనియన్ చిట్‌ఫండు లిమిటెడ్,

బృందావనం – నెల్లూరు.

4–3–1964 తేదిన కంపెనీ రిజిష్టర్డు ఆఫీసులో జరిగిన సర్వసభ్య సమావేశములో ఆమోదింపబడిన ప్రత్యేక తీర్మానముల నెం. 275, 277, 278, 279 ప్రకారము 4–3–1964 తేది నుండి కంపెనీని వాలెంటరీ లిక్విడేషను చేసినందునయున్నూ ఆ తేదినుండి శ్రీ చినం వెంకటేశ్వర్లు, తండ్రి కొండయ్య, అశోకనగర్, మూస్లాపాహెబుపేట, నెల్లూరు. వారిని వాలెంటరీ లిక్విడేటరుగా అప్పాయింటుమెంటుచేయబడినందున యికముందు కంపెనీతో జరుపు పుత్తర ప్రత్యుత్తరములు, లావాదేవీలు వారితో జరుపవలయునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

— విస్సా పెద్దయ్య,
మేనేజింగ డైరెక్టరు,
నెల్లూరు, 4–3–1964.

## ధర్మవరం డి॥ ము॥ కోర్టులో

O.S. 186 of 62. E.P. 180 of 63

మంత్రాల నారాయణప్ప S/o వెంకటశామి, సింగిరివాండ్లపల్లి, H. O. తవలం, కదిరి తాలూకా ... —వాది.

భూక్యా రామచంద్రానాయక్ S/o లక్ష్మినాయక్ - పూరేగానితాండం, తవలం మజరా - కదిరితాలూకా —ప్రతివాది.

వాదిపరం మూలం యిస్తిహారు:-

పై నెంబరులో డిక్రీదారుకుగాను వాది ప్రతివాదియొక్క యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థావరాస్తులు వేలంవరకు కోరినాడు. వేలం వాయిదా 30–3–64 తేదిన.సవాలు దార్లు ఆదినం హాజరై సవాలుపాడవచ్చును.

షెడ్యూలు:- అనంతపురం రి. డి. తనకల్లు సబ్ డి. కదిరి తా॥ తవలం గ్రామం పొలములో:-

స. ను. 1279/3, 0-29, 0- 1-0, 1/ 6
,, 1275, 5-23, 1-15-0, 1/27
,, 1281, 23-91, 6- 0-0, 1/18

—ఎ సుబ్బరావు - వాదిఅడ్వకేటు.

లివర్ వ్యాధి ప్రమాదమునుండి
ఇతనిని కాపాడండి
ఇందుకు తగిన చికిత్స



# జమ్మివారి లివర్‌క్యూర్

బిడ్డల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము
జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాసు-1.
బ్రాంచీలు: బెంగుళూరు-2: కుంభకోణం;
తిరుచిరాపల్లి-2; విజయవాడ-3; విజయనగరం-2. IV/15/5 T8


## మదనపల్లె డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 198 of 1963, E. P. No. 789 of 1963.

ఆర్. వెంకటరమణ ... .... —వాది.

కె. ఖాసింసాహెబు ... ... —ప్రతివాది

వేలం ప్రకటన:- పై నెంబరులో వాది, ప్రతివాదిపైన పొందియుండే డిక్రీలాకీ సవాలు కొరకు ప్రతివాది తాలూకు పై దస్తాలు దాఖలా స్థిరాస్తిని వేలమునకు కోరియుండగా పై కోర్టువారు 24-3-64 తేదిన వేలము జరుపుటకు వాయిదా వేసినారు. సదరు తేదిన సవాలుదార్లు పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై సవాలు పాడుకోవచ్చును.

షెడ్యూలు:- చిత్తూరు డి॥ మదనపల్లె సబ్ డి॥ మదనపల్లె తాలూకా, అంగళ్ళు గ్రామము దాఖలా జమీనులు:-

| | | |
|---|---|---|
| ( 1) నర్సాయకుమ్మీ డి. | నె. 114- 5 రు, యు 0—22 ట్లు | |
| ( 2) డిటో | నె. 114- 12 రు, యు 0—61 ట్లు | |
| ( 3) డిటో | నె. 114- 34 రు, యు 0—07 ట్లు | |
| ( 4) డిటో | నె. 526- 2 రు, యు 0—12 ట్లు | |
| ( 5) డిటో | నె. 526- 16 రు, యు 0—62 ట్లు | |
| ( 6) డిటో | నె. 526- 51 రు, యు 0—71 ట్లు | |
| ( 7) డిటో | నె. 526- 67 రు, యు 0—86 ట్లు | |
| ( 8) నర్సాయ తరి | నె. 507- 21 రు, యు 0—19 ట్లు | పూరా |
| ( 9) డిటో | నె. 507- 30 రు, యు 0—80 ట్లు | 3-21 |
| (10) డిటో | నె. 507- 44 రు, యు 0—10 ట్లు | |
| (11) డిటో | నె. 507- 71 రు, యు 0—06 ట్లు | కుమ్మీ |
| (12) డిటో | నె. 507- 84 రు, యు 0—04 ట్లు | 1-24 |
| (13) డిటో | నె. 507-121 రు, యు 0—03 ట్లు | |
| (14) డిటో | నె. 507-126 రు, యు 0—03 ట్లు | తరి |
| (15) డిటో | నె. 507-132 రు, యు 0—02 ట్లు | |
| (16) డిటో | నె. 507-148 రు, యు 0—38 ట్లు | |
| (17) డిటో | నె. 507-157 రు, యు 0—11 ట్లు | |
| (18) డిటో | నె. 507-174 రు, యు 0—02 ట్లు | |
| (19) డిటో | నె. 507-177 రు, యు 0—04 ట్లు | |
| (20) డిటో | నె. 507-183 రు, యు 0—08 ట్లు | |
| (21) డిటో | నె. 507-214 రు, యు 0—06 ట్లు | |
| (22) నర్సాయ కుమ్మీ | నె. 114- 32 రు, యు 0 18 ట్లు | |
| (23) డిటో | నె. 526- 8 రు, యు 0—37 ట్లు | |
| (24) డిటో | నె. 526- 23 రు, యు 0—19 ట్లు | |
| (25) డిటో | నె. 526- 25 రు, యు 0—66 ట్లు | |
| (26) డిటో | నె. 526- 43 రు, యు 0—10 ట్లు | ½ భాగం |
| (27) నర్సాయ తరి | నె. 507- 20 రు, యు 0—08 ట్లు | సంపూర్ణం |
| (28) డిటో | నె. 507- 23 రు, యు 0—12 ట్లు | 0-75 |
| (29) డిటో | నె. 507- 39 రు, యు 0—02 ట్లు | |
| (30) డిటో | నె. 507- 54 రు, యు 0—05 ట్లు | కుమ్మీ |
| (31) డిటో | నె. 507- 78 రు, యు 0—01 ట్లు | |
| (32) డిటో | నె. 507-125 రు, యు 0—03 ట్లు | 0-21½ |
| (33) డిటో | నె. 507 141 రు, యు 0—03 ట్లు | తరి |
| (34) డిటో | నె. 507-144 రు, యు 0—02 ట్లు | |
| (35) డిటో | నె. 507-168 రు, యు 0—01 ట్లు | |
| (36) డిటో | నె. 507-170 రు, యు 0—04 ట్లు | |
| (37) డిటో | నె. 507-211 రు, యు 0—02 ట్లు | |
| (38) డిటో | నె. 526- 78 రు, యు 1—82 ట్లు | 3/23 భాగ |
| (39) డిటో | నె. 527 — రు, యు 11—60 ట్లు | ము సంపూ |
| (40) డిటో | నె. 507-242 రు, యు 0—08 ట్లు | |
| (41) నర్సాయకుమ్మీ | నె. 507-116 రు, యు 1—84 ట్లు | ర్ణం 2-01¾ |
| (42) డిటో | నె. 507-241 రు, యు 0—21 ట్లు | కుమ్మీ |
| (43) నర్సాయ తరి | నె. 507- 3 రు, యు 0—18 ట్లు | |
| (44) డిటో | నె. 507- 31 రు, యు 0—29 ట్లు | 0-15¼ |
| (45) డిటో | నె. 507-199 రు, యు 0—63 ట్లు | తరి |
| (46) ఇనాం కుమ్మీ | నె. 120 — రు, యు 7—13 ట్లు | 1/7 భాగం సంపూర్ణం |
| (47) నర్సాయ తరి | నె. 538 — రు, యు 0—52 ట్లు | |
| (48) నర్సాయ కుమ్మీ | నె. 654 — రు, యు 4—81 ట్లు | ¼ భాగం సంపూర్ణం |

పై జమీనులలో వుండు నానాజాతి ఫలవృక్షములలో, బావులలో, నీటి కాలువలలో, కట్టడములలో పై భాగాలు ప్రకారం సంపూర్ణము.

—యస్. హసన్‌ఆలీషా - వాదివకీలు.

చిత్రమైన మనస్తత్వాలు

# మనిషి, మమతా; స్నేహం, సంఘం అన్నీ రూపాయల్లోనే!

## ఆ దురదృష్టం వారిదా? మనదా?

ఈమధ్య నా స్నేహితురాలొకామె తన చెల్లి నెల్లూరు వస్తూంటే ఒక చిన్న బుట్టనిండుగా అరవిచ్చినవి, విచ్చీవిచ్చనివి తెల్ల రోజాలు, ఎర్రరోజాలు, పసుపురోజాలు కలిపి అందంగా అమర్చి పంపినది. అఅమ్మాయి వాటిని ఎంతో జాగ్రత్తగా (నలుగకుండా వాడకుండా ఎంత శ్రమపడినదో) నెల్లూరులో దిగగానే నేరుగా నాదగ్గరకువచ్చి బుట్టను ఇచ్చి తరువాత తన స్నేహితురాలి ఇంటికెళ్ళినది. ఆ బుట్టలో ఆ పూలు ఎంత కళాత్మకముగ అమర్చినది. వాటిలో నుండి వచ్చేసువాసన ఆమె స్నేహ మాధుర్యమును చాటుచున్నది. వాటి మధ్యలో ఒకచిన్న చీటీ. దానిలో "ఈ రోజాపువ్వులు చూస్తే నువ్వు జ్ఞాపకంవస్తావు మిత్రమా. ఈ కానుక నీ మనస్సును ఆనందంతో నింపుతుందని నాకుతెలుసు." అని వ్రాసినది. అదిచూడగానే ఎంత సంతోషమేసిందో చెప్పలేను. అలా నేను జ్ఞాపకంరావటం గర్వకారణమనిపించింది. ఆపువ్వులను ఆప్యాయంగా హృదయానికి హత్తుకున్నాను.

"ఏమిటండీ ఆ తన్మయత్వం. పువ్వుల చూచి పరవసించు చున్నారు. మీ దొడ్లో పూసినవేకదూ?" అంటూ మా ప్రక్కఇంట్లోని లలిత చదువుకున్నది. సంస్కారముకలది. మంచి స్నేహపాత్రురాలు. కాని ప్రతివస్తువూన్నీ అఖరుకు స్నేహాన్నికూడా రూపాయల్లో విలువ కడుతుంది. స్నేహమాధుర్యం కనబడదు. ఈలాంటివారిని చూస్తే కోపం, అసహ్యం, ఒక్కొక్కమారు జాలి కలుగుతుంది కూడాను. ఎందుకంటారా వీరికి మామూలు మానవత్వంలోవున్న మాధుర్యము, మార్దవము యొక్క విలువ అర్థంకాక అన్నీ డబ్బు విలువలలో చూడటమే. ఈలాంటివారు అలాంటి భావనతో సుఖపడగలరేమో కాని స్నేహితులను, తనతోటివారిని సుఖపడనివ్వరు.

మాకు తెలిసిన ఒకామెవుంది. డబ్బు కలవారేను. ఆమె ఏది ధరించినా, భుజించినా, ఏదికొన్నా విలువనుబట్టే చేస్తుంది. ఆచీర తనకు బావుంటుందా? అది తనకు అవసరమా? అని ఆలోచించదు. ఏది ఖరీదు ఎక్కువైతే అది చాలాగొప్ప. పడుకొనేందుకువాడే బెడ్‌షీట్ మొదలు తాను నిత్యం ధరించే వస్త్రలవరకూ ధరనుబట్టే కొంటుంది. ఈలాంటి మనస్తత్వాన్ని ఏమనాలి? అహంభావంతప్ప మరొకటి కాదేమోననిపిస్తుంది. సరే ఆడపిల్లలున్నారు

## ** శ్రీమతి రేబాల దమయంతీదేవి **

లోని ఒకావిడ (కాస్త చదువెక్కువేలెండి) ప్రశ్నించినది. "లలితా!నీకు చెప్పాలంటానే నాతోకలసి చదువుకొన్న నా స్నేహితురాలు యిప్పుడు ఉద్యోగంచేస్తున్నదని, నేనంటే చాలా ప్రేమని అవిడ తన చెల్లి నెల్లూరు వస్తుంటే నాకు పంపినది. ఈ రోజాపూలుచూస్తే నేను జ్ఞాపకం వస్తానంట" అన్నాను. "ఏవన్నీ విచిత్రాలండీ-ఓస్ - ఒకనాలుగణాలుపెడితే పోతెడన్ని రోజాపూలు. ఇప్పుడు రోజాపూల కాలం కూడాను. ఎంతో చౌకగా యిస్తున్నారంట బజార్లో. అంత మురాన్నుంచి అవిడ పంపడం, మీరేదో విచిత్రమైన అపురూపమైన వస్తువును చూచినట్లు హడావుడి చేయటం చాలా తమాషాగా వుందండీ. సంపాదిస్తున్నదికదా ఏదైనా విలువైన బహుమతి పంపకూడదూ? చౌకగా పోతుందనిపంపి, విలువైన మాటలు తగిలించి దిమ్మల బుట్టలో వేసింది. ఎలాగైనా చదువుకొన్నవాళ్ళుకదూ?" అంది.

ఆమాటలకు బాధ కలిగినది. అంతవరకూ సంతోషముతో తలమునకలైన నాకు చాలావెల్తిగానూ, హృదయపు లోతులలో ఏదోగుచ్చుకున్నట్లయినది. ఆపూలను చూడగానే వాటిఖరీదు అవిడ చెప్పేవరకూ నా ఆలోచనలోనికి రాలేదు. గాలికన్నా తేలికగా వుండినది నామనస్సు. దూరానవున్న నా స్నేహితురాలు, ఆమెఅభిమానం, అనురాగం, ఆప్యాయత మాత్రమే నా హృదయాన్ని సంతోషముతో నింపినది. అర్థికముగా ఎంతవిలువుందో-తెలుసుకుందామనిపించలేదు.

కొందరు స్త్రీలకు ప్రతివస్తువు రూపాయల పరిమాణాలలో కొలిస్తేగాని తృప్తి వుండదు. బహుమతి దగ్గరనుండి మానవ హృదయం వరకూ అన్నింటికీ వెలకడతారు. రూపాయలకన్నా మించిన విలువలు ప్రపంచములో వున్నాయి అని తెలుసుకోరు. ఒకవేళ నాతోటిదిఅంటే నమ్మరు, ఒప్పుకోరుకూడాను.

అవిడగార్కి . వారు ఎంతసేపూ తోటివిద్యార్థినులలాగే సాదావాయిల్సు, హ్యాండ్‌లూమ్సు, మిల్లుబట్టలు కట్టుకోవాలని, తోటిపిల్లలతో కలసిమెలసివుండాలని సరదాపడుతారు.కాని ఈవిడగారు వారిని కోపపడి మనహోదాకు, గౌరవానికి ఈలాంటివి కట్టుకుంటారా అని పెర్లిస్సు, ఫారిన్‌వాయిల్సు, సిల్కులు, పట్టుపరికిణీలు తప్ప కొనివ్వదు. ఇవి చాలా బరువు, జారిపోతవి, ఈలాంటి వల్లునివి కట్టుకుంటే టీచర్సు కోపపడతారమ్మా, పెండ్లికి వెళ్ళినట్లు స్కూలుకెళితే ఏంబావుంటుంది అని వాళ్లగోల. ఆ గుడ్డలలోని బరువు, సులువులు పిల్లలు చూస్తారు కాని ఈవిడ ఖరీదునుబట్టికొని ఇవి చాలా హుందాగా వుంటవి ఇవే కట్టుకోండి అంటుంది. వద్దు అన్నారా "రాత అందరికెక్కమంటే బుద్ధి బురదకీడుస్తుందేమే" అంటూ కదలారు. సరే ఇక ఎవరైనా వాళ్ళింటికెళ్ళినది మొదలు ఇది ఎంతో తెలుసా? ఇది ఎక్కడకొన్నానో తెలుసా? దీని ఖరీదు చెప్పండి చూస్తాము? ఎప్పుడూ ఫారిన్ సామాన్లే కొనాలి, వాడాలి అంటూ మాట్లాడుతుంది. కాస్త డబ్బున్నవాళ్ళయితే ఆస్థి విలువలు ఎవరికంటే వారికెక్కువవుంటేది, వాళ్ల హోదా, వాళ్ళింటికివచ్చే స్నేహితుల గొప్పలు, వాళ్లిచ్చే డిన్నర్లు, ఖర్చులు తప్ప మరొకటి మాట్లాడరు. డబ్బు, హోదా కలిగిన వారంతా తమకుచుట్టాలు స్నేహితులంటుంది.

మనం వాడే వస్తువులు చక్కగా, శుభ్రంగా, హాయిగావుండాలి. అంతేకాని ఖరీదు ఎక్కువలో యేముంది? ఎక్కువఖరీదైతే బాగా పనిచేస్తుందా? ఖరీదు ఎక్కువకాబట్టి మంచిది అనుకోవటంచూస్తే నవ్వువస్తుంది. చాలామంది ఖరీదు ఎక్కువపెట్టితే చాలామంచి వస్తువు వస్తుంది అనుకుంటారు. ఇది కొంతవరకు నిజంకావచ్చు కాని, నూటికి నూరుపాళ్ళు నిజంమాత్రం కాదు. ప్రతివస్తువుకు ఏదోఒకవిలువంటూ వుంటుంది. విలువకుమించి కాస్త ఖరీదు ఎక్కువపెట్టికొంటే ఆ వస్తువు చాలా మంచిదని నిర్ణయమా? చాలాడబ్బు పెట్టింది కొన్నాము కనుక తప్పనిసరిగా మంచిదైవుండాలి అనే తృప్తిమటుకు ఈలాంటివారికి మిగులుతుంది

కొందరికి వస్తువులు మొదలు డాక్టరు, హోటల్, సినిమా, రైలు టిక్కెట్లవరకూ యెంతయెక్కువ ఖర్చయితే అంతగొప్ప, తృప్తి! ఈ విషయం వ్రాస్తూంటే మా బంధువులావిడ ఒకామె జ్ఞాపకంవస్తూంది. ఆవిడకు యెప్పుడూ యేదోఒక జబ్బే. ఏ కార్యానికన్నా, సినిమాకన్నా యెంతో సరదాగా వస్తుంది. ఆహారం, విహారం వరకూ జబ్బు యేమీవుండేదు. అసలు ఆవిడ జబ్బులే బయటకు కనిపించనివి, యితరులకు అర్థంకానివి. అనగా ఆమె యీలావుంది అని చెపితేగాని అర్థమయ్యేవికావు. ఇక యెక్కువ ఫీజు పుచ్చుకునే డాక్టర్లదగ్గరా, యేపూటైనా వెళ్ళాల్సిందే. ఏమండీ! ఎలాగున్నారు? అంటే అదో ఫలానా డాక్టరు మీకు తెలియదా? ఆయన యెంత గొప్ప డాక్టరనుకొన్నారు. ఒక్కమారు పరీక్షించితే రూ 50 లు., ఏమందులు వ్రాసియిచ్చినా చాలా ఖరీదైనవి, మందివ్రాసిస్తారు అంటుంది ఆయన ఫీజు, మందులవరకూ బావుందికాని వాటివల్ల గుణం వుందా అంటే అదేంలేదు. జబ్బువిషయం ఎలాగున్నా డాక్టరుగారు యీవిడగుణము మాత్రం అర్థం చేసుకొన్నాడనిపిస్తుంది. ఆ డాక్టరుంటే బంగళా ఎలావుండేది, వారి డ్రాయింగ్ రూములోని ఫర్నిచర్, పెయింటింగ్సు గురించీ, డాక్టరువాడే పెద్దకారును గురించి ఆయన ఎన్ని దేశాలుచూచినదీ వర్ణిస్తుంది. వినేవారికి అనవసరం అనిపించినా చెప్పేవారికి అవి అత్యంత ముఖ్యమైనవిగా కనిపిస్తాయి. ఎందుకంటే వారిగొప్పతనం, అధిక్యత చాటుకోవటం. వాళ్ళకు చాలా డబ్బు వుందని అర్థం.

ఈలాంటివారు డబ్బునుబట్టి సంఘంలో మన విలువలుకూడా నిమిషంలో నిర్ణయిస్తారు. స్నేహంకూడా రూపాయల్లో వేస్తారు. ఈలాంటివారికి స్నేహమాధుర్యం మానవత్వపు మమతలు, హృదయానుభూతులు, నిర్మలానందములు అర్థంకావు. ఆ దురదృష్టం వారిదా లేక మనదా?

## పంచాంగం

### ఫాల్గుణ అసితపక్ష ముహూర్త గ్రాహ్యమ్

శోభకృత్ అధికమాన, ఉత్తమాషాడలు వర్జ్యసందున ఫాల్గుణబహుళపక్షం లభ్యసందిలేదు.

### ముహూర్త దినములు

మార్చి 7, 9, 11, 12 తేదులు ముహూర్తదినములు. అందు మార్చి 11 తేది పగలు వృషభలగ్నము మంచి ముహూర్త దినము.

### చాంద్రసంవత్సరాది ఆచరణ

ఏప్రిల్ 13 తేది నిజచైత్రము మొదలు. ఆనాడు సౌరసంవత్సరాది. శేషాచల దూరాద్యదేశీయులు ఆచరింతురు.

మార్చి 15 తేది అధికచైత్రము మొదలు, ఆనాడు శేషాచలదుద దేశీయులు చాంద్ర సంవత్సరాది ఆచరింతురు.

### మార్చి తిథులు

| | | |
|---|---|---|
| 7 శని | నవమి | రా. 4-23 గం.వ |
| 8 ఆది | దశమి | తె. 6-00 గం.వ |
| 9 సోమ | ఏకాదశి | పూర్తి. |
| 10 మంగళ | ఏకాదశి | ఉ. 7-12 గం.వ |
| 11 బుధ | ద్వాదశి | ఉ. 8-06 గం.వ |
| 12 గురు | త్రయోదశి | ఉ. 8-33 గం.వ |
| 13 శుక్ర | చతుర్దశి | ఉ. 8-30 గం.వ |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

# ప్రశ్నోత్తరావళి

**మహబూబ్ బాషా, వాకాడు.**

ప్ర: కథలో ఎన్నిలోపాలున్నా; సెవర్ వ్యాల్యూ, డి స్ట్రిబ్యూటర్స్ వ్యాల్యూ, బాక్సాఫీసు పట్టించే పబ్లిసిటీవ్యాల్యూ, ఆర్టిస్టు వ్యాల్యూలవల్ల చిత్రము విజయవంతం కాగలదా? పై అంశములన్నియున్న 'పునర్జన్మ' యెందుకు విజయవంతం కాలేదు?

జ: అన్నీవున్నా, నిర్మాతకు అదృష్టమూ వుండాలిగా!

**ఖాదర్ బాషా, గూడూరు.**

ప్ర: 'ఆత్మబలం'చిత్రానికి మన సెన్సార్ బోర్డైనా సర్టిఫికేట్ యిచ్చినది? ఈ కాలంలో షోకులుమారినట్లు, సినిమా పాటలలో, మాటలలో ఇంతటి ఘోరమైన పదాలుపెట్టి చిన్న పెద్ద అందరికి అర్థమయ్యేట్లుతీస్తే ప్రభుత్వం దర్శతిమకోదా?

జ: సెన్సారుబోర్డునవ్యులు మారినతర్వాత అంతా అగమ్యగోచరంగానేవుంది. ఐనా సెన్సార్ఆఫీసరు శాస్త్రిగారు యెట్లా అంగీకరించారో మద్రాసు సినిమా జనానికే ఆశ్చర్యంగావుంది.

**ప్రశ్నలను**
ఈ క్రింది చిరునామాకే పంపాలి.
"శారద"
69 లేక్ వ్యూరోడ్, మాంబలం,
మద్రాసు-33.

**యన్. నరసింహారావు, కోవూరు**

ప్ర: కీ. శే. సి. ఎస్. ఆర్. చిత్తూరు నాగయ్యల కాలోయేచిత్రాలలో 'బొబ్బిలియుద్ధం' తప్ప మరేదైనాచిత్రంలో వున్నారా?

జ: 'పేటలమీదపెళ్ళి'లోకూడా వున్నారు.

**టి. వి. సుబ్బారావు, కావలి.**

ప్ర: 'మూగమనసులు'లో గోదావరితీరాన వున్న జమీందారుగారిభవనం నిజమైనదా లేక కళాదర్శకుడు నిర్మింపచేసిన సెట్టా?

జ: కళాదర్శకుడు నిర్మించినదే!

**టి. వి. యన్. రావు, కావలి**

ప్ర: రాజశ్రీకి వివాహం అయినదా? భర్త పేరేమి? వారు ఏమిపనిచేస్తున్నారు?

జ: పెళ్ళికాలేదు కాబట్టి మిగతాప్రశ్నలకు తావులేదు.

**'మందలపు' కందుకూరు**

ప్ర: 'మూగమనసులు'ను గురించి, మీరు మూగగానేవ్రాసారు. మీరు కాలేజి చూసుంటే కాలేజినిగురించి అధికంగా 'సెట్టు' అనేపదాన్ని వుపయోగించి వుండరు. "ఒక పాడుబడిన భవనం లోకివెళ్ళగానే మునలాడు కన్పించడం, పాతస్మృతులు జ్ఞప్తికిరావటం" అని వ్రాసారు- దీనిని బట్టి చూస్తే మీరు పిక్చరు చూసినట్లు లేదని పిస్తుంది. (వారు లాంచిలో పోవునప్పుడే జ్ఞప్తికి వస్తుంది) "పూర్వస్మృతులు జ్ఞప్తికి వచ్చునట్లుచూపించుటకు ఎందుకు పెట్టబడిందో" అన్నారు. అంటే దీనిఉద్దేశ్యం మీరు పూర్తిగా అన్నం తినకనే మజ్జిగ అన్నం తినేలాగున్నారు. మీరు 'మూగ మనసులు'నుగురించి అంతా వికటీకరించారు. కాని మాకు విమర్శలేదు. అందుకు కారణం- మీరు మద్రాసులో వుండుటవల్లనో, లేక మేము తెలుగు వారమైనప్పటికీ ఆంధ్రలో వుండుటవల్లనో, లేక హైదరాబాదులో ఈసినిమాలు యెందుకూడావనికిరావని మీనోట ఈ పత్రికద్వారా అందరికి తెలుపుటకో, లేక మీరు అపస్మారిమించిదర్శకులవని

కలగంటున్నారో- ఏమైనా మీరు మరో సారి చిత్రంచూసి జవాబివ్వండి.

జ: మీ సుదీర్ఘమైన ప్రశ్నను ఆసాంతం చదివాను. నేను కాలేజిలో చదివాను. కాని 'మూగమనసులు'లోని కాలేజి లాంటిదిమాత్రంకాదు, మా ప్రిన్సిపాల్ గొప్ప డిసిప్లినేరియన్. 'మూగమనసులు'లోని ప్రిన్సిపాలు లాంటివారు కాదు.

పాడుబడినభవనంలోనికి వెళ్ళిన తర్వాత మునలితాతను అడుగుతాడు "బాబూ! అమ్మాయిగారెక్కడ" అని. మీరు మళ్ళీ ఒకసారి చిత్రంచూడండి, పూర్వస్మృతి ఎక్కడ ప్రారంభమైందో!

ఇక- చిత్రం బాగుండటంకాని లేకపోవటంకాని హైదరాబాద్ కు సంబంధించినదికాదు. ఆమాటకొస్తే ఈ చిత్రం హైదరాబాద్ లోకీసింది వాళ్ళో పంతుకూడాలేదు. ముఖ్యాతిథి బెల్ డోర్, మిగతాపాతిక వాహినీ, సారథీ స్టూడియోల్లోతీశారు.

అపర్తినిమించిన డైరెక్టరంటారా- నేను డైరెక్టరును కాకపోయినా, అంత గొప్పదర్శకుని చిత్రంలోని లోపాలను వేలెత్తిచూపగల 'క్రిటిక్'ని.

**పి. వెంకటేశ్వర్లు, కావలి**

ప్ర: ఎన్. టి. రామారావు ఏ సంవత్సరమైనా ఉత్తమనటుడుగా ఎన్నికైనారా?

జ: మద్రాస్ ఫిలింఫాన్స్ ఎసోసియేషన్ వారు ఎన్నికచేశారు.

**నాగేశ్వరరావు, వావిలేటిపాడు**

ప్ర: బి. ఎన్. రెడ్డిగారు 'వందేమాతరం', 'స్వర్గసీమ', 'బంగారుపాప' మొదలగు చిత్రాలకు ప్రాణంపోశారు. కాని, 'రాజమకుటం'తో ఆతనికళ పోయినదని, 'పూజాఫలము' కళాఖండము కాదని కొందరంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం?

జ: ఆరోజుల్లో ఆయన గొప్ప. ఈనాడు అయన్నుమించినవారున్నారు.

**టి. సురేష్ బాబు, నెల్లూరు**

ప్ర: అమరనాథ్ సినిమాలలో నటించటం లేదు యెందువలన? ఆయన ఇప్పుడు యేమిచేయుచున్నారు?

జ: తీసుకునేవారులేక నటించడం లేదు. ఇప్పుడాయన ఒకచిత్రాన్ని నిర్మించే ప్రయత్నాలలోవున్నారు.

**సరళ, నెల్లూరు**

ప్ర: ఆంధ్ర, మద్రాసురాష్ట్రములకు కన్నడ చిత్రాలురావు. కాని మైసూరురాష్ట్రానికి అన్నిభాషలచిత్రాలువస్తాయి. కారణం?

జ: మైసూరురాష్ట్రంలో ఇతర చిత్రాలు చూచేవారున్నారు. ఇక్కడ కన్నడ చిత్రాలుచూచేవారు లేకపోవుటే.

**ఎం. రమణయ్య, గూడూరు**

ప్ర: రాజలక్ష్మి - రాజ్యం సంయుక్తంగా నిర్మించే శాకుంతలంలో రామారావును హీరోగా ఎన్నుకున్నారు. లలితాశివజ్యోతినిర్మాత శంకరరెడ్డి నిర్మించే రహస్యంలో నాగేశ్వరరావును ఎన్నుకుంటారని ఒకపత్రిక ప్రకటించింది. ఇది యెంతవరకు నిజం?

జ: శంకరరెడ్డి చిత్రంవిషయం యింకా ఇదమిత్థంగాతెలలేదు. నాగేశ్వరరావు పోటీగా వేషంవేయటంమాత్రంజరగదు.

**పి. కమలాకరరెడ్డి, నెల్లూరు**

ప్ర: 'ఆత్మబలం' చిత్రనిర్మాత రాజేంద్రప్రసాద్ గారి చిరునామా తెలుపండి.

జ: జగపతిపిక్చర్స్, హబీబుల్లారోడ్, మద్రాసు-17.

---

# ఒంగోలు

(5వ పేజీ తరువాయి)

గణాన్ని కలిగిన జనమెరిగిన బ్రాహ్మడు; బహుభాషా కోవిదుడు.

ఆనాటి నిర్విహార్యకరణ సభకు కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు అధ్యక్షతవహించారు. శ్రీ శర్మగారి సహాయార్థం ఒక నాటకప్రదర్శనంగూడా ఏర్పాటుచేయబడుతున్నది.

• • •

చక్కెరకు కటకటగా వున్నది. ఫిబ్రవరి మొదట యివ్వవలసిన కోటా ఇవ్వరు సయిద్యారు. చీకటిబజారు విస్తారంగా వున్నది. వర్తకులేగాక, చక్కెర అవసరం లేని పిదప్రజలు స్వేచ్ఛగా ఎక్కువధరకు అమ్ముకుంటున్నారు. కంట్రోలు తీసివేస్తే ఈ బాధవుండదేమో ననిపిస్తుంది.

• • •

టవున్లో కలరా ఉధృతంగావుంది. 1 తేదికి ఆస్పత్రిలో 30 మంది రోగు లున్నారు. గుంటూరునుండి జిల్లా ఆరోగ్య శాఖాధికారి వచ్చారు; 'యూనిసెఫ్' యూనిట్ వాహనాలు అవిరామంగా తిరుగుతున్నవి. సింగరాయకొండ తిరునాళ్ళనుండా ఇది వ్యాపించిందంటున్నారు.

• • •

సింగరాయకొండ తిరునాళ్ళలో అను మానాస్పదులైన 20 మంది వ్యక్తులను పోలీస్ పట్టుకొని, మేజస్ట్రేటు శ్రీ వీరయ్య చౌదరిగారిముందు హాజరుపరుచగా, వారందరిని రిమాండుకు పంపారని తెలుస్తున్నది. వీరిలో ఎక్కువమంది బీరాల సెటిల్మెంటువారనిగూడా తెలుస్తున్నది.

• • •

జాదరులు, వ్యభిచారులు, నేరస్థులకు భయంకరుడుగా, సద్ధర్మవర్తనుడుగా, తాలూకా ప్రజల ప్రేమాభిమానములను అత్యంతంగా చూరగొన్న పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ మడియాలం జానకిరామయ్య 2 తేది రాత్రి 7-35 గంటలకు అకాలమరణం పొందినారు. వారు రెండు మాసాలనుండి వుదరవ్యాధితో బాధపడుతున్నారు; ఉద్యోగాన్నిమాత్రం వదలకుండా 24 గంటలూ పనిచేస్తున్నారు.

2 తేది మధ్యాహ్నం నుండి పరిస్థితి విషమించగా, తానారోజే చనిపోతానని గంటగంటకూ, కడకు ఐదు నిముషాల ముందుగూడా చెప్పారట. చనిపోయే ముందు ఇద్దరు ముత్తైదులను పిలిపించి క్రొత్తచీరలుయిచ్చి నమస్కరించాడట. వేద పఠనం గావిస్తు ప్రాణాలు విడిచాడట.

శ్రీ జానకిరామయ్యగారి మరణం తాలూకా అంతా క్షణంలో వ్యాపించింది. 3 తేది వుదయం నుండి తీర్థప్రజగావచ్చి వారి భౌతికదేహాన్ని చూచిపోతున్నారు. ఒంగోలులోని అన్నికోర్టులు వారి మరణానికి సానుభూతి సూచకంగా కోర్టుసేవ పనిచేయలేదు. అడ్వొకేట్ల సంఘం సానుభూతి తీర్మానం గావించింది. శ్రీ జానకిరామయ్యగారి భౌతికదేహానికి 3 తేది సాయంకాలం పూర్తి పోలీస్ మర్యాదలతో అంత్యక్రియలు జరిగినవి. వారి శవ వూరేగింపుతో సుమారు 5 వేల మంది ప్రజలు నడిచారు. ఈ దృశ్యం అపూర్వం. ఇదివరకు ఏ అధికారికి, ఏ రాజకీయ నాయకునికి జరగని గౌరవం యిది.

• • •

వెలంపల్లి బాసికేసులో మేజస్ట్రేటు ముందు ఒక విధంగా, జిల్లా కోర్టులో మరొక విధంగా సాక్ష్యం చెప్పిందని జిల్లా జడ్జి పంపిన కంప్లైంటుపై ఒంగోలు మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ పి. బుచ్చిరాజు గారు విచారించి, ప్రాసిక్యూషన్ సాక్షులలో ప్రధానసాక్షి అయిన సాధు సుబ్బమ్మకు 6 మాసాలశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

రావివారిపాలెం హత్యానేరంలో ప్రాసిక్యూషన్ సాక్షులను సాక్ష్యం చెప్పకుండా బెదరిస్తున్నాడని మరిచేని వెంకటేశ్వర్లు మీద తేబడిన అభియోగాన్ని అడిషనల్ మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ పి. బుచ్చిరాజు గారు విచారించి, అతనికి రూ 200 లు జుల్మానా, చెల్లించకుంటే 6 నెలల శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

---

# కూనిరాగాలు

(5వ పేజీ తరువాయి)

ఉద్యహాల్ ఎంతబాగుందో, ఎంత సుందరంగా అలంకరించి వున్నారో, మీరాతల ప్రభావం కాబోలు మా ఉద్యహాల్ కు మోక్షం కలిగింది.'అని మహోత్సాహంతో స్వాగతవచనాలు పలికాడు. మొత్తానికి ఉద్యహాల్ ను సుందరంగానే అలంకరించారు, రంగుకాగితాలుకట్టి షోగ్గానేతయారు చేశారు. ప్రతిసంవత్సరం కాలేజి ఆడపిల్లలంతా కల్సి ప్రత్యేకంగా ఒక సభ జరుపుకొంటారట. ఆసందర్భంగానైనా ఈ భవనానికి మోక్షం సిద్ధించినట్లున్నది. పాపం వాళ్ళకు అంతిసంతవరకు కాస్త కిందకట్టు గోడల బూజు గీజు దులిపిస్తుంది. అయితే గోడలకు చీలలు, మేకులు, కిటికీలో దుమ్ము ఇంకా అట్లనే అయోమయంగా, అరాచకంగా వుంది. ఉగాది దగ్గరకు వస్తున్నది. కొంచెం శ్రద్ధతీసుకొని ఈ గదుల్ని కాస్త ముస్తాబు చేయించండి. అట్లనే మరి కొన్నిగదులు మరీ అధ్వాన్నంగావున్నాయి. ఆ గదులు చూస్తుంటే - అయ్యవార్లు చదువెట్లా చెప్పగలరు, ఆ చెప్పేది పిల్లకాయల తలలకెట్లా ఎక్కుతుంది - అనే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ గదుల్లో అరాచకంగా దుమ్ముపేరుకొని వుండటమే కాకుండా, విరిగిపోయిన బల్లలు, కుర్చీలు, కొయ్యసరకులు వగైరాలన్నీ కుప్పగా పడేసి వున్నాయి. 'లంబర్ రూము' లాగ కొన్ని గదుల్లో కుండలు, కూజాలు అట్లనే పడేసివున్నాయి. మరికొన్నిగదుల్లో బ్లాక్ బోర్డులకు పెద్ద రంధ్రాలు పడివున్నాయి. (కావాలంటే, ఉదాహరణకు 9A గది; 21, 22 షెడ్ గదులు.)

కాగూరుగారు ఇవన్నీ బాగాతెలిసిందే కాబోలు; ఈ రిపేర్ల గొడవక్కర్లేకుండా, రూముల్లోగాకుండా,మైదానాల్లో చెట్లక్రింద ప్రకృతిఒడిలో హాయిగా చదువుచెప్పేవారు.-ఈనాగరక యుగంలో అనివార్యమైన హాయి ఎవరికికావాలి?

ఎన్నన్నా-ఉలోకలిస్తు ఈకాలేజిపూర్వవిద్యార్థి కనుక ఈగదులకు మోక్షం కలగాలని కోరుకొంటున్నాడు,మోక్షం కలిగించాలని ప్రిన్సిపాల్ గారినిప్రత్యేకంగా ప్రార్థించుకొంటున్నాడు.

---


**నెర్వీటాల్**

**నరముల బలహీనత - - రక్తపుపోటుకు**

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటితో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, రక్తని రోధాదార్ఢ్య మొసగును. నిద్రపట్టక, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్ళతిమ్మిర,తలతిరుగుట,పాలుమాలిక, కాళ్ళు, చేతులు మంటలు, తిమ్మెరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, సంతోషము, కామశక్తనము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీనితోపోటీయగు ఔషధము మరొకటి లేదు.

8 రోజులకు సీసా 5-75 న. పై.

**ఇండియన్ మెడిసిన్ హౌస్**

విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడు పేట.


---


# టెండరు ప్రకటన

నెల్లూరు తాలూకా, తోటపల్లి గ్రామములో వేంచేసియుండు శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానమునకు ఎలెక్ట్రిఫికేషన్ చేయుటకుగాను రూ. 678/- లు శాంక్షన్ కాబడినది. సదరు పనిని చేయుటకు 20-3-64 తేది మధ్యాహ్నం 2 గంటలలోపల సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. సెక్యూరిటీ డిపాజిటు రూ. 35/- లు.

వివరములు:- సదరు దేవస్థానమువల్ల తెలుసుకొనవచ్చును.

**నాగారెడ్డి కోదండరామిరెడ్డి,**
మేనేజింగ్ ట్రస్టి.
తోటపల్లిగ్రామము – నెల్లూరుతాలూకా.

---

## ఏలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 51 of 63. E. P. 161 of 63.

సునకపూర్ గంగరాజు —డిక్రీహోల్డరు.
కొరాపు అప్పయ్య —జడ్జిమెంటు డెటర్.

ప. గో. జిల్లా, ఏలూరు తా॥ కొండలరావుపాలెం గ్రామంలోని జె. డి. తాలూకు R. S. నె. 87 రు మెర్క జాపతు పల్లం యు 9-00 సెంట్లుకు హద్దులు:- [తూ] R. S. నె. 86 రు [ప] రోడ్డు [ఉ] R. S. నె. 86 రు [ద] రాయన్నపాలెం పొలిమేర. యీ భూమి 23-3-64 తేదిన పై కోర్టువారి యెదుట యేలము అగును. సర్కారు పాట రూ. 15,000/- లు. కావలసినవారు పాడుకోవచ్చును.

—బుద్దిరాజు వెంకటకృష్ణారావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

---

## కావలి సబ్ కోర్టులో

I. P. No. 24 of 1963.

పొన్నలూరు రామచంద్రారెడ్డి—పిటీషనర్
పెనుమల్లి వీరారెడ్డి —రెస్పాండెంటు.

యీ నెంబరున పిటీషనరు ఇన్ సాల్వెన్సి పిటీషన్ (క్రెడిటరు) దాఖలు చేసినందున సదరు నోటీసునిమిత్తం 26-3-64 తేదికి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు పగలు 11 గంటకు పై కోర్టుకుహాజరై సి ఆక్షేపణలను తెలుపుకోవలయును.

—ఓ. వి. రంగరావు - అడ్వకేటు.

---

## బందరు డి॥ ము॥ కోర్టులో

S.C. 550 of 62. E.P. 641 of 62

అహ్మద్ హుస్సేన్ —వాది.
లోగిశెట్టి హనుమంతరావు —ప్రతివాది.

ప్రతివాది తా॥ యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువారి వలన 16-3-64 తేదిన యేలం వేయబడును.

కృష్ణా డి॥ పెడన సబు డి॥ వారి యిలాకా అకులమన్నాడు గ్రామంలో వున్నటువంటిన్ని యీ నెంబరు ప్రతివాదికి సంపూర్ణ హక్కు భుక్తములు కలిగియున్నటువంటిన్ని వేలము కావలసిన స్థిరాస్తివైనం:

రీ సర్వే నెం. 122-1 రు, యె 4-50 సెంట్లలో యీ ప్రతివాది వంతు 1/3 యె 1-50 సెంట్లకు హద్దులు:- [తూ] యెక్కల కోటయ్య [ద] ఆనందాసు కావనయ్యగారి భూమి [ప] లోగిశెట్టి నాంచారమ్మ భూమి [ఉ] అంకెం రాఘవయ్య. యీ హద్దులమధ్య యె 4-50 సెంట్లలో ఈప్రతివాదివంతు ⅓ వంతు యె 1-50 ట్లు.

—కోర్టువారిపాట రూ. 400/- లు.

ఇ. సి. దాఖలా, 1, 2 ఐటముల ప్రతివాది గవర్నమెంటువారికి 13-11-59 న తాకట్టువుంచి తీసుకున్న రూ. 1000/- లు తనఖాకులోబడి యేలము కావలెను.

ఇ. సి. దాఖలా 17-6-1960 తేదిన రూ. 1000/- లకు నెల 1-కి 100-కి 50 న. పై. లు వడ్డీ ప్రకారం ప్రతివాది జయనగర్ ఖాతూన్ అనే హ్యారీ బేగంగారికి వ్రాసిన తనఖాలోబడి వేలము కావలెను.

—యస్. యం. ప్రతాప్ –అడ్వకేటు.

## పశుగ్రాసము దాణా వగైరాలు సప్లయికి టెండరు నోటీసు

* * *

నెల్లూరుజిల్లా, కావలితాలూకా, చింతల దేవి గ్రామమునకు సమీపమున నున్న గవర్నమెంటు పశువుల ఫారంనకు కావల సిన పశుగ్రాసము దాణా వగయిరాలు 1-4-1964 తేదినుండి 31-3-1965 తేది వరకు సప్లయిచేయు నిమిత్తము సీలువేసిన టెండర్లు 12-3-1964 తేదీవరకు సదరు ఫారం ఆఫీసులో తీసుకొనబడును. 13-3-1964 తేది పగలు 3 గంటలకు నెల్లూరు వెటర్నరి హాస్పిటలులో తీసుకొన బడును. టెండరు చేయదలచినవారు టెం డరు ఫారం వివరములు, ఇతర వివర ములు సదరు ఫారం సూపరింటెండెంటు వారి ఆఫీసునుండి రూ. 5-10 న. పై. లు రొఖముగా గాని లేక మనియార్డరుద్వారా గాని చెల్లించి పొందవచ్చును. యూనొమ్మ డిట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వ బడదు. మరియు సదరు టెండరుఫారములు యెవ్వరికి బదిలీ చేయుటకు చెల్లనేరవు.

సూపరింటెండెంటు పశువుల ఫారం,
చింతలదేవి పోస్టు.
కావలితాలూకా, నెల్లూరుజిల్లా.

### కాకినాడ డి॥ ము॥ కోర్టులో

E.P. 964 of 63. O.S. 307 of 62.
బోడె రామన్న —డి. హో. - వాది.
కొండమూరి సుబ్బర్యమ్మ
—జె. డి. - ప్రతివాది.

పై నెంబరు డిక్రీబాకీ రాబట్టుకొనే నిమిత్తం జె.డి. ప్రతివాది తాలూకు దిగువ షెడ్యూలు ఆస్తి పై కోర్టువారివలన సదరు కోర్టులో 21-4-1964 తేది పగలు 11 గంటల లగాయతు వాలము వేయబడును. కావలసినవారువచ్చి పాడుకోవచ్చును.

షెడ్యూలు:-

తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ తా॥ ద్రాక్షారామ సబురిజిస్ట్రారులో చేరిన తర్లం పూడి, హమిదాద గ్రామం తాలూకు లేటు పుల్లయ్యగారి స్వార్జితం పూర్వార్జితం బాపతు ప్రతివాదికి స్వాధీన హక్కుభుక్త ములు గల రివిజన్ సర్వే నెం. 139/8 రు పూరా యు 1-63 సెంట్లులో పడమరవైపు యు 1-00 ట్లుకు హద్దులు:- [తూ] మార్ని మూరమ్మగారి భూమి [ప] గవర్నమెంటు పుంత [ఉ] పెద్దిభట్ల విశ్వేశ్వరరావుగారి భూమి [ద] దాకోజు సోమలింగం వగైరాల భూమి. సదరు హద్దులమధ్యస్తమైన యు 1-00 ట్లు భూమిన్ని, అందలి నానా విధ ఫలవృక్షములు, సిటిపన్లు, యాజ మెంటు హక్కులు సహా. సర్కారు ఆప్ సెట్ ప్రయిసు రూ. 3000/- లు నుండి యేలము వేయబడును.

—కప్పగంతుల వెంకటేశ్వర్లు,
డి. హో. - వాది అడ్వకేటు.

### నర్సరావుపేట సబ్ కోర్టులో

O. P. No 353 of 1963.
వినుకొల్లు వెంకటేశ్వర్లు — పిటిషనరు.
వినుకొల్లు రమాదేవి — రెస్పాండెంటు.

రెస్పాండెంటు - వినుకొల్లు రమాదేవి గారికి - కనిగిరి. ఈ నెంబరు పిటిషనరుకు, రెస్పాండెంటుకు జరిగిన వివాహమును రద్దు పర్చుచుమని పిటీషను దాఖలుచేయగా మీకు పేపరులో ప్రచురించుటద్వారానోటీసు సమాత్తము 21-3-1964 తేదికి వాయిదా వేసినారు. వాయిదా రోజు పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేని యెడల యుక్సపార్టీచేసి పరోక్షమందు తీర్మానించబడును.

—కొర్పచెర్ల వెంకటహనుమంతరావు
పిటిషనరు వకీలు.

# ఇండియాజోలికిపోతే నడుములు విరిగిపోతవనేభయం కల్గించాలె!

## వారం...వారం...
### దేశద్రిమ్మరి

వారికియ్యకుండా వారి చేత తమవని చేయించుకున్నారు. ఎర్రచైనావారు తమ కంటె తంత్రవేత్తలు లేరనుకున్నారు కాబోలు! ఇండియాతో మొండిగావుండి, మిగిలినవారందర్నీ తంత్రంచేత లొంగ దీయవలెనని వారు యత్నించి, ఈ స్థితికి వచ్చినారు. భారత కమ్యూనిస్టుపార్టీచేత ఖండింపబడినారు!

. . .

ఎర్రచైనా-పాక్ నేరంలో ఒకలాభం ఎర్రచైనాకు కలిగిందని జపానులో అను కున్నారు. ఫార్మోజా ఎర్రచైనాలో కలిసి పోవలసిందేనని పాకిస్తాన్ అంగీకరించిం దట. ఈ అంగీకారంవల్ల ఒరిగిందేమిటో?

బహుశా, పాశ్చాత్య ప్రపంచంనుండి పాకిస్తాన్ను విడదీసినామని ఎర్రచైనీయులు చెప్పుకుంటూ తిరగడానికి ఇందువల్ల కొంత ఆస్కారం కలిగిందిగదా!

కాని, పాకిస్తాన్ గట్టిగా అమాటఅన్న దంటే, అమెరికా దానికి ప్రతీకారంచేయక మానదు.

. . .

కాశ్మీర్ విభ్యూటిని గమనించితిరిగదా! అవిథంగానే ప్రభుశక్తి నుండి బక్షీ వజాన్ని వేరుచేయడమైనది. సాదిక్ ప్రభుత్వనేత అయినట్లే.

నేషనల్ కాన్ఫరెన్సును అఖిలభారత కాంగ్రెస్ మహాసంస్థలోకల్పి, దానికాశ్మీర్ శాఖకు అధిపతిగా బక్షీ సాహెబ్ వుంటాడు.

మౌలానామసూదీ వెళ్ళి షేక్ అబ్దుల్లాతో మాట్లాడి వస్తాడు. ఈ పంక్తులు పాఠకుల కండ్లలోవుగానే, కాశ్మీర్‌లో మన కార్యకలాపంలో మసూదీ, అబ్దుల్లాగారల సంపూర్ణ సహకారం సామ్యశ్రీకి లభ్యమవు తుందని వినికిడి.

. . .

ఈ కాశ్మీర్ పరిష్కారంలోనుంచి రెండు సమస్యలు రాగలవు. ఒకటి: పోటీ నాయకులు ఒకరు ప్రభుత్వంలో, ఇంకొకరు సంస్థలో పెత్తనం వహిస్తూ సహజీవనం చేయడమనే పద్ధతిని ఇతర రాష్ట్రాలలో కూడా హైకమాండ్‌వారు ప్రవేశపెడతారా?

రెండు: శాసనసభలో మెజారిటీగల నాయకుణ్ణిదింపి, ఇంకొకరిని ప్రజాభీష్ట ప్రకారం ఆ స్థానంలో వుంచడం ప్రజా స్వామికమేనా? సంప్రదాయసిద్ధమేనా?

ఒకసంప్రదాయం వున్నది. కేరళలో జరిగిందేమిటి? శాసనసభలో మెజారిటీగల ప్రభుత్వంమీద ప్రజానీకం విమోచనసమ రానికి పూనుకోగా, ఆ ప్రజాభిప్రాయానికి తల ఒగ్గి, ప్రభుత్వాన్ని తొలగించి, గవర్నర్ పాలనను తేవడమైనది.

కాశ్మీర్‌లో గవర్నర్ పాలనసులేదు; ప్రభుత్వనేతను నచ్చచెప్పి, దింపి, ఇంకొకర్ని గద్దెపైకి ఎక్కిస్తున్నారు. ఇది 'కుటుంబ' కలహంగనక బలప్రయోగం లేకుండా మార్పుసాధ్యమైనది.

కేరళలో మరొకపార్టీ ప్రభుత్వంలో వుండెను గనక ఈ తంత్రం అక్కడ సాధ్యంకాలేదు. కావున సర్దిరి చేయడ మైనది.

కేరళ, కాశ్మీర్ రాష్ట్రాంలో సమాన మైన అంశమేమంటే, ప్రజా ప్రభుత్వ మన్నదివున్నా, ప్రజల విమోచన సమరం వలన అది తొలగింది. ముమ్ముందు ఈ పరి ణామంయొక్క ఫలితాలు ఎట్లుంటవోచూడ వలసి యున్నది.

. . .

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖను పాకిస్తాన్ ఉల్లంఘించినట్లు మనంచేసిన ఆరోపణపై పరిశీలించడానికి ఐ. రా. స. దళం ఒకటి వస్తున్నది. ఇదివరకొకసారి పాక్ శస్త్రలాఖకాపున ఇట్టి వుల్లంఘన చేసినవని కాశ్మీర్‌లో వున్న ఐ. రా. స. ప్రతినిధులే తెలియజేసినారు, ఈ సారి పైనుంచివచ్చేవారు వెల్లడిజేస్తారు. ఇంత మాత్రానికి పాకిస్తాన్ జంకదు.

పైనారిటీల హత్య, దోపిడి వగైరా ఆరోపణలు, యుద్ధవిరమణ రేఖను నిరం తరం వుల్లంఘించే అపరాధం-వీటన్నిటినీ కల్పి ఐ. రా. స. లో పాకిస్తాన్‌పై పెద్ద కేసును తయారుచేసి, నిందితులుగా పాక్ ప్రభువులను నిలవెట్టి, మన దావా రుజు వైనాక, అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద ఆ ప్రాంతాన్ని వదేంట్లవరకు వుంచవలెను. లేదా, బలప్రయోగంద్వారా might is right అనే సిద్ధాంతానుసారంగా కార్య సాధన చేయవలెను. ఇండియాజోలికి పోతే నడుములు విరిగిపోతవి అనే భయాన్ని మనం కలిగించవలెను. పైరెండుమార్గాలు గాక ఇంకోమార్గం ఏమున్నదో చెప్పండి.

. . .

సప్తమ నౌకాదళం అమెరికానుంచి మన సముద్రంలోకి రావడం చైనా దండ యాత్ర మూలాన గావచ్చునని అమెరికా లోని మన రాయబారి అన్నాడట. దానిని మహాపరాధంగా చిత్రించి, అతణ్ణి ఎందు కని ఇండియా ప్రభుత్వం మందలించలేదని రాజ్యసభలో భూపేష్‌గుప్త (కమ్యూనిస్టు) అడిగేనరికి, కథంతా అయనకు ఎదురు తిరిగింది.

1962 లో ఇండియా చైనా యుద్ధంలో తాత్కాలికంగా దెబ్బతిని బాధపడినపుడు అమెరికన్ సప్తమ నౌకాదళ భాగాలుకొన్ని హిందూమహాసముద్రంలోకివస్తే బాగుండు నని భావించినమాట వాస్తవమే గనక అటువంటి సందర్భాన్ని మనమలోవుందు కని మన రాయబారి ప్రకటించి వుంటారని మన విదేశాంగ మంత్రిణి లక్ష్మీమీనన్ తెలియజేసింది. మన రాయబారి పల్కులకు అనందించేవారు అశేషంగా మనదేశంలో వున్నారని, అయనను హృదయపూర్వ కంగా అభినందించవలెనని ఎ. డి. మణి (స్వతంత్రమైన, మితవాద దృక్పథంగల 'హితవాద' సంపాదకుడు) మంత్రిణి గుర్తించవలెనని అన్నాడు.

అమెరికాఅంటే అంత కంగారెందుకు? కమ్యూనిస్టు మిత్రులకున్నంత భయం అమెరికాఅంటే మాకు లేదనుమండీ-అని లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నాడు.

సరిపోయిందా అక్కడికి?

. . .

ఈ రాయబారి చేసిన తప్పిదం వేరే ఒకటి వున్నది. దానికి అయనను సంజా యిషీ అడగక, చేసిన ఒకమంచి ప్రకట నకు అయనను ఖండించడం విడ్డూరంగా లేదా?

మన దాగ్గా ఐ. రా. స. లో కాశ్మీర్ వాదం చేయడానికి వెళ్ళినపుడు మన ఈ రాయబారి గైర్ హాజరయ్యేనని పాఠకు లెరుగుదురు. ఇంతమందిపేరు చెప్పుతున్న ఘనుడు ఎందుకు అటువంటి ఆక్షేపణీయ మైన పనిచేశాడు? అసంగతి ఎవరూ అడ గరే?

## లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

లను ఊరికే సప్లయి చేయడం పింలాశం అని అప్పుడే కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

ఫిబ్రవరి 26 న రష్యావైపునుంచి దక్షిణ వియత్‌నాం సమస్యపై ఒక ప్రకటన వెల్వ డింది. దాని తాత్పర్యం: 'దక్షిణ వియత్‌నాంలో నుండి తన మిలిటరీదళాలను, అయుధ సామగ్రిని అమెరికా ఉపసంహరించుకో వలెను. అమెరికా-దాని అనుయాయులు అక్కడ పోరాటాన్ని తీవ్రతరంచేస్తే, పరి స్థితి మరింత క్లిష్టమైపోతుంది. దక్షిణ వియత్‌నాం ప్రజలు తమ భవితవ్యాన్ని తామే దిద్దుకో గలిగేటట్లు స్వేచ్ఛను కలిగివుండవలెను. వారి జాతీయ విమోచన పోరాటమునకు రష్యన్లు కావలసిన సహాయసంపత్తిని ఇవ్వకతప్పదు. ఆ పోరాటం జరుగుతూ వుంటే రష్యన్లు ఊరికే వుండలేరు.'

ఈ పరిస్థితుల్లో అమెరికన్లు ఏం చేస్తారు?

దక్షిణ వియత్‌నాంలో 15,000 మంది అమెరికన్ సైనికులున్నారు. వచ్చే సంవత్సరాంతంలో (1965 ఆఖరులోగా) ఆ సైనిక దళాలను స్వదేశానికి తరలించ వచ్చునని అమెరికాలో అధికార్లు అను కుంటున్నారు.

రష్యన్లగా ఠవమూలాన ఇంకా శీఘ్రంగా, దక్షిణ వియత్‌నాంలో కార్యక్రమాన్ని ముగించి, అమెరికన్ దళాలు మరలి రావచ్చునేమో!

ఇందులో ఒక విశేషమున్నది. దక్షిణ వియత్‌నాం ప్రభుత్వం కోరితే అమెరికన్ దళాలు వెళ్ళినవి. ఆ సీమ యొక్క జాతీయ విమోచనం ఏనాడోసిద్ధించింది. దానికి ఉత్త రాదివారు భంగం కలిగిస్తున్నారని ఫిర్యాదు చేసి దక్షిణ వియత్‌నాం ప్రభుత్వం అమెరికా ప్రభుత్వసాయాన్ని అర్థించింది. అందువలన దక్షిణ వియత్‌నాం జాతీయవిమోచన సమరాన్ని అమెరికన్ సైనికులడ్డం వస్తున్నట్లు రష్యా చిత్రించడం వింతగా వున్నది.

తూర్పు జర్మనీకి సాయం కావలెనంటే రష్యన్లు పోవడంలేదా? తమ పలుబడిలోని వారు తమసాయాన్ని అర్థించగా, అమెరి కన్లు సాయపడితే అందులోతప్పేమున్నది?

. . .

మధ్య ప్రాచ్యంలో అనగా పశ్చిమ ఆసియాలో ఘర్షణ పెరిగితే అది మహా ప్రమాదానికి దారితీస్తుందిగనక, అట్టి చర్యను ఆపుచేయవలసిందని ప్రపంచ ప్రసిద్ధిగల మేధావులుకొందరు విజ్ఞప్తి చేశారు.

ఆ విజ్ఞప్తిపత్రంలో సంతకం చేసిన ప్రముఖులలో కొందరిని పేర్కొంటు న్నాము: బెర్ట్రాండ్ రస్సెల్, జాన్‌పాల్ సార్టర్ (ఫ్రెంచి తాత్వికుడు) డాక్టర్ ఆల్బర్ట్ ష్వైట్జర్. ఇతర దేశాల పెద్దలనేకు లున్నారు.

రస్సెల్ ప్రభువు గావించిన ప్రత్యేక ప్రకటనలో ఇట్లున్నది: 'మధ్యప్రాచ్యంలో గొప్ప యుద్ధభయం వ్యాపించింది. శక్తిసా లతీరాకెట్ల అభివృద్ధి, అణుశక్తి సంబం ధక అయుధాలను తోడ్పడేకొలది ఈభయం ఎక్కువవుతున్నది. అణుసంబంధక శస్త్రా లను మధ్యప్రాచ్యంలో ప్రవేశపెడితే ప్రపంచశాంతికి పెద్దదెబ్బ తగలవచ్చును. అసలే అక్కడ సంఘర్షణ ఘోరమైనది. దానిలో అణ్వాయుధాలు ప్రవేశిస్తే మధ్య ప్రాచ్య ప్రజలందరూ తుడుచుకపోతారు.'

ఆప్రాంత ప్రజలనుద్దేశించి అందరూ కలిసి ఈ విధంగా ప్రకటించారు: 'అరబ్బు రాజ్యాలు, ఇజ్రాయిల్ సీమలు దూతదయ, పక్షపాతాలు గలిగిన రాజ్యాలుకనకనూ, వివేకంగల రాజ్యాలుగనకనూ వాటికి ఈ విజ్ఞప్తిని చేస్తున్నాము. ఆ ప్రాంతంలోకి ఏరాజ్యానికి ఏ అయుధాలు పైనుంచి వచ్చినా, ఏ రాజ్యంలో అణుసంబంధక యంత్రాలు స్థాపించినా-అవన్నీ అంతర్జా తీయమైన తనిఖీక్రింద జరగవలెననే సిద్ధాం తాన్ని ఆ ప్రాంతంలోని రాజ్యాలన్నీ అంగీ కరించవలెనని కోరుతున్నాము.

ఇజ్రాయిల్ వారుకొంనం ఉప్పునీటిని మంచినీరుజేసే పెద్ద యాంత్రిక పథకానికి (అది అణుశక్తిచే సంచాలన కానున్నది) అమెరికా సాయం జేస్తానన్న సంగతి పాఠకులెరుగుదురు. ఆ వార్త అందిన వెంటనే అరబ్బులు పెద్ద గగ్గోలు ఆరంభిం చారు. కాని, ఆ ప్రాంతానికి ఐక్యారబ్బ అరబ్బురాజ్యానికి కమ్యూనిస్టు దేశాలనుంచీ, కొన్ని పాశ్చాత్య దేశాలనుంచీ ఇంతకు ముసుపే చాల అయుధాలు వచ్చివున్నవి. దీనివిషయమై లోగడ ఆక్షేపణలు వెల్వడి వుండెను.

అందువలన, పరిస్థితి విషయమూలక పూర్వం, ప్రపంచంలోని ఈ పెద్దలు ఒక విజ్ఞప్తిని చేశారు. దీని ప్రభావం వృధాగా పోదు.

. . .

ఆఫ్రికా ఐక్య సంస్థ ఒకటి కొత్తగా ప్రభవించింది. ఇందులో 33 రాజ్యా లున్నవి. నైజీరియాలో ఈ రాజ్యాల విదే శాంగ మంత్రుల సభ గతవారం జరిగింది.

ఆఫ్రికాలో రాజ్యాలు కొన్ని తూర్పును, కొన్ని పడమరకు చూడటం ఆరంభించినవి. ఇది మధ్యేమార్గంలోవుండే రాజ్యాలసభ కావచ్చును.

మిగిలిన సభలలో రాజ్యాలు కొన్ని ఇందులోనూ వున్నవి. చూడగా, చూడగా మాక్సిల్లు తోస్తున్నది. మిగిలినవి ప్రచారక అఖిలాఫ్రికా సంస్థలుగా వుండిపోతవి. ఇది రాజకీయంగా వుండిపోతుంది.

ఇటువంటిసంస్థ అమెరికా ఖండంలో ఒకటి వున్నది. దాని పేరు O A S (Organiation of American states). దీనిపేరు O A U (Organisation of African unity).

రెంటి ఉద్దేశ్యాలు ఒకటే. తమ ఖండా లలోవచ్చే కలహాలను సర్దుబాటుజేయడం. పరరాజ్యాల ప్రభావం తమ ఖండాల రాజ్యాలపై విశేషంగా వ్యాప్తిగావించ కుండాచేయడం.

అమెరికా ఖండంలోని (లాటిన్ అమె రికా) సంస్థపై అమెరికా (లోకోద్ధారక అమెరికా) ప్రభావం కావలసినంత వున్నది. ఆఫ్రికాఖండంలోని ఈ సంస్థపై అమెరికా పలుకుబడి ఎంతవుందో ముమ్ముందుగాని తెలియదు.

. . .

క్యూబా నమిపానవుండే గ్వాంట నామా ఆశ్రయంలోవద్దిన నెస్తల (గంగ పుత్రుల) పేచీ పాఠకులెరిగిందే!

ఇప్పుడా ఆశ్రయం అమెరికన్లవద్దనుండి వెంటనే క్యూబాకు రావలెనని ఫిడెల్‌కాస్ట్రో తావ్రతయపడడంలేదు. కాని అమెరికన్లు క్యూబాలో విధ్వంసక చర్యలను మాన్పించ వలెనన్నాడు.

ఇదిట్లావుంటే, వెనిజులా సీమలో క్యూబా విఖంట్లు అల్లరిచేస్తున్నారని OAS అమెరికా రాజ్యాలసంస్థ ఫిర్యాదుచేసింది.

క్యూబా గొడవ కొంతకాలం ఇట్లా సాగు తూనేవుంటుంది.

. . .

నిరాయుధీకరణ విషయంలో, కొన్ని అడ్డిసవాళ్లు - జవాబులు జరుగుతున్నా మొత్తంమీద తూర్పు - పడమరల అంగీ కారం సాగిపోతూనేవున్నది.

మలేషియాలో, మళ్లీ పేచీమొదలు పెడితే, చర్యకు సిద్ధమని బ్రిటిష్‌ప్రభుత్వం యిండోనీషియాను హెచ్చరించినది.

యుగోస్లావియా - ఇండియా వ్యాపార సంబంధాలు గట్టిపడుతున్నవి.

# శాసనసభ చర్చ

(4వ పేజీ తరువాయి)

ధరల పెరుగుదలను అరికట్టడానికి అవసరమయిన చర్యలన్నీ ప్రభుత్వం తీసుకోవలసిందని హెచ్చరించడం అవసరమని వేరే చెప్పనక్కరలేదు. కాని దానిని అరికట్టడానికి కరువుభత్యాలు, జీతాలు ఎక్కువ చేయడమేనా జరగవలసిన చర్యఅనే ప్రశ్న వుంది. జీతాలు, కరువుభత్యాలు ఎక్కువచేయడంతో దేశంలో ద్రవ్యోల్బణం ఎక్కువ కావటం, ధరవరులు ఇంకా ఎక్కువ పెరిగిపోవడం జరుగుతుంది. దాని వల్ల లాభంపొందే వారెవ్వరూ వుండరు. ఈ సమస్యా పరిష్కారానికి వీలుగా ఇతర సాధనాలు ఆలోచించుకోవడం, వాటిని పటిష్టంగా ఆచరణలో పెట్టడం. పథకాలు స్వంతలాభంకొరకు పెట్టుబడిదార్లు మొదలయినవారు ప్రతిఘటించడానికి పూనుకొన్నప్పుడు న్యాయమూర్తులు, న్యాయస్థానాలు అట్టి ప్రతిఘటన సాగకుండా కాపాడవలసి వుంటుందని అన్నారు.

న్యాయస్థానాల స్వాతంత్ర్యానికి ఎట్టి లోటు రాకుండా, ప్రజాక్షేమ కార్యక్రమాలు చట్టబద్ధంగా జరగడానికి సాంఘిక న్యాయం సంఘపురోభివృద్ధికి అవి దోహదం చేయవలసి వుంటుందనే సూత్రం అభ్యుదయ ప్రజాస్వామ్య దేశాలుగా పరిగణింపబడే అమెరికా, ఇంగ్లండు, జర్మనీ దేశాలలో కాలక్రమేణ సర్వాంగీకృతమవుతుందనే విషయం మనం జ్ఞాపకంవుంచుకోవాలి.

ప్రశ్నోత్తర సమయాలలో కొన్ని ముఖ్య విషయాలు బయట పెట్టబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం గోదావరిపైన రైలు-రోడ్డు బ్రిడ్జి కట్టడానికి కేంద్రప్రభుత్వ అంగీకారానికి నిరంతర కృషి చేస్తున్నారని, దానికి ఒకకోటి రూపాయలు పెట్టుబడికి తాము సిద్ధంగావున్నామని ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

పోచంపాడు ప్రాజెక్టుకు ఇంకా కేంద్ర అనుమతి రాలేదని, ఆ ప్రాజెక్టు నిర్వహణలో కొన్నిమార్పులు చేయవలసిందని కేంద్రం కోరిందని చెప్పబడింది. ఈ సమాచారం కొంత ఆశ్చర్యానికి, నిరుత్సాహానికి కారణమైంది.

నాగార్జునసాగర్ కుడివైపు కాలువపైన పని తప్పులేక పోవడంవల్ల అవుచేయబడిందని ఒకప్రశ్నకు జవాబుగా తెలియపరచబడింది. ప్రతిసంవత్సరం పదికోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నా పని చురుకుగా జరగక పోవడం శోచనీయం. కేంద్రం ఈవారం మొదట్లో శ్రీ సంజీవరెడ్డి చేసిన స్టేట్‌మెంట్‌లో తన రాజీనామాకు వెనుకవల కారణాలను వివరిస్తూ సుప్రీంకోర్టు తీర్పును లోబడి రాజకీయరంగంలో విలక్షణమైన సూత్రాన్ని ఏర్పరచేందుకు తన నిశ్చయానికి వచ్చామని చెప్పారు. రాజకీయంగా తనకు వ్యతిరేకులుగా వున్నవారిపై వ్యక్తిగతంగా పగతీర్చుకోవడానికి ఎప్పుడు ఉద్దేశంలేదని, ప్రజాహిత దృష్ట్యా ఇతర నష్టమైన కారణాలనుబట్టి బస్సురూట్ల జాతీయత కర్నూలుజిల్లాలో ప్రవేశపెట్టమని రోడ్డురవాణా కార్పొరేషనుకు సలహా ఇచ్చినామని చెప్పిరి. తరువాత ఆ సందర్భంలో జరిగిన ఇతర చర్యలలో తన కట్టి పోక్కంలేదని స్పష్టపరచారు. సుప్రీంకోర్టులో తన వాదనను తెలుపుతూ అఫిడవిట్ దాఖలు చేయడానికి కారణం అప్రకారం చేయవలసిన అవసరంలేదని న్యాయసలహాదారులు సలహాను ఇచ్చినట్లు చెప్పారు.

సంజీవరెడ్డి చెప్పిన ఇంకొక ప్రత్యేక విషయం — రాజ్యాంగ చట్టనిబంధనలను అనుసరించి ప్రజాహిత కార్యక్రమం, ప్రజా సంక్షేమ కార్యక్రమం ప్రభుత్వం తలపెట్టినట్లయితే దానివల్ల వెబ్బతినే వ్యక్తులు, సంఘాలు దానిని ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటాయని, అదేతర్కాలు బస్సురూట్ల జాతీయం చేయడం సందర్భంలో జరిగిందని, వారన్నారు. సుమారు రెండుకోట్లరూపాయలు అదనంగా సాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేటాయించిందని ప్రకటించబడింది. ఈ సహాయంతో పని చురుకుగా జరుగుతుందని ఆశించవచ్చు.

ప్రభుత్వం ఆహార ధాన్యాల ధరలను తగ్గించడానికి దృఢనిశ్చయంతో వున్నదని ఆహారమంత్రి శ్రీ బలరామిరెడ్డిగారు వేరొక ప్రశ్నకు జవాబుచెప్పారు. ప్రస్తుత ధరల పెరుగుదలకు శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో పంటల నష్టం కారణంఅన్నారు ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతిని అరికట్టడానికి ప్రభుత్వ నిస్సహాయతను ఆయన వివరించారు. కారణం ఏదైనా రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతూన్న ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి మార్గం ఆలోచించవలసిన ప్రధానబాధ్యత ప్రభుత్వంపై వుంది.

(కాపీరైట్:- ఇండియాన్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్స్).

## ★★★ పల్లెలు ★★★

(5వ పేజీతరువాయి)

పాదాలను పళ్ళెంలో పెట్టి, నీళ్ళతో కడిగి, నెత్తిన చల్లుకుంటుంటే, ప్రేక్షకులు బలవంతపు మాఘస్నానమంటే ఇలాంటిదే కాబోలు ననుకున్నారు. శ్రీ శాస్త్రి, శ్రీ జగ్గయ్యగారలిరువురూ శాలువలతో, చందన తాంబూలాదులతో సత్కరింపబడినారు.

శ్రీ వాకిదర్ల కోటేశ్వరరావు, శ్రీ కొత్తూరు గోపాలకృష్ణయ్యగారలు సన్మాన పత్రాలు చదివారు. సినిమావాళ్ళన్నా, రంగస్థలనటులన్నా ప్రజలలో ఒకవిధమైన దురభిప్రాయమున్నదని, అది తొలగిపోవాలని సభాధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డి కోరారు. కావలి కళాశాల గణితశాస్త్రాధ్యక్షుడు శ్రీ ఇ. వి. పురుషోత్తమరావు, వేదుల-జగ్గయ్యగారలనుగూర్చి ప్రశంసావాక్యాలు పలికారు. శ్రీ పి. వెంకటరత్నం శ్రీ సత్యనారాయణశాస్త్రిగారి కవిత్వాన్ని గూర్చి మాట్లాడారు. శ్రీ అనుమలశెట్టి వెంకటేశ్వర్లు అందమైన సత్రపక్కన నటించడంకంటే మహద్భాగ్యం లేదనే అనుకోవా, ఒకసారి పూటింగు చూచిన తర్వాత తొలగిపోవడమేగాక, అది వగవాడికిగూడా వద్దురా అనిపించిందన్నారు.

శ్రీ వేదుల తనను సన్మానించిన మిత్రమండలికి కృతజ్ఞత చెప్పారు. శ్రీ జగ్గయ్య అనర్గళంగా వుపన్యసిస్తూ, సినిమావాళ్ల నైతిక విలువలు కోల్పోయారనడం సత్యదూరమన్నారు. జూదంవల్ల, త్రాగుడువల్ల పాడయ్యేవ్యక్తులు బయట వున్నట్లే, చిత్రరంగంలోగూడా వున్నారని; ఈ విధంగా నాశనమయ్యేది వ్యక్తులేకే; అవినీతివల్ల, అసత్ప్రవర్తనవల్ల, లంచగొండితనంవల్ల సంఘమంతా పతనమై పోతుందని, అలాంటి లోపాలను సంఘంనుండి తొలిగిస్తే, వ్యక్తులుగూడా బాగుపడతారన్నారు. స్వాతంత్ర్యపు విలువలను ప్రజలు గుర్తించలేకుండా వున్నారనే ఆవేదననుగూడా వ్యక్తీకరించారు. మిత్రమండలికి ధన్యవాదములు చెప్పారు.

వేణి ఖారతీగుప్త, శ్రీ టేంపేనృత్య ప్రదర్శనాలిచ్చారు. వారికి మిత్రమండలి పక్షంగా శ్రీ జగ్గయ్య రజతపాత్రలు బహూకరించారు. 'విముక్తుడు' నాటక ప్రదర్శనానంతరం శ్రీ కోటీశ్వరరావు వందనసమర్పణంతో, కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

, , ,

వంతాబీయుడు, క్రైస్తవమత ప్రచారకుడైన శ్రీ భక్తసింగ్ బుచ్చిబొచ్చి గత 22, 23 తేదీలలో "విశ్వాసుల ప్రార్థనా మందిరం"లో మతోపన్యాసాలిచ్చారు. టవుతాలోనివారేగాక, చుట్టుప్రక్క పల్లెలనుండిగూడావచ్చి, ఈ పుపన్యాసాలు విన్నారు. —మా. వి.

### ఆత్మకూరు వార్తలు

ఆత్మకూరు సమితి ఆధ్వర్యాన, అధ్యక్షుడు శ్రీ గంగవరపు తిరుపతినాయుడు-తాసిల్దారు శ్రీ వి. సి. సుబ్బారావు ప్రత్యేక శ్రద్ధానక్తులతో, మార్చి 10, 11, 12 తేదులలో, అనుమ సముద్రంలో, కుటుంబ నియంత్రణము మేళాపుత్సవము జరుగుతాయట.

, , ,

గత 28 తేది రాత్రి సత్రంవద్ద జరిగిన సభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం. శంకరయ్య వుపన్యసిస్తూ, అధిక శిస్తులకు నిరసనగా రైతులు 29 తేది నిరసనవ్రతం పూనాలని కోరారు. ఆ ప్రకారమే మరురోజు 400 మంది నినాదాల అట్టలతో, అరుపులతో తాలూకాఫీసువద్దకుపోయి సాయంత్రంవరకు సత్యాగ్రహం సాగించారు. అందులో 150 మంది మాత్రం నిరశనవ్రతం చేశారు. సత్యాగ్రహం అనగానే తాసిల్దారు శ్రీ వి. సి. సుబ్బారావు నెల్లూరు నుండి పోలీస్ బలగాన్ని రప్పించి సిద్ధంగా వుంచారు; అవీసువని యుద్ధప్రకారంసాగిపోయింది. ఎలాంటి గందరగోళమూలేదు. సత్యాగ్రహంలో పాల్గొన్న 400 మందిలో రైతులపాలు బహుస్వల్పం. సత్యాగ్రహానంతరం తిరుగా సత్రంవద్ద సభ జరిగింది. —ఎం. పి. బషీర్

### దుత్తలూరు వార్షికోత్సవం

మిడిల్‌స్కూలు వార్షికోత్సవం గత 22 తేదీ, ఉదయగిరిహెడ్మాష్టరు శ్రీవి. వెంకటేశ్వర్లురెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎజా. అమరేశ్వరరావు స్వాగతంచెప్పి, నివేదిక చదివారు. సీతారాంపురం హెడ్మాష్టరు శ్రీ కె. సదాశివరావు వుపన్యసించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి బహుమతి ప్రదానం గావించారు.

—పి. నరసింహులు

### కందుకూరు వార్తలు

శ్రీయుతులు చౌడయ్యరెడ్డి, కె. రాములు ప్రభృత కామ్రేడుల కంపెనీ శిస్తులు తగ్గించాలని, బంజర్లు పంచాలని తాలూకా కేంద్రంలో నినాదాలు సాగిస్తున్నా, గ్రామాలలో శిస్తులవసూళ్లు సజావుగా సాగిపోతున్నవి. అసలు రైతులు వీరి పుద్యమాన్నిగూర్చి పట్టించుకోవడమేలేదు. వీరిది అరణ్యరోదనమే!

, , ,

ఒక పల్లి ( పేరుచెప్పమంటారా? ) గ్రామాధికారి-దరఖాస్తుకు కాగితంముక్క కొనుక్కోలేని నిరుపేద శతవృద్ధులనుగూడా-సంభావనలు తెమ్మంటాడట. పేదవాడు దక్కెరకుపోతే 'మీనాత కాఫీ తాగాడా?' అని ప్రశ్నిస్తాడట. వీరు కాలాన్ని కొంచం గమనించి వ్యవహరించడం బాగుంటుంది.

, , ,

వర్జీనియా పొగాకు రంగులేదు, గ్రేడింగులేదు, ధరలు లేవు. ఐ. ఎల్. టి. డి. వాళ్లు కొన్నిబోట్ల చెక్కులు రూ 800 లకు కొంటున్నారట. మొత్తంమీద పొగాకు రైతులకు ఇది గడ్డు సంవత్సరమే. —మా.వి.

### ఉప్పలపాడు బస్సు

కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి సహాయాన, ఆర్. టి. ఓ. గారి దయవల్ల యల్లాయిపాలెం, కొత్తపంగల్లు, పాతపంగల్లు, తాటాకులదిన్నె వగైరా గ్రామాలగుండా ఉప్పలపాడుకు బస్ సౌకర్యం ఏర్పడింది. 18 మైళ్ల ఈ రూటులో బస్సు 8 సింగిల్సు తిరుగుతుంది. ఇది పది గ్రామాలవారికి చాల సౌకర్యంగా వుంది. ఈ సౌకర్యాన్ని పర్మినెంటుజేసి, మాశాశ్వత కృతజ్ఞతకు పాత్రులుకమ్మని రవాణాశాఖను కోరుతున్నాము.

—ప్రయాణీకుడు

### తురిమెర్ల ఆరోగ్యకేంద్రం

బుచ్చిసమితి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి, అధ్యక్షుడు శ్రీ దొడ్ల లక్ష్మీవరసారెడ్డి ఫిబ్రవరి 22 తేది ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంలో జరిగిన సభలో ఈ కేంద్రానికి ధనసహాయంజేసిన స్వర్గీయ ఆదపాల కృష్ణారెడ్డిగారి ఆత్మశాంతికి మౌనప్రార్థన జరిగింది. జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కోటంరెడ్డి కృష్ణారెడ్డి, బి. డి. ఓ. శ్రీమాన్‌సింగ్, శ్రీ ఎం. శేఖరయ్య ఎం. వి., శ్రీ కోరాబత్తిన చిన్నయ్యగారలు వుపన్యసించారు. అహూతులందరికి శ్రీ వేగపూడి సుగుణాకరరెడ్డి అల్పాహారవిందు గావించారు. —ఎం. ఎల్. కాంతారావు

### కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావుగారి కార్యక్రమం-

6 తేది సా. ఉదయగిరి ప్రయాణం; 7 తేది ఉదయగిరి – గంగులవారి చెరువుపల్లి; 8 తేది నెల్లూరురాక; 9, 10, 11, 12, 13 నెల్లూరు; 14 తేది కలువ; 15 తేది సా. సూళ్ళూరుపేట ప్రయాణం; 16 తేది సూళ్లూరుపేట; 17 తేది నెల్లూరురాక.

### మేనకూరు సభ

"శ్రీ పాదిరేటి వెంకట స్వామిరెడ్డిని బలపరచవలసిందని ఒకనాడు నేనుచెప్పిన మాట నిజమే. కాని, అధికారానికి వచ్చిన ప్రజాప్రతినిధి ఎన్నికల సందర్భంలో విస్మరించి, స్వార్థరహిత ప్రజాస్వామ్యపాలనను జరిపించవలసిందిపోయి, తమనాయకత్వాన్ని పదిలపరచుకొనుటకు విచక్షణారహితంగా గ్రామాలలో పార్టీలను పోషించడం, తన అనుయాయుల స్వార్థాలకే ప్రతినిధిగా నిలవడం, ప్రశ్నించిన ప్రతి శక్తిని నిర్మూలించడం నాయకుని లక్షణంగాదు. ఇక ముందుగూడా వీరి నాయకత్వం కొనసాగడం తాలూకాకు క్షేమంగాదు. కావున నిస్వార్థపరులు, ఔదార్యవంతులైన వెంకటగిరి రాజకుమారులను సమితి అధ్యక్షపదవికి ఎన్నుకోవడం తాలూకా అభివృద్ధి దృష్ట్యా ఎంతో శ్రేయస్కరం" అని గత 26 తేది వెంకటగిరితాలూకా మేనకూరులో జరిగిన పెద్ద బహిరంగసభకు అధ్యక్షత వహిస్తూ, డాక్టరు సుంకరరామచంద్రరావు గారు ఉద్ఘాటించారు.

సభకు చుట్టుప్రక్క గ్రామాలనుండి గూడా వేలాది రైతాంగం విచ్చేసింది. గ్రామపెద్దలు శ్రీ కట్టా వీరాస్వామిరెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి ప్రభృతులు రాజకుమారుల బృందానికి గ్రామపొలిమేరలోనే స్వాగతమిచ్చి, వారిని పూలమాలలతో ముంచెత్తారు. వుత్సవంతో సభాస్థలికితీసుకపోయారు. తాలూకాలోని సర్వశక్తులను సమీకరించి, నాయకత్వం వహిస్తున్న శ్రీ పెట్లూరు రాఘవరెడ్డి వుపన్యసిస్తూ ఇలా అన్నారు. "వ్యక్తి ఆరాధన విముక్తికై మేము చేస్తున్న యుద్ధం ఈసారి నిర్విఘ్నంగా జయప్రదమవుతుంది. తాలూకా ప్రజలందరూ దానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను."సభలో రాజకుమారద్వయం, శ్రీ కె. ఎల్. నారాయణరావు, శ్రీ రామదాస్ ప్రభృతులుగూడా మాట్లాడారు.

రాజకుమారుల బృందం కోనేటిరాజపాళెం, భీమవరం, పక్షిగుంటబంద్రిగ, గ్రద్దగుంటగ్రామాలుగూడా సందర్శించి, సభలలో వుపన్యసించారు. —సాకా.

### సూళ్లూరుపేట వార్తలు

గత 28 తేది కమ్యూనిస్టులసభ జరిగింది. బస్వారెడ్డి శంకరయ్య ప్రభృతులంతా వుపన్యసించారు. 29 తేది వుదయం పదునది హేనుమంది ఎర్రజండాలతో నినాదాలతో తాలూకాఫీసుకుచేరిరి. వారిని

—కొరవ 12వ పేజీలో

ట్రాక్టరు అమ్మకం

★ ★ ★

ఓవజా జాడీ, 1955 మేక్, 4 సిలండర్లు, 25 D హార్సు పవరు కలిగిన, డేవిడ్ బ్రౌన్ ట్రాక్టరుఅమ్మబడును. ఒక్కరుమాత్రం కూర్చునే సదుపాయం కలిగి మంచి అర్డరులో వున్నది. ఎప్పుడైనావచ్చి చూడుకోవచ్చు - కాంటినెంటల్ మైకా కంపెనీ ఆవరణంలో వున్నది.

—పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి, గూడూరు - నెల్లూరుజిల్లా.

ama

బిస్మోజాల్

అజీర్ణవ్యాధులకు దివ్యౌషధము, అతిశీఘ్రవంతమైన జీర్ణకారి. సమస్త వ్యాధులకు కారణభూతమైన అజీర్ణవ్యాధిని మొదలంటు నిర్మూలించి, చక్కని ఆరోగ్యంను ప్రసాదించెడు A. M. A. వారి కల్పవృక్షము.

ఈ ఔషధరాజము ఈ క్రింది వ్యాధులయందు వుపయోగించిన తక్షణమే జఠరాగ్నిని చక్కబరచి అగ్నిదీపనము గావించి, ఆహార పచనముచేసి ఆరోగ్యమును ప్రసాదించి, జీవితమును ఉత్తేజపరచును.

అజీర్ణము (Indigestion)

అగ్నిమాంద్యం: (Lack of appetite)

అధ్మానము కడుపు ఉబ్బరము

అనాహము (పేగు మందము)

ఉదావర్తము (Gass troubles)

పరిణామశూల (Gastrytis)

అన్నద్రవశూల (Colic)

ఆమ్లపైత్యము (Heart burn)

అతిసారము, అజీర్ణ విరేచనములు (Diarrhoea)

అనవసరముగ, అధికముగ ఉత్పన్నమగు పాచక, జఠరద్రవముల నియతమొనర్చి, అట్టి ఆధిక్యత వలన కలుగు శూలమంట, అజీర్ణం, వమనము (Vomitting) ప్రేవులు అరచుట, మలబద్ధకము నిర్మూలించును.

వాడువిధానము-ఔషధము

1-2 చెంచాలు, ½ కొన్నునీటితో చేర్చి రోజుకు 3 పర్యాయములు, భోజనానంతరము వాడవలెను. బాలురకు పై మోతాదులో ¼ భాగము వాడవలెను. అన్ని మందుల షాపులలోను దొరుకును. రీటైల్ వెల : 112 ML. (4-0Z) గల సీసా - రూ. 2—50 న. పై.లు.

తయారుచేయువారు:-

A. M. A. Laboratories (P) Ltd., HYDERABAD-16.

డిస్ట్రిబ్యూటర్సు:-

ఆంధ్రమెడికల్ ఏజన్సీస్

ట్రంకురోడ్డు—నెల్లూరు.

పసిరికలు -

- కామెర్లు

భయపడవనిలేదు

డాక్టరు సి. రామయ్యంగారు.

రంగనాయకులపేట—నెల్లూరు

# సుప్రీంకోర్టు తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

స్తున్నారుకూడా అలాంటిసవరణే ప్రస్తుతం పర్యలోకున్న 17 వ. రాజ్యాంగసవరణ బిల్లు. సామ్యవాదానికి వ్యతిరేకులైన స్వతంత్రపార్టీ, జనసంఘంమినహా, మిగతా అందరూ ఈ సవరణకు అనుకూలంగా వున్నారు.

సుప్రీంకోర్టు తన తీర్పులో జాతీయ కరణముకాక మోటారుబండ్ల చట్టాన్ని ఖాతరుచేయనందుకు అభ్యంతరం తెలిపింది. అందుకే జాతీయకరణ పథకాన్ని రద్దుచేసింది. మిగతా విషయాలన్నీ అప్రస్తుతాలే. ఉదాహరణకు దిత్తూరుబదులు కర్నూలుజిల్లాను, అందులో ముఖ్యమంత్రి (సంజీవరెడ్డిగారి)కి ప్రత్యర్థులైనవారి అధీనంలోవున్న రూట్లనుమాత్రమే జాతీయం చేయాలని నిర్ణయించడంలో, ఆయన పాక్షికత్వాన్ని, దురుద్దేశ్శిని ప్రకటించారన్న ఆరోపణ అప్రస్తుతమైనదని హైకోర్టు, సుప్రీంకోర్టు రెండూ అంగీకరించాయి. ఏ జిల్లాలో వీరూట్లు ఎవ్వరు స్వాధీనం చేసుకోవలసిందీ నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉన్నదని అడ్వకేటు జనరల్ నరసరాజా వాదనను న్యాయమూర్తులు అంగీకరించారు.

ఇక పి. వి. జి. రాజాగారి అభిప్రాయం ప్రకారం, న్యాయస్థానాల అభిప్రాయం కంటే ప్రజాభిప్రాయం, అభిష్టం అధికమైనవి, ఉన్నతమైనవి. కమ్యూనిస్టు దేశాలలో, కమ్యూనిస్టుపార్టీలు అద్భుంగా ఇలా చిత్తశుద్ధితో విశ్వసించే తమ పరిపాలనను, నియంతృత్వాలను ప్రజల నెత్తిన రుద్దుతున్నాయి. కేపిటలిస్టులకు, సంపదను సృష్టించే శ్రామికులకూమధ్య శాశ్వతమైన వైరం వుంటుంది; కేపిటలిస్టు వ్యవస్థలో కేపిటలిస్టులంచేసే ప్రతినిర్ణయం, శాసనం కూడా తమకు అనుకూలమై, శ్రామికులకు హానికరంగా ఉంటాయికాబట్టి, శ్రామిక వర్గమంతా ఏకమై, రాజ్యాంగాన్ని చేపట్టాలి. ఆ రాజ్యాంగంలో శ్రామికవర్గానికి ప్రాతినిధ్యం వహించి వారికిచెందిన కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే పరిపాలనాధికారం, శాసన నిర్మాణాధికారం వుండాలనేది కమ్యూనిస్టు ఆశయంలో ప్రధానసూత్రం. అందుకే శ్రామికవర్గం నియంతృత్వాన్ని (ప్రొలిటేరియేట్ డిక్టేటర్‌షిప్) నిర్పడాలి, అప్పుడే, శోషణలేని వ్యవస్థవైపు పురోగమనం సాధ్యమని వారి విశ్వాసం.

మాజీ సోషలిస్టులైన విజయనగరం మహారాజాగారు ఈ ఆశయంతో ఎంతవరకు ఏకీభవిస్తారో తెలియదు. అలాగే వారి "ప్రజాభీష్ట ప్రాధాన్యత" అనే సిద్ధాంతం పరిణామం, తర్కం దేనికి దారి తీస్తుందో, వారు గమనించారో లేదోకూడా తెలియదు. కాని ఈ పి. వి. జి. రాజాగారే గుంటూరు జిల్లాలో బస్సురూట్ల జాతీయ కరణ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రద్దుచేస్తూ 1961 లో తీర్పుచెప్పినప్పుడు, వారి విశ్వాసాలు వేరువిధంగా వుండేవని భావించవలసి వుంటుంది అప్పటి రవాణా మంత్రి పట్టాభి రామారావుగారు అక్రమంగా, తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణను హైకోర్టు ఆమోదించింది. ఆతీర్పు ఇచ్చిన 24 గంటలలోగా, పి. వి. జి. రాజాగారు తీర్పు నకలు సేకరించి, కాంగ్రెసు హైకమాండ్‌కుపంపారు. రాష్ట్ర మంత్రివర్గంలో నాన్ని పెట్టి పట్టాభి రామారావుగారు రాజీనామా పెట్టాలని కోరారు. పట్టాభిరామారావుగారు రాజీనామా పెట్టాలని అనాడు కాంగ్రెసు అధ్యక్షులైన సంజీవరెడ్డిగారుకూడా అభిప్రాయపడ్డారు. అయితే, హైకోర్టు తీర్పులో, వాస్తవాలంటే, సంఘటనలకు (ప్రొసెడిలింగ్స్)కి హెచ్చు ప్రాధాన్యత ఇవ్వారనే అభిప్రాయంతో అప్పటి ముఖ్యమంత్రి సంజీవయ్యగారు, మంత్రి రాజీనామా సమస్యను ప్రధాన మంత్రి నిర్ణయానికి వదిలేశారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అపీలు చేయాలని నిశ్చయించారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు పట్టాభి రామారావుగారి రాజీనామాపై ఏట్టి నిర్ణయాన్ని తీసుకోవద్దని నెహ్రూగారు సంజీవయ్యగారికి సలహాయిచ్చారు. అరోజుల్లో, రాష్ట్రప్రజలు కాని, గుంటూరుజిల్లాప్రజలుకాని జాతీయకరణ వ్యతిరేకులని పి. వి. జి. రాజాగారి విశ్వాసంకావచ్చు. కానిపి పరిస్థితిలోనైనా చట్టాన్ని కాదని, తమ శ్రేయాలకు, (మంచివికావచ్చు, కాకపోవచ్చు) అటువాలు కలిగించే చట్టాన్ని నిర్లక్ష్యించి నప్పుడే పేచీలు వస్తాయి. దానికి రాజకీయ నేతలు పూర్తి బాధ్యత వహించవలసి వుంటుంది. కోర్టులను, న్యాయమూర్తులను నిందించడం తగదు. అలాగే అవసరాన్ని బట్టి తమ అభిప్రాయాలను మార్చుకొనడంకూడా బాధ్యతకల స్థానాలలో వున్న వారికి తగదు. ఈదృష్టితోచూస్తే నిజమైన త్యాగం దుష్యంరి నరసరాజాగారే చేశారని భావించవలసి వుంటుంది. ఆయన తన వున్నత హోదాను, ఆదాయాన్ని వదులుకొని తమ పదవును, తమవృత్తి ప్రతిష్ఠను పరిరక్షించుకున్నారు.

---

## ఈ వారం విశేషాలు

(2-వ పేజీ తరువాయి)

భారతజాతీయ కాంగ్రెస్ చరిత్రకారుడు స్వర్గీయ డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి కుమారుడు శ్రీ వెంకటరత్నం హృదయపలనం ఆగిపోయి హఠాత్తుగా బందరులో మరణించాడు. వారి వయస్సు 53 సంవత్సరాలు శ్రీ వెంకటరత్నం సహకార సంస్థలలో, బ్యాంకింగు వ్యాపారంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న వ్యక్తి. వారి అంత్యక్రియలు మద్రాసులో జరిగాయి.

తూర్పు పాకిస్తానునుండి వేలమంది క్రిస్టియన్లు వలస పోయారనేది పాకిస్తాను మంత్రివల్లనే ధృవపడింది. పాకిస్తానులోని ఈదారుణ పరిస్థితులను ప్రపంచ దృష్టికి తీసుకరావడంకూడా మనచేతగావడం లేదు. ప్రచారంలోనే పనికిరానివారము, పోరు కెట్లా చాలతాము?

ఆంధ్రలోని 18,432 పంచాయితీలకు మే మాసములో ఎన్నికలు జరుగుతాయట. క్రొత్త సమితులు, పరిషత్తులు 1964 జూలై 1 తేదీ నాటికి అధికారానికి వస్తాయి.

---

## *** పల్లెలు ***

(11 వ పేజీ తరువాయి)

లోపలకు పోనివ్వలేదు. బయటనే నిరశన వ్రతం సాగించారు. వారిలో శ్రీ కొన్నుల గణేశం, శ్రీ పరమానందంగారలుండినారు. మార్చి 2 తేది శ్రీ వేనాటి అరుణాచలం రెడ్డి నాయకత్వాన ఆదనపుశిస్తు వ్యతిరేక సత్యాగ్రహం సాగించారు. అల్లర్లులేవు, అరెస్టులులేవు.

గత 29 తేది ఎంద్రిణాగ్రిగిన వేగం రాశెం వాస్తవ్యుడు సల్లబోయిన మునుస్వామి (వయస్సు 30) సూళ్ళూరుపేట హాస్పిటల్‌కు తీసుకరాబడి, ఇచ్చట మరణించాడు. ఈవిధంగా ఎంద్రిణాదాపులు నివరీతంగావున్నవి.

29 తేదినెల్లూరుకు వస్తుండిన మద్రాసు శ్రీష్ణికేజా సహకార సంఘంశాలాకు ఎం. ఎస్. వై. 7022 లారీలో ప్రయాణంచేస్తుండిన 6 మంది అరంబాకం వాసులలో యిద్దరు, దీలమీడి లారీవెనుక చెక్క వాలిపోవడంవల్ల, క్రిందపడగా, అందులో ఇరవై ఏండ్ల యువకుడు వెంటనే మరణించగా, మరొక 40 ఏండ్లవ్యక్తి తీవ్ర గాయాలతో సూళ్ళూరుపేట హాస్పిటల్‌లో చేర్పబడినాడు. ఈ దుస్సంఘటన చేనిగుంట-అక్కంపేట మధ్యలో జరిగింది.

—యాగంటి రామలింగం

### కురుగొండలో మంత్రి

శ్రీ ముక్కాల మురహరిశెట్టి తన తల్లి కామాక్షమ్మ పేరుతో నిర్మించియిచ్చిన పశువుల ఆస్పత్రికి; సమాజమందిరానికి; గ్రామ విద్యుత్ప్రసారానికి ప్రజాశిక్షా మంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారు గత 14 తేది ప్రారంభోత్సవాలు జరిపారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. పంచాయతి అధ్యక్షుడు శ్రీ గడి రామకృష్ణారెడ్డి మంత్రిగారికి వినతిపత్రాన్ని అందజేస్తూ గ్రామానికి రోడ్డు, బస్‌సౌకర్యం, ఆయుర్వేద ఆస్పత్రిస్థానే ఎం. బి., బి. ఎస్. డాక్టరుండే ఇంగ్లీషు వైద్యశాల; మాధ్యమిక పాఠశాల ప్రసాదించమని విజ్ఞప్తి చేసారు. కోట సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు నలగామూల, మూలపడవ పరిసరగ్రామాలకు మంచినీటి విస్తరణ పథకం అత్యవసరమని మంత్రిగారి దృష్టికి తెచ్చారు. సమితి వుపాధ్యక్షుడు శ్రీ చెందు రాఘవగోపాలరెడ్డి, పరిషత్తు చేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీ ముక్కాల మురహరిశెట్టిగారలుకూడా వుపన్యసించారు.

పిమ్మట మంత్రి మాట్లాడుతూ కోట సమితి గ్రామాలలో అశేషంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తన ఆనందాన్ని తెలియజేసారు. "విజ్ఞానవంతుడు, వుత్సాహవంతుడు, ప్రజాసేవాతత్పరుడు, యువనాయకుడు, కార్యదీక్షాపరుడైన" కోటసమితి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డిని అందరూ ఆదర్శంగా వుంచుకోవలసిందిగా కోరారు. కురుగొండకు రోడ్డును; నలగామూల- మూలపడవలకు ప్రభుత్వం 90 వంతులు భరించే పద్ధతితో మంచినీటి సరఫరా పథకాన్ని వాగ్దానం చేసారు.

బి. డి. ఓ. శ్రీ ఎం. యానాది వందన సమర్పణం గావించారు.

—మా. గూ. వి.

### అన్నపురెడ్డిపల్లె టీచరు హఠాన్మరణం

కనిగిరి తాలూకా పెద యిర్లపాడు మజరా అన్నపురెడ్డిపల్లె ఏకోపాధ్యాయుడు శ్రీ పసని లక్ష్మీనరసింహం, గత 26తేది గుండెఆగి హఠాత్తుగామరణించాడు. అతని వయస్సు 28 సంవత్సరాలు. లక్ష్మీనరసింహంలోటి మిత్రుణ్ణి, సహృదయుణ్ణి ఇక చూడలేము. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక.

—ఆర్. శ్రీరాములు

### రాపూరు అగ్నిప్రమాదం

గత 18 తేది రాపూరు కుమ్మరవీధిలో 32 యిండ్లు పరశురామప్రీతియైనవి. 2 వేల రూపాయల విలువగల కరెన్సీ, 12 పుట్ల ధాన్యం పూర్తిగా కాలిపోయ్యాయి. నష్టం 20 వేలుంటుంది.

గూడూరు ఫైర్‌ఆఫీసరు శ్రీ హెచ్. వి. ఖాజా తన బృందంతోపోయి మంటలు ఊరంతా వ్యాపించకుండా అరికట్టగలిగారు. —మా. గూ. వి.

### పిరంపల్లి గడ్డివాములు

20 తేది 4 పెద్ద గడ్డివాములు అగ్నికి ఆహుతియైనవి. రూపాయలలో నష్టం 500లే అయినా; పశుగ్రాసం కటకటప్పట్లో ఆ నష్టాన్ని విలువకట్టలేము. —మా గూ.వి.


**THE INDIAN OVERSEAS BANK Ltd.**

(Registered office: 151 Mount Road, Madras-2)

*A branch of the Bank will be opened at 14/286 Trunk Road, NELLORE. on 9th March 1964.*

S. R V. ARASU, General Manager.

M. Ct. MUTHIAH, Chairman.



బెనారస్ చీరల్లో



మా ప్రత్యేకత సుఒకసారి

వచ్చిచూడండి. క్రొత్త క్రొత్తగా వున్నవి.

శిల్కు ప్యాలెస్

ట్రంకురోడ్డు (Tel: 52) నెల్లూరు.



శ్రీ గురు రాజా యాత్రా సర్వీసు

ఆసేతు హిమాచల పర్యంతం సంపూర్ణ యాత్రా స్పెషల్

బయలుదేరు తేది 15-4-1964.

రామేశ్వరం - కన్యాకుమారి - మధురై మరియు, బదరీ - కాశ్మీర్ - కాశీ - గయాది పుణ్యక్షేత్ర దర్శనాదులు.

రెండుపూటలు భోజనము - ముఖ్యమైన స్థల సందర్శనములకగు ఖర్చులు, నివాసస్థల రుసుములతో సహా రూ. 575/- లు మాత్రము.

వివరాలకు:- కె. ఎల్ ఆచార్య - 13/74. ఆచారివీధి—నెల్లూరు



పక్షవాతము-లింమ్మోర్లు-మధుమేహములను

గ్యారంటీగ నెమ్మది చేయబడును. మాతో సంప్రతించండి.

వైద్యశిఖామణి - కవిరాజ్ కాకర్ల వెంకటప్పయ్య, పక్షవాతస్పెషలిస్టు

కాకర్లవారివీధి—నెల్లూరు.



పెద్దాలజా బ్యాటరుకు స్పేరుపార్టులు - యితర బ్యాటర్లకు కూడా పార్టులు - టైర్లు - ట్యూబులు, యింకా A D V ఎక్విప్‌మెంట్లు—అన్నిటికీ

మహాలక్ష్మి ఏజన్సీస్

ట్రంకురోడ్డు—నెల్లూరు. టెలిఫోన్ : 390.


Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P)